www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
ప్రజల గొంతుక...
దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 14 సంచిక : 351 మంగళవారం, సెప్టెంబర్ 02, 2025 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

## ఎగువన వర్షాలతో
# భారీగా వరదలు

**మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం**

**అధికారులతో సిఎం రేవంత్ సమీక్ష**

**అప్రమత్తంగా ఉండాలని ఆదేశం**

హైదరాబాద్, సెప్టెంబర్ 01 : తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సిఎం రేవంత్ రెడ్డి మరోమారు అధికారులను అప్రమత్తం చేశారు. బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే ఛాన్స్ ఉందన్న నేపథ్యంలో అప్రమత్తం చేశారు. అలాగే ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న భారీ వరద నీటితో నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో వర్షాలు, వరదల నష్టంపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం హైదరాబాద్‌లో సమీక్షించారు. వర్షాల కారణంగా 1,052 చోట్ల 1,023 కిలోమీటర్ల మేర రహదారులు దెబ్బతిన్నాయని సీఎం దృష్టికి ఉన్నతాధికారులు మిగతా2లో...



## భారత్, రష్యాలది
# బలమైన స్నేహం

**పరస్పర అవగాహనతో ముందుకు సాగుతున్నాం**

**షాంఘై వేదిక నుంచి ప్రధాని మోడీ**




## విజనరీ లీడర్
# చంద్రబాబు నాయుడు

**పరిపాలనా దక్షత ఆయనకున్న ప్రత్యేకత**

**చంద్రబాబు 30 ఏళ్ల సిఎం ప్రస్థానంపై పవన్ అభినందనలు**



అమరావతి,సెప్టెంబర్ 01 : పాలనాదక్షత, ముందుచూపు చంద్రబాబు ప్రత్యేకతలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.ఆయనకు విజన్ ఉందని, అందుకు అనుగుణంగా పనిచేస్తారని అన్నారు. భవిష్యత్తును ఊహించి ప్రణాళికాబద్ధంగా దూరదృష్టితో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన దార్శనికుడు ఏపీ సీఎం చంద్రబాబు అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ముఖ్యమంత్రిగా తొలిసారి ప్రమాణం చేసి నేటికి 30 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చంద్రబాబుకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. పాలనాదక్షతతో ఆయన చేపట్టిన కార్యక్రమాలు, సంస్కరణలు తెలుగు రాష్ట్రాల అభివృద్ధిని పరుగులు పెట్టించాయని మిగతా2లో...




## తెలుగువాడిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని బలపర్చాలి

**ఆత్మప్రబోధానుసారం ఓటేయండి**

**చంద్రబాబు, జగన్, పవన్‌లకు సిఎం రేవంత్ పిలుపు**

హైదరాబాద్, సెప్టెంబర్ 01 : ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని పార్టీలు, రాజకీయాలకు అతీతంగా ప్రకటించామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇండియా కూటమి మిగతా2లో...

## హైకోర్టులో మరోమారు కెసిఆర్‌కు
# చుక్కెదురు

**సిబిఐ విచారణ జరపకుండా ఆపలేమన్న కోర్టు**




హైదరాబాద్,సెప్టెంబర్ 01 : హైకోర్టులో కెసిఆర్,హరీష్ రావులకు మరోమారు చుక్కెదురయ్యింది.కాళేశ్వరంపై సీబీఐ విచారణ ఆపాలని ప్రభుత్వాన్ని ఆదేశించలేమని తెలంగాణ హైకోర్టు తెలిపింది. కాళేశ్వరం నివేదికపై హైకోర్టులో కేసీఆర్, హరీశ్ మరోసారి మెన్షన్ చేశారు . కాళేశ్వరంపై విచారణను సీబీఐకి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని.... రేపటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని పిటిషన్ లో తెలిపారు హరీశ్ తరపు న్యాయవాదులు. ఈ పిటిషన్‌ను అత్యవసరంగా విచారించాలని కోరారు. విచారణ జరిపిన మిగతా2లో...



## మహిళల అభివృద్ధిలో తెలంగాణ రోల్ మోడల్

**మహిళా సంఘాలకే చేప పిల్లల పెంపకం బాధ్యతలు**

**మహిళలకు సంచార చేపల విక్రయ వాహనాల పంపిణీ**

**కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

హైదరాబాద్, సెప్టెంబర్ 01 : మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణను రోల్ మోడల్ గా నిలిపేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని డిప్యూటీ-సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మిగతా2లో...

## కెసిఆర్ వెనక గోతులు
# తవ్వేది ఆ ఇద్దరే...

**హరీష్ రావు, సంతోష్‌లపై కవిత సంచలన వ్యాఖ్యలు**

**కాళేశ్వరం కుట్రల వెనక ప్రధాన సూత్రధాని హరీష్ రావు**

**కెసిఆర్‌ను అడ్డంపెట్టుకుని ఆ ఇద్దరు భారీగా ఆస్తులు కూడబెట్టారు**

**ఇద్దరి వెనక సిఎం రేవంత్ హస్తం ఉంది**

**ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు**



హైదరాబాద్, సెప్టెంబర్ 01 : తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ పక్కనున్న కొందరు చేసిన పని వల్లే ఆయనకు చెడ్డపేరు వచ్చిందని ఆవేదన వ్యక్తంచేశారు.కెసిఆర్‌ను బద్నాం చేసే పనిలో హరీష్ రావు, సంతోష్‌ల పాత్ర ఉందని, వారి వెనక సిఎం రేవంత్ రెడ్డి ప్రోద్బలం ఉందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. మిగతా2లో...

# వారు కోరినట్లే సిబిఐ విచారణ

**నిజాలు నిగ్గు తేల్చాల్సిన బాధ్యత బిజెపిదే**

**పిసిసి చీఫ్, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ గౌడ్**




హైదరాబాద్, సెప్టెంబర్ 01 : కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి జరిగిన మాట వాస్తవమని టీపీసీసీ అధ్యక్షుడు,ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. తెలంగాణలో 90 శాతానికి పైగా ప్రజలు దీన్ని నమ్మినందుకే భారత రాష్ట్ర సమితి ప్రభుత్వాన్ని గద్దెదించారని చెప్పారు. శాసన మండలి మీడియా పాయింట్ వద్ద మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్కతో కలిసి ఆయన మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగినందునే విచారణను సీబీఐకి అప్పగించాం. కాళేశ్వరం అంశంపై మాట్లాడలేకే కేసీఆర్ మొహం చాటేశారు. బీసీ బిల్లు కోసం కాంగ్రెస్ చిత్తశుద్ధితో పోరాడుతోంది. భాజపా, భారత రాష్ట్ర సమితి పార్టీలు బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకం. మండలిలో బీసీ బిల్లు ఆమోదం పొందకుండా చేసేందుకు భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీలు నానా మిగతా2లో...

## స్థానికత అంశంపై సుప్రీంకోర్టు
# సంచలన తీర్పు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 01 :

స్థానికత అంశంపై సుప్రీంకోర్ట్ సంచలన తీర్పునిచ్చింది. తెలంగాణలో వైద్య, విద్య చదవాలనుకునే విద్యార్థులకు నాలుగేళ్ల స్థానికత తప్పనిసరి అని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. ఇదే అంశంపై రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవోను సమర్థించింది. గతంలో తెలంగాణ హైకోర్టు సింగిల్ జడ్జి, డివిజన్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులు పక్కన పెడుతూ సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు వెలువరించింది. 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు తెలంగాణలో చదవాల్సిందేనన్న నిబంధనను అత్యున్నత న్యాయస్థానం సమర్థించింది. తెలంగాణలో వరుసగా 9 ,10, 11,12 తరగతులు చదువితేనే మిగతా2లో...



**9 నుంచి 12 తరగతులు చదివితేనే లోకల్‌గా పరిగణింపు**

**సుప్రీం ధర్మాసనం తీర్పు వెలువరింపు**

## ఓట్ చోరీపై హైడ్రోజన్
# బాంబు పేలుస్తా...

**పాట్నాలో ఓటర్ అధికార్ యాత్ర ముగింపు**

**మరోమారు మోడీపై రాహుల్ విమర్శలు**



పాట్నా, సెప్టెంబర్ 01 :ఓట్ల చోరీ విషయంలో ఇటీవల అణుబాంబు పేల్చామని.. త్వరలోనే మరింత శక్తిమంతమైన హైడ్రోజన్ బాంబు పేలుస్తామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. దీని తర్వాత ప్రధాని మోదీ గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటారన్నారు. 'ఓటర్ అధికార్ యాత్ర ముగింపు సందర్భంగా పట్నాలో నిర్వహించిన కార్యక్రమంలో రాహుల్ ఈ మేరకు వ్యాఖ్యానించారు. రాజ్యాంగాన్ని దెబ్బతీసేందుకు భాజపాకు అనుమతించబోం. అందుకే ఈ యాత్ర నిర్వహించాం. దీనికి ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వచ్చింది. మహారాష్ట్రలో, కర్ణాటకలో ఓట్ల చోరీ జరిగిందని ఆధారాలు సహా చూపించాం. ఓట్ల చోరీ అంటే.. హక్కుల చోరీ, ప్రజాస్వామ్య చోరీ, ఉపాధి చోరీ అన్నట్లే. ఈ వ్యవహారంలో త్వరలోనే హైడ్రోజన్ బాంబు పేల్చనున్నాం అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఓటరు అధికార్ యాత్ర' ముగింపు మిగతా2లో...

# భారత్, రష్యాలది బలమైన స్నేహం

- పరస్పర అవగాహనతో ముందుకు సాగుతున్నాం
- షాంఘై వేదిక నుంచి ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 01 :** ఎప్పుడు కష్టకాలం ఎదురైనా భారత్,రష్యాలు పరస్పర స్నేహంతో ముందుకు సాగాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. తమబంధం ఇరుదేశాల ప్రజలకే కాకుండా.. ప్రపంచ శాంతి, స్థిరత్వం, సుసంపన్నతకు చాలా అవసరమన్నారు. ఇరుదేశాల మధ్య తరచూ జరుగుతున్న ఉన్నతస్థాయి భేటీలు తమ మధ్య ఉన్న ప్రత్యేక బంధాన్ని తెలియజేస్తున్నాయన్నారు. భారత్-రష్యా సంబంధాలు కొన్ని సూత్రాల ఆధారంగా బలంగా ఉన్నాయని అభివర్ణించారు. బహుముఖ సహకారంతో తాము ముందుకువెళుతున్నట్లు- పేర్కొన్నారు. తమ బంధం రాజకీయాలకు అతీతంగా చాలా విశ్వాసపూర్వక మైందని ప్రధాని అభివర్ణించారు. భారత్-రష్యా ద్వైపాక్షిక సదస్సు తింజాయన్‌లోని రిట్జ్ కార్లటోన్ హోటల్‌లో మొదలైంది. ఇక రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగియాలని మానవాళి కోరుకుంటోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇరుపక్షాలు ఈ దిశగా అడుగులు వేస్తాయని ఆశిస్తున్నట్లు- చెప్పారు. ఇటీవల జరిగిన శాంతి ప్రయత్నాలను స్వాగతిస్తున్నామన్నారు. డిసెంబర్‌లో జరగనున్న భారత్-రష్యా సదస్సుకు పుతిన్ రాక కోసం 140 కోట్ల మంది భారతీయులు ఎదురు చూస్తున్నారని ఈ సందర్భంగా ప్రధాని మోదీ చెప్పారు. ఇక ఈ భేటీలో పుతిన్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీని ఆప్తమిత్రుడిగా అభివర్ణించారు. భారత పీఎంతో భేటీ- కావడంపై ఆయన సంతోషం వ్యక్తంచేశారు. షాంఘై సహకార సదస్సు గ్లోబెల్ సౌత్, ఈస్ట్ దేశాలకు ఓ బలమైన వేదిక అని అభివర్ణించారు.

# విజినరీ లీడర్ చంద్రబాబు నాయుడు

(మొదటి పేజీ తరువాయి)

ప్రశంసించారు. రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలో చంద్రబాబు ముద్ర చిరస్మరణీయ మన్నారు. పాలనలో ఎన్ని ప్రతికూలతలు ఎదురైనా వాటిని సవాళ్లుగా స్వీకరించి ముందడుగు వేశారన్నారు. హైదరాబాద్‌ను ఐటీ రంగానికి కేరాఫ్ అడ్రస్‌గా మార్చిన ఘనత చంద్రబాబుదే. ఆయన ఐటీ-కి పెద్దపీట వేయడంతోనే తెలుగు రాష్ట్రాల్లో మారుమూల గ్రామాల నుంచి ఐటీ- ఉద్యోగులు వచ్చారు. రైతు బజార్ల ఏర్పాటు-, డ్వాక్రా సంఘాల స్థాపన, పేదలకు వెలుగు ప్రాజెక్ట్, మీసేవా కేంద్రాలు ఏర్పాటు-వంటి నూతన ఆవిష్కరణలు ఆయన ముందుచూపును తెలియచేస్తాయి. రాష్ట్ర విభజన అనంతరం క్లిష్ట సమయంలో ఆంధ్రప్రదేశ్ సీఎంగా బాధ్యతలు చేపట్టి.. రాజధాని లేని రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రణాళికాబద్ధంగా సాగారు. 2024లోనూ మరింత క్లిష్ట పరిస్థితుల్లో పాలన పగ్గాలు తీసుకున్నారు. కఠిన సవాళ్లు ముందున్నా దృఢ చిత్తంతో పాలన వ్యవస్థను ముందుకు తీసుకువెళ్తున్నారు. రాష్ట్రానికి సీఎంగా కేంద్రంతో సత్సంబంధాలు కొనసాగిస్తూ అభివృద్ధి పనులు, వివిధ ప్రాజెక్టులకు నిధులు సాధించడం చంద్రబాబు నాయకత్వ లక్షణాలు తెలియచేస్తాయి. పాలన వ్యవహారాల్లో సాంకేతికతను వినియోగిస్తూ, ప్రజలకు సత్వర సేవలు అందేలా చేస్తున్నారు. దార్శనికత కలిగిన చంద్రబాబు నిర్దేశకత్వంలో మేం ఏపీ అభివృద్ధికి నిబద్ధతతో పని చేస్తున్నామని పవన్ తెలిపారు.

# ఎగువన వర్షాలతో భారీగా వరదలు

(మొదటి పేజీ తరువాయి)

తీసుకువెళ్లారు. దీనిపై సమగ్ర నివేదిక అందజేయాలని వారిని ఆదేశించారు. అలాగే గతేడాది భారీ వర్షాలకు జరిగిన నష్టానికి సంబంధించి కేంద్రం నుంచి నిధులు రాక పోవడంపై సీఎం ఆరా తీశారు. ఈ అంశాన్ని వెంటనే కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లాలని ఉన్నతాధికారులకు ఆయన సూచించారు. ఇక భారీ వర్షాల సమయంలో చెరువులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలోని చెరువుల పరిస్థితిపై సమగ్ర అధ్యయనం చేయాలని చెప్పారు. ఇప్పటి వరకు విపత్తు నిర్వహణ నిధుల కింద చేపట్టిన పనుల వివరాలతో కూడిన నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్లను ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. వర్షాలు, వరదల కారణంగా జరిగిన పంట నష్టం అంచనా వేసి తక్షణమే నివేదిక సైతం అందజేయాలని సూచించారు. గత ఏడాది ఏర్పాటు- చేసిన ఎస్డీఆర్ఎఫ్.. వరదల సమయంలో బాగా పని చేసిందని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. ఆ క్రమంలో ఎన్డీఆర్ఎఫ్‌తో పని లేకుండా ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందిలో నైపుణ్యాలు పెంచాల్సిన ఆవశ్యకతను ఈ సందర్భంగా ఉన్నతాధి కారులకు సీఎం వివరించారు. హెచ్ఎండీఏ పరిదిలో చెరువులను వెంటనే నోటిఫై జరగాలని ఆదేశించారు. అయితే వరదల్లో చనిపోయిన వారి కుటుంబాలకు రూ. 5 లక్షల పరిహారం అందజేయాలని అధికారులకు సూచించారు. అలాగే చనిపోయిన జంతువులకు సైతం పరిహారం ఇవ్వాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో పర్యటించాల్సిందేనని ఈ సందర్భంగా కలెక్టర్లకు స్పష్టం చేశారు. కింద స్థాయి అధికారులు కూడా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కలెక్టర్లు, ఎస్పీలు జిల్లాలోనే ఉండి నిరంతరం అప్రమత్తంగా ఉండి.. పరిస్థితులను పర్యవేక్షించాలని ఆదేశించారు. మరికొన్ని రోజులు వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌పై సమగ్ర నివేదిక తయారు చేసి కేంద్రానికి అందజేయాల్సి ఉందని అధికారులకు తెలిపారు.

# మహిళల అభివృద్ధిలో తెలంగాణ రోల్ మోడల్

(మొదటి పేజీ తరువాయి)

సోమవారం ప్రజాభవన్ లో మహిళలకు సంచార చేపల విక్రయ వాహనాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. మహిళల అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాలను చూసేందుకు దేశంలోని అన్ని రాష్ట్రాల వారు తెలంగాణ రాష్ట్రానికి వచ్చే పరిస్థితిని రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని 46 వేల చెరువులు చేప పిల్లల పెంపకానికి 122 కోట్లు- విడుదల చేశామని డిప్యూటీ- సీఎం తెలిపారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో చేప, రొయ్య పిల్లల పెంపకం బాధ్యతలను స్వయం సహాయక సంఘాల మహిళలకు అప్పగిస్తామని ప్రభుత్వం ఆ మేరకు కార్యాచరణ రూపొందిస్తుందని డిప్యూటీ- సీఎం తెలిపారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు వారి తో సోలార్ పవర్ ఎ÷-లాంట్ లు ఏర్పాటు- చేయించి ప్రభుత్వమే వారి నుంచి విద్యుత్ కొనుగోలు చేసి ఆదాయం సమకూర్చే కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. హైదరాబాద్ మహానగరంలో మహిళల చేత పెద్ద ఎత్తున వ్యాపారం చేయించే ఆలోచనలో ప్రభుత్వం ఉందని తెలిపారు. ఐదు సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీ-శ్వరులుగా తీర్చిదిద్దేందుకు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందజేస్తున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం 20 వేల కోట్లు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేయాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించి మొదటి సంవత్సరంలో అందరి అంచనాలను తలకిందులు చేస్తూ 21,600 కోట్లు- వడ్డీ లేని రుణాలు పంపిణీ చేసినట్టు- తెలిపారు. హై-టె-క్ సిటీ-పక్కన శిల్పారామం వద్ద విలువైన స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు ఇచ్చి ఆర్థికంగా వారిని ప్రోత్సహిస్తుందని డిప్యూటీ- సీఎం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల రూపంలో ఇచ్చే ప్రతి రూపాయి రాష్ట్ర జిడిపి పెరుగుదలకు దోహదపడుతుందన్న నమ్మకతో ఉన్నామని తెలిపారు. గత పది సంవత్సరాలు పరిపాలించిన వారు స్వయం

# తెలుగువాడిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని బలపర్చాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆలోచనను ఆయన గౌరవించారని చెప్పారు. హైదరాబాద్‌లో జస్టిస్ సుదర్శన్‌రెడ్డితో కలిసి సీఎం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ... ఇప్పుడు ఉపరాష్ట్రపతి ఎన్నికకు అంత్యంత ప్రాధాన్యత ఉంది. రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్‌ల్లు రద్దు చేయాలనే ఎజెండాతో ఎన్డీయే అభ్యర్థిని పెట్టింది. రాజ్యాంగాన్ని పరిరక్షించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలనే ఉద్దేశంతో ఇండియా కూటమి జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని బరిలోకి దింపింది. ఎన్నికలు, రాజకీయాలు, వివాదాలపై ఎప్పుడైనా మాట్లాడుకోవచ్చు. కానీ.. తెలుగువాడికి ఇప్పుడొక అవకాశం వచ్చింది. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ- సీఎం పవన్‌కల్యాణ్, మాజీ సీఎంలు కేసీఆర్, జగన్, ఎంఐఎం అధ్యక్షుడు అక్బరుద్దీన్ ఒవైసీలకు విజ్ఞప్తి చేస్తున్నా. రాజకీయంగా ఉన్న భిన్నాభిప్రాయాలను పక్కనపెట్టి సుదర్శన్‌రెడ్డికి మద్దతు ఇవ్వాలని రేవంత్‌రెడ్డి అన్నారు. ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి తెలంగాణ బిడ్డ జస్టిస్ సుదర్శన్ రెడ్డికి పార్టీల కతీతంగా ఓటె-య్యాలన్నారు. తాజ్ కృష్ణ హోటల్ లో జస్టిస్ సుదర్శన్ రెడ్డి సీఎం రేవంత్, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి వివేక్ ,తుమ్మల, పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీ గడ్డం వంశీతో పాటు- పలువురు ఎంపీలు హాజరయ్యారు. మాట్లాడిన రేవంత్.. సుదర్శన్ రెడ్డి పోటీతో ఎన్డీయే కూటమిలో భయం మొదలైందన్నారు. రాజ్యాంగ రక్షణ కోసమే ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో పోటీచేస్తు ఒదని చెప్పారు. రాజ్యాంగాన్ని మార్చడం కోసం..రద్దు కోసం ఎన్డీయే పోటీ- చేస్తుందని విమర్శించారు. పీవీ, జైపాల్ రెడ్డి జాతీయ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించారని అన్నారు రేవంత్.. సుదర్శన్ రెడ్డి రాజ్యాంగ స్ఫూర్తితో పనిచే శారని చెప్పారు. చంద్రబాబు,కేసీఆర్, జగన్ ,పవన్, అసద్ ఆత్మ ప్రభోదానుసారం ఓటెయ్యాల న్నారు. రాజకీయాలను పక్కన పెట్టి..అందరం ఏకతాటిపై వచ్చి తెలుగు బిడ్డను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సుదర్శన్ రెడ్డి గెలుపు దేశ రాజకీయాల్లో మలుపు తిప్పుతుందన్నారు. ఓట్ల చోరీకి వ్యతిరేకంగ, రాజ్యాంగ రక్షణ కోసమే సుదర్శన్ రెడ్డిని నిలబెట్టామన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకుంటేనే దేశాన్ని కాపాడుకోగలమని చెప్పారు.

# హైకోర్టులో మరోమారు కెసిఆర్‌కు చుక్కెదురు

(మొదటి పేజీ తరువాయి)

హైకోర్టు హరీశ్ పిటిషన్ పై మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు నిరాకరించింది. సీబీఐ విచారణను ఆపాలంటూ ప్రభుత్వాన్ని తాము ఆదేశించలేమని తెలిపింది. ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమంది. తదుపరి విచారణను సెప్టెంబర్ 2కి వాయిదా వేసింది. కాళేశ్వరం అవినీతిపై సీబీఐ ఎంక్వైరీ జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్ పై ఆదివారం అసెంబ్లీలో 10 గంటల పాటు- సుదీర్ఘ చర్చ అనంతరం సంచలన ప్రకటన చేశారు. కాళేశ్వరం కమిషన్ నివేదికలో ఎన్నో విచారణార్హమైన అంశాలు, అంతర్రాష్ట్ర వ్యవహారాలు, కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఉన్నందున సీబీఐ విచారణకు అప్పగిస్తున్నట్టు తెలిపారు. బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, నీటి పారుదల శాఖ మాజీ మంత్రి హరీష్ రావు కాళేశ్వరం నివేదికపై హైకోర్టును ఆశ్రయించారు. ఆదివారం నాడు హైకోర్టులో మధ్యంతర పిటిషన్ దాఖలు చేశారు. ఘోష్ నివేదికను ఆధారంగా చేసుకుని తమపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. అయితే, నిన్న విచారణ చేయడానికి కోర్టు నిరాకరించింది. దీంతో సోమవారం అదే బెంచ్‌లో లంచ్ మోషన్ పిటిషన్ వేసి విచారణ జరపాలని కోరారు. కోర్టు లంచ్ మోషన్‌కు కూడా స్వీకరించలేదు. రెగ్యులర్ పిటిషన్లలాగే ఆ పిటిషన్‌ను కూడా విచారణ జరుపుతామని హైకోర్టు తెలిపింది. మంగళవారం ఉదయం 10.30 గంటలకు విచారణ చేస్తామని పేర్కొంది. రేపటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశించలేమని, సీబీఐ విచారణ ఆపాలనీ ఆదేశించలేమని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ సందర్భంగా హైకోర్టులో కేసీఆర్ తరఫు న్యాయవాది సుందరం మాట్లాడుతూ.. అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యల్ని చీఫ్ జస్టిస్ ముందు ప్రస్తావించారు. ఇద్దరినీ ఉరి తీయాలని ముఖ్యమంత్రి అసెంబ్లీలో మాట్లాడారని అన్నారు. కేసును సీబీఐకి అప్పగించాలని అసెంబ్లీలో నిర్ణయం జరిగినట్లు- వెల్లడించారు. అందుకే అర్జెంట్‌గా పిటిషన్‌ను విచారించాలని కోరుతున్నామన్నారు. ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. కాగా, మంగళవారం నాడు ఈ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగే అవకాశం ఉంది.

# స్థానికత అంశంపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు

(మొదటి పేజీ తరువాయి)

లోకల్ అంటూ స్పష్టం చేసింది. అయితే ఈ రూల్స్ లో ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మాత్రం మినహాయింపు ఉంటు-ందనే షరతు పెట్టింది సుప్రీం కోర్ట్. లోకల్ రిజర్వేషన్ అంశంపై తెలంగాణకు ఊరట కలిగించేలా సుప్రీంకోర్టు కీలక తీర్పునిచ్చింది. వరుసగా నాలుగేళ్లు అంటే 9వ, 10వ, 11వ, 12వ తరగతులు తెలంగాణలో చదివితేనే స్థానికుడిగా పరిగణించాలని స్పష్టం చేసింది. అయితే, ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మాత్రం మినహాయింపు ఇచ్చింది. స్థానికత అంశంలో రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ నెంబర్ 33కి అత్యున్నత న్యాయస్థానం పూర్తి స్థాయి మద్దతు తెలిపింది. తెలంగాణలో స్థానిక రిజర్వేషన్ల అంశం ఎప్పటి నుంచో వివాదాస్పదంగా కొనసాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ 33 ప్రకారం ఇంటర్మీడియట్‌కు ముందు వరుసగా నాలుగేళ్లు చదివిన విద్యార్థులనే స్థానికులుగా పరిగణించాలని స్పష్టం చేసింది. కానీ, కొందరు విద్యార్థులు దీన్ని సవాల్ చేస్తూ కోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ప్రతి రాష్ట్రం తన స్థానిక రిజర్వేషన్ల కోసం తగిన నిబంధనలు రూపొందించుకునే అధికారం ఉందని సుప్రీంకోర్టులో తెలంగాణ రాష్ట్రం వాదనలు వినిపించింది. అయితే రాష్ట్ర విభజన తర్వాత తమ పిల్లలు మరో రాష్ట్రంలో చదవాల్సి వచ్చిందని అభ్యర్థుల తరపున వాదనలు వినిపించారు పిటిషనర్లు. అయితే ఇప్పటికే రాష్ట్రంలో లోకల్ కోటా పై జీవో 33 ను అమలు చేస్తున్నామని తెలంగాణ ప్రభుత్వం సుప్రీం కోర్టుకు విన్నవించింది. అయితే ప్రభుత్వ ఉద్యోగులు తప్పని పరిస్థితుల్లో ఇతర రాష్ట్రాల్లో పని చేస్తున్నారని..దాంతో వాళ్ళ పిల్లలకు జీవో 33 నుంచి మినహాయింపు ఇస్తామని ప్రభుత్వం కోర్టుకు చెప్పింది. రాష్ట్రప్రభుత్వం చెప్పిన అంశాలను పరిగణలోకి తీసుకున్న సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ బి ఆర్ గవాయ్ ధర్మాసనం తీర్పు వెల్లడించింది. అయితే గతేడాది హైకోర్ట్ ఇచ్చిన తాత్కాలిక మినహాయింపుతో స్థానిక కోటా కింద ప్రయోజనం పొందిన విద్యార్థులు తమ ప్రయోజనాలను కొనసాగించవచ్చని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇకపై ఎంబీబీఎస్, బీడీఎస్ యూజీ కోర్సులలో జీవో 33 ప్రకారమే స్థానిక కోటా రిజర్వేషన్లు అమలుకానున్నాయి. అయితే ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మాత్రమే జీవో 33 నుంచి మినహాయింపు ఇస్తామనడంపై ప్రైవేటు- ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాము కూడా తప్పని పరిస్థితుల్లోనే రాష్ట్రాన్ని వదిలి ఇతర రాష్ట్రాల్లో ఉద్యోగాలు చేయాల్సి వస్తుందని తమ పిల్లల భవిష్యత్ గురించి ప్రభుత్వము కోర్టులు ఆలోచించాలని వేడుకుంటున్నారు.

# ఓట్ చోరీపై హైడ్రోజన్ బాంబు పేలుస్తా...

(మొదటి పేజీ తరువాయి)

సందర్భంగా 'ఇండియా' కూటమి నేతలు పట్నాలో నిర్వహించిన 'గాంధీ సే అంబేద్కర్' మార్చ్‌ను పోలీసులు మార్గమధ్యంలో అడ్డుకున్నారు. దీంతో నేతలు అక్కడే ప్రసంగించారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాని మోదీ ఓట్ల చోరీ ద్వారా గెలవడానికి యత్నిస్తున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. ఎన్డీయే డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఓడిపోతుందన్నారు. బిహార్‌లో త్వరలో అసెంబ్లీ ఎన్నికల వేళ.. రాహుల్ గాంధీ 'ఓటరు అధికార్ యాత్ర' చేపట్టారు. ఆగస్టు 17న ససారాంలో మొదలైన ఈ యాత్ర.. 25 జిల్లాల్లోని 110 అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా 1,300 కి.మీ. మేర కొనసాగింది. బిహార్‌లో ఓటర్ల జాబితా 'ప్రత్యేక సమగ్ర సవరణ' ప్రక్రియ మొదలు మహిళా, రైతు సమస్యలు, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, పారిశ్రామికాభివృద్ధి వంటి అంశాలను లేవనెత్తుతూ స్థానికులకు చేరువయ్యే ప్రయత్నం చేశారు. ఓట్ల దొంగతనం ద్వారానే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచేందుకు ప్రధాని మోడీ ప్రయత్నిస్తున్నారు. ఓటర్ చోరీ చేసే మోడీ కేవలం భారత్‌కే పరిమితం కాలేదు. ఆయన బీజింగ్‌కు కూడా చేరుకున్నారు. కానీ చైనాలో, అమెరికాలో కానీ.. మోడీని ఓటు దొంగ అని.. సింహాసనాన్ని వదిలేయండి అనే అక్కడి ప్రజలు అంటున్నారు అని రాహుల్ అన్నారు. బీహార్‌లో చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియపై తాను హైడ్రోజన్ బాంబు పేల్చబోతున్నట్లు- హెచ్చరించారు. అలాగే దేశంలోని బ్యాంకులను దోచుకున్న తర్వాత భారత్ నుంచి పారిపోయిన వారిని వారు జాగ్రత్తగా చూసుకుంటారని ఆయన అన్నారు. ప్రధాని మోడీ జరగబోయే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల చోరీతో గెలిచేందుకు ప్రయత్నిస్తున్నారు. మీరు అప్రమత్తంగా ఉండండి. మీరు అప్రమత్తంగా లేకపోతే.. మోడీ, అమిత్ షాలు మిమ్మల్ని ముంచేస్తారు అని ఖర్గే అన్నారు. స్వాతంత్ర్యం÷-ర వచ్చిన తర్వాత బాబాసాహెబ్ అంబేద్కర్, జవహర్‌లాల్ నెహ్రూ, మహాత్మాగాంధీలు దేశానికి ఓటు- హక్కుని తెచ్చారు. మనం ఆ హక్కును కోల్పోకూడదు.

# కెసిఆర్ వెనక గోతులు తవ్వేది ఆ ఇద్దరే...

(మొదటి పేజీ తరువాయి)

అందులో ఐదేళ్లపాటు ఇరిగేషన్ శాఖ మంత్రిగా ఉన్న హరీశ్‌రావు పాత్ర లేదా అని సూటిగా ప్రశ్నించారు. మాజీ ఎంపీ సంతోష్, హరీశ్‌రావు వల్లే కేసీఆర్‌కు చెడ్డపేరు వచ్చిందన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. కాళేశ్వరంలో చిన్నభాగం కుంగితే మొత్తం ప్రాజెక్టు పోయినట్లు- రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ జనం కోసం పని చేస్తే.. వాళ్లు ఆస్తుల పెంపుకోసం పని చేశారు. హరీశ్‌రావు, సంతోష్ నాపై ఎన్నో సార్లు కుట్రలు చేశారు. అయినా నేను నోరు మెదపలేదు. ఈ రోజు కేసీఆర్ బిడ్డగా నేను ఎంతో బాధపడుతున్నా. హరీశ్‌రావు, సంతోష్ వెనుక రేవంత్‌రెడ్డి ఉన్నారు. వారి మధ్య లోపాయకారి ఒప్పందం కుదిరింది. హరీశ్‌రావు, సంతోష్‌ను రేవంత్ రెడ్డి ఏమీ అనరు. నా తండ్రిపైనే బాణం వేస్తారు. కేసీఆర్ మీద సీబీఐ దర్యాప్తు వేశాక పార్టీ ఉంటే ఏంటి? లేకపోతే ఏంటి? ఇది నా తండ్రి పరువునకు సంబంధించింది. నా లేఖ బయటకు వచ్చినా నేను ఎవరి పేర్లు బయటపెట్టలేదు. రేవంత్‌రెడ్డి ప్రీ-ప్లాన్డ్‌గా సీబీఐ దర్యాప్తుకు ఆదేశించారని అన్నారు. మా నాన్నకు డబ్బు, తిండిపై ఏనాడూ యావ లేదు. మా నాన్న పరువు పోతే మాకు బాధ.. వాళ్లకు ఏం లేదు. కాళేశ్వరం అవినీతిలో హరీష్‌రావుది మేజర్ పాత్ర. అందుకే హరీష్‌రావును ఇరిగేషన్ మంత్రిగా తొలగించారు. హరీష్‌రావు, సంతోష్‌రావు వల్లే కేసీఆర్‌కు ఈ పరిస్థితి దాపురించింది. కేసీఆర్‌ను అడ్డుపెట్టుకుని హరీష్, సంతోష్ భారీగా ఆస్తులు కూడబెట్టారు. హరీష్‌రావు, సంతోష్‌రావుకు డబ్బు మాత్రమే కావాలి. అవినీతి అనకొండల మధ్య కేసీఆర్ బలిపశువు అవుతున్నారని మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవిత కంటతడి పెట్టుకున్నారు. బీసీల రిజర్వేషన్లపైనా బిల్ పెడతారు. కానీ, ఎందుకు

# వారు కోరినట్లే సిబిఐ విచారణ

(మొదటి పేజీ తరువాయి)



హంగామా చేశారు. భాజపా తరహాలోనే ఆ పార్టీ కూడా బీసీలకు వ్యతిరేకంగా పనిచేస్తోందని మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు. మాజీ సిఎం కెసిఆర్ అసెంబ్లీకి రాకుండా ముఖం చాటేశారని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ కెసిఆర్ కుటు-ంబ అవినీతిని బయట పెట్టిందని అన్నారు. బిజెపి డిమాండ్ చేసినట్టే కాళేశ్వరంపై విచారణ సిబిఐకి అప్పగించామని, కాళేశ్వరంపై సిబిఐ విచారణ పూర్తి చేసి బిజెపి నిబద్ధత చాటుకోవాలని సూచించారు. 42 శాతం బిసి రిజర్వేషన్లను బిఆర్ఎస్ అడ్డుకునే ప్రయత్నం చేసిందని మండిపడ్డారు.

# కోటగుళ్ళ లో ఐబి ఈఈ బసవ ప్రసాద్ గౌడ్ ప్రత్యేక పూజలు





**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 01 (పీపుల్స్ న్యూస్):**ములుగు గణపురం కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో సోమవారం ఐబి ఈఈ బసవ ప్రసాద్ గౌడ్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇరిగేషన్ ఈఈ గ పూర్తిస్థాయి పదోన్నతి పొందిన ఆయన మొదట స్వామివారిని దర్శించుకొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భం గా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించి శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

# ప్రైవేట్ ఆస్పత్రిలో రాయితీ పై జర్నలిస్టులకు వైద్యం అందించాలి

**జిల్లా కలెక్టర్ కు టిఎస్ జేయు వినతి..**



**రేగొండ భూపాలపల్లి ప్రతినిధి డిసెంబర్ 01 (పీపుల్స్ న్యూస్):** భూపాలపల్లి జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టు కుటుంబాలకు జిల్లాలోని అన్ని ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రులు, డయాగ్నొస్టిక్ సెంటర్ లలో 50 శాతం రాయితీపై వైద్య సేవలు అందించేలా చొరవ తీసుకోవాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ జిల్లా నాయకులు సోమవారం కలెక్టర్ రాహుల్ శర్మ)ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఇలాంటి జీతభత్యాలు లేకుండా పనిచేస్తూ ప్రజా సేవకు అహర్నిశలు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమం, అభివృద్ధి పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లడం, ప్రజా సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువెళ్తూ పరిష్కరించేందుకు అలుపెరిగిన కృషి చేస్తున్నారని తెలియజేశారు.ఈ క్రమంలో జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులు ఎవరైనా అనారోగ్యం బారిన పడితే ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటూ సతమతం అవుతున్నారని ఈ సమస్యకు పరిష్కారం చూపేలా ప్రైవేటు ఆస్పత్రుల్లో రైతు కల్పించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో టిఎస్ జేయు జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ తడుక సుధాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్, ఉపాధ్యక్షులు వలి, గట్టు రవీందర్, జిల్లా సహాయ కార్యదర్శి క్యాతం వెంకటేశ్వర్లు, జిల్లా సంయుక్త కార్యదర్శులు కడపాక రవి, బొచ్చు భూపాల్, బొల్లెపెల్లి జగన్, మారపల్లి చంద్రమౌళి,యంసాని రాజు, ప్రచార కార్యదర్శి కారుకురి సతీష్, క్యాతం మహేందర్, తదితరుల పాల్గొన్నారు”

# గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**డిజి , కమిషనర్ ఆఫ్ పోలీసు సివి ఆనంద్**



**హైదరాబాద్,క్రైమ్ బ్యూరో, సెప్టెంబర్ 01, (పీపుల్స్ న్యూస్) :** హైదరాబాదు వెస్ట్ జోన్ లోని బోరబండా, రహమత్ నగర్ , బంజారాహిల్స్ లోని ముఖ్యమైన గణేష్ మండపాల వద్ద డిజి , కమిషనర్ ఆఫ్ పోలీసు సివి ఆనంద్ సోమవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అనంతరం మండ పాల నిర్వాహకులతో , వాలంటీర్లతో మాట్లాడారు. ఆయా మండపాల వద్ద





భద్రతను పరిశీలించి తగు సూచనలు ఇచ్చా రు. వర్షాలు పడుతున్నందున మండపాల నిర్వా హకులు అందరూ తగు జాగ్రత్తలు తీసు కోవాలని, లేనిచో ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని వారికి సూచించారు. గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా భక్తులు, ప్రజలు అందరూ పోలీసు వారికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమములో ఎస్.ఎమ్.విజయ కుమార్ (డీసీపీ, వెస్ట్ జోన్), ఇతర అధికారులు పాల్గొన్నారు.



# సిపిఎస్ ను రద్దు చేయాలి పాత పెన్షన్ స్కీంను పునరుద్ధరించాలి

**ములుగు జిల్లా ఉద్యోగ ఉపాధ్యాయ జేఏసీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన ర్యాలీ.**








**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 01( పీపుల్స్ న్యూస్) :**రాష్ట్ర జేఏసీ చైర్మన్ శ్రీ మారం జగదీశ్వర్ సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఈరోజు ములుగు జిల్లా జేఏసీ చైర్మన్ పోలురాజు అన్ని భాగస్వామ్య ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో సిపిఎస్ రద్దుకై సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా ఉద్యోగులంతా నల్ల బ్యాడ్జీలు ధరించి అంబేద్కర్ విగ్రహం నుండి కలెక్టరేట్ కార్యాలయం వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా జేఏసీ చైర్మన్ పోలురాజు మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా ఉద్యోగులపాలిట శాపమైన సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ స్కీంను పునరుద్ధరించాలని, ఈ సిపిఎస్ స్కీమ్ లో ఉద్యోగుల ఆర్థిక భద్రత దెబ్బతింటుందని పదవీ విరమణ తర్వాత ఉద్యోగులు దిక్కుతోచని స్థితిలో జీవించాల్సి వస్తుందని, తమ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ఈ సిపిఎస్ అనే మహమ్మారిని పారద్రోలి, రాజ్యాంగం ఉద్యోగులకు కల్పించిన పాత పెన్షన్ హక్కును కాపాడాలని, అదే విధంగా ఏప్రిల్ నుంచి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న యుపిఎస్ విధాన%శీ% కూడా ఆమోదయోగ్యంగా లేదని, యుపిఎస్ విధానాన్ని కూడా ఉద్యోగులంతా ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏదైతే పాత పెన్షన్ స్కీంను అమలు చేస్తామని మేనిఫెస్టోలో పెట్టి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందో, ప్రభుత్వం మాట నిలబెట్టుకుంటుందని, రేపు ఉద్యోగ సంఘాలతో జరగబోయే చర్చలలో సానుకూల నిర్ణయం తీసుకొని ఓపిఎస్ అమలు చేయడంలో ఒక కమిటీ ద్వారా కాలయాపన లేకుండా విధివిధానాలను రూపొందించి తక్షణమే పునరుద్ధరించాలని ములుగు జిల్లా తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము.

జిల్లా జేఏసీ బాధ్యులు మాట్లాడుతూ అందరూ ముక్తకంఠంతో ఒకటై సిపిఎస్ను రద్దుచేసి ఓపిఎస్ ను పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. మాట ఇచ్చిన ప్రభుత్వం మాట నిలబెట్టుకుంటుందని , అదేవిధంగా ఉద్యోగుల పెండింగ్ సమస్యలైనా అన్ని సమస్యలను సానుకూలంగా స్పందించి పరిష్కరిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. నిరసన అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ఐఏఎస్ కి జేఏసీ బాధ్యులు సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించుటకై ఉద్యోగుల తరఫున ప్రభుత్వానికి తెలియజేయడం కొరకు మెమోరాండం అందజేయడం జరిగింది.ఈ నిరసన ప్రదర్శనలో టిటియు అధ్యక్షులు సర్వర్ అహ్మద్, యుటిఎఫ్ అధ్యక్షులు వాసుదేవా రెడ్డి, డి టి ఎఫ్ అధ్యక్షులు ఆదిరెడ్డి, టిఆర్టిఎఫ్ అధ్యక్షులు రాజు నాయక్, సిపిఎస్ అధ్యక్షులు అన్నవరం రవికాంత్, ఇంజనీర్స్ అసోసియేషన్ అధ్యక్షులు యశ్వంత్, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి మేడి చైతన్య, నాలుగవ తరగతి ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు గుగులోతు రమేష్, టీఎన్జీవోస్ బాధ్యులు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, అన్ని వర్గాల ఉద్యోగులు పెద్ద ఎత్తున ఈ నిరసన ప్రదర్శనలో పాల్గొన్నారు. పాత పెన్షన్ విధానాన్ని సాధించేవరకు పోరాటం ఆపేది లేదని అందరూ ముక్తకంఠంతో నినాదాలు చేయడం జరిగింది.

# బసవ ప్రసాద్ కి ఈఈగా ప్రమోషన్

**జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో గర్వకారణం.**
**నీ ప్రయాణం కృషి దీపమై వెలిగి,**
**ప్రతీ అడుగు విజయగాథగా నిలిచి,**
**ప్రమోషన్ అనే పుష్పం వికసించిన వేళ,**
**నీ భవిష్యత్తు మరింత అందంగా శోభించాలని**
**మనసారా ఆశీర్వదిస్తున్నాం.**



**భూపాల పల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 01 (పీపుల్స్ న్యూస్):**సంకల్పం నీకు చుక్కనక్షత్రం, శ్రమ నీకు శక్తి తారకం, ఈ నూతన ప్రమోషన్ ఘడియలో నీ కాంతి మరింత లోకాలను దాటాలని ఆశిస్సులు. ప్రతీ కష్టానికి ఫలితం అందుతుందని నీ ఎదుగుదల సాక్ష్యం చెబుతోంది, ఈ ప్రమోషన్ నీ ప్రతిభకు ముద్ర, ఇంకా ఎన్నో విజయాలు నీకై ఎదురుచూస్తున్నాయి. పదవీ శిఖరాలు చేరే నీ పయనం ప్రజాసేవకు మార్గదర్శకం కావాలి, ఈ ప్రమోషన్ స్ఫూర్తిని రెట్టింపు చేస్తూ నీ పేరు మరింత వెలుగులు చిందించాలి. మీ ఆనందం చిరకాలం నిలవాలని కోరుకుంటూ.. భవిష్యత్తు విజయాలతో నిండిపోవాలని ఆకాంక్షిస్తూ.. సంతోషం, ఆరోగ్యం, ఐశ్వర్యం కలగాలని ఆశిస్తున్నాం.. మీ కొత్త ప్రయాణం విజయవంతం కావాలని కోరుకుంటూ.. కేంద్రంలో ఇరిగేషన్ వన్ డిపార్ట్మెంట్లో డిప్యూటీ ఎంజినీర్ డీఈగా విధులు నిర్వర్తిస్తున్న బసవ ప్రసాద్ కి ఈఈగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రమోషన్ లభించడం సంబరంగా మారింది. వారి నిష్టావంతమైన సేవలు, అక్షరాస్యతపూర్వక పనితనం జిల్లా జలవనరుల అభివృద్ధికి చేసిన అంకితం ఈ సదరు ప్రమోషన్ వెనుక ముఖ్య కారణాలు.బసవ ప్రసాద్ పలు ఇరిగేషన్ ప్రాజెక్టుల ఏర్పాటులో, నీటి వనరుల సమర్థవంతమైన వినియోగంలో వార్షిక లక్ష్యాలను విజయవంతంగా పూర్తిచేసేందుకు కీలక పాత్ర పోషించారు. వారి నాయకత్వంతో డిపార్ట్మెంట్ సమర్థత మెరుగుపడింది, జిల్లా వ్యవసాయ రంగ అభివృద్ధికి గొప్ప తోడ్పాటు అందుతోంది.ఈ ప్రమోషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు గర్వకారణం కావటమే కాదు, ఇతర అధికారులకు కూడా ప్రేరణగా నిలుస్తుంది. కృషి, పట్టుదల అంకితభావం, విధులలో విధేయతతో అధికారుల మన్ననలు పొందుతూ, అభివృద్ధికి మంచి ఉదాహరణగా నిలబడిన విషయంలో జిల్లా యంత్రాంగం సైతం అభినందనలు వ్యక్తం చేసింది. భవిష్యత్తులో కూడా బసవ ప్రసాద్ జిల్లా అభివృద్ధి కార్యక్రమాలలో మరింత స్ఫూర్తిదాయక పాత్రను నిర్వహించుతారని విశ్వాసం వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ఆ శాఖకు చెందిన వారు ఇతర శాఖలకు చెందిన వారు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.భూపాలపల్లి ఇరిగేషన్ డివిజన్-1 డిఈగా విధులు నిర్వహిస్తూ ఇంఛార్జి ఈఈగా కొనసాగుతున్న బసవ ప్రసాద్ కు పదోన్నతి కల్పిస్తూ ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్ బొజ్జా ఉత్తర్వులు జారీ చేశారు.ఆ ఉత్తర్వుల మేరకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పదవి బాధ్యతలు స్వీకరించిన బసవ ప్రసాద్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ను సోమవారం ఐడిఓసి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బసవ ప్రసాద్ కు జిల్లా కలెక్టర్ అభినందనలు తెలియజేసి, భవిష్యత్తు కార్యక్రమాలలో విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

# విద్యార్థులలో దాగి ఉన్న కళా నైపుణ్యాన్ని వెలికి తీయడమే ప్రభుత్వ లక్ష్యం

**-ఎంఈవో లింగాల కుమారస్వామి**
**-విద్యార్థుల నైపుణ్యంతో అలరించిన కళా ఉత్సవం**



**మొగుళ్ళ పల్లి ప్రతినిధి సెప్టెంబర్ 01 (పీపుల్స్ న్యూస్):** విద్యార్థులలో దాగి ఉన్న కళలను నైపుణ్యాన్ని వెలికి తీయడమే ప్రభుత్వ లక్ష్యమని మొగుళ్ళపల్లి ఎంఈఓ లింగాల కుమారస్వామి తెలిపారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి కళా ఉత్సవం పోటీలు విద్యార్థుల నైపుణ్యంతో అలరించాయన్నారు. నృత్యం, సంగీతం, చిత్రకళలు, కథలు చెప్పడం వంటి అంశాల్లో మండల స్థాయిలో 9 నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు పోటీలు నిర్వహించామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు కళా ఉత్సవం కార్యక్రమంలో పాల్గొని వారు తమ ప్రదర్శనను కనబరిచి అలరించారన్నారు. ఈ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ, విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు సురేందర్, ఉపాధ్యాయులు కళ్యాణి, లలిత, శ్రీకళ, మాధవి, తిరుమల, రవి ప్రసాద్, చందర్, ఎం ఆర్ సి, సి ఆర్ సి సిబ్బంది పాల్గొన్నారు.

# 42 శాతం బీసీ రిజర్వేషన్ల చట్టం జాజుల శ్రీనన్న పోరాటాల ఫలితమే

**-50 శాతం సీలింగ్ ను ఎత్తివేసినందుకు**
**సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు కొండా సురేఖ,**
**పొన్నం ప్రభాకర్ గౌడ్ లకు కృతజ్ఞతలు**



**మొగుళ్ళ పల్లి ప్రతినిధి సెప్టెంబర్ 01 (పీపుల్స్ న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్లపై చట్టం చేయడం..బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనన్న పోరాటాల ఫలితమేనని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ అన్నారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేశ జనాభాలో సగభాగానికి పైగా ఉన్న బీసీలకు రిజర్వేషన్లు లేని కారణంగా బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని ఎండగడుతూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ గత 4 దశాబ్దాలుగా దేశవ్యాప్తంగా పోరాడుతున్న క్రమంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జోడో యాత్రలో భాగంగా తెలంగాణలో పర్యటిస్తున్నప్పుడు కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే..దేశవ్యాప్తంగా కులగణన చేపట్టి..జనాభా దామాషా ప్రకారం బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ పరంగా రిజర్వేషన్లు కల్పిస్తామని మాట ఇచ్చారని, కానీ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకున్నా. .రాష్ట్రంలో అధికారంలోకి రావడంతో..రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో కులగణన చేపట్టి..బీసీల జనాభాను తేల్చి..బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ..అసెంబ్లీలో బీసీ బిల్లులను ప్రవేశపెట్టి..గవర్నర్ ద్వారా..బీసీ బిల్లులను రాష్ట్రపతి ఆమోదం కోసం పంపిస్తే..కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అడ్డుకుందని, దీంతో బీసీ రిజర్వేషన్లను 42 శాతం పెంచాలని ఆర్డినెన్స్ చేసి గవర్నర్ కు పంపించినప్పటికీ..బీసీ బిల్లులకు, ఆర్డినెన్స్ కు మోక్షం లభించకుండా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్రలు చేసిందని మహేందర్ గౌడ్, మండిపడ్డారు. అయినప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొక్కవోని ధైర్యంతో బీసీలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకునేందుకు సామాజిక రిజర్వేషన్లపై విధించిన 50 శాతం సీలింగ్ ను ఎత్తివేస్తూ..రాష్ట్ర అసెంబ్లీలో పంచాయతీ చట్ట సవరణ బిల్లును ఆమోదించడం అభినందనీయమన్నారు. బీసీ రిజర్వేషన్ల పెంపునకు నిరంతరం కృషి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, బీసీమంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ గౌడ్, వాకటి శ్రీహరి, ఆది శ్రీనివాస్ లకు మహేందర్ గౌడ్ ధన్యవాదాలు తెలిపారు. బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ చట్టం చేయడానికి అసెంబ్లీలో చర్చలో పాల్గొని మద్దతు తెలియజేసిన బీజేపీ, బీఆర్ఎస్, సిపిఐ, ఎంఐఎం పార్టీలకు మహేందర్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. బీసీ రిజర్వేషన్లపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సహకరించి ఉంటే బీసీలకు ఎప్పుడో న్యాయం జరిగేదని, అసెంబ్లీలో చేసిన బీసీ రిజర్వేషన్ల చట్టానికి రాష్ట్ర గవర్నర్ ఆమోదిస్తారని విశ్వసిస్తున్నామని మహేందర్ గౌడ్ తెలిపారు. బీసీ రిజర్వేషన్ల పెంపు చట్టానికి యావత్ తెలంగాణ సమాజం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. బీసీ రిజర్వేషన్లపై దయచేసి ఎవరు కోర్టుకు వెళ్ళొద్దని, న్యాయస్థానాలను అడ్డం పెట్టుకుని బీసీల నోటికాడి ముద్దను గుంజుకోవద్దని విజ్ఞప్తి చేశారు. బీసీల విషయంలో రాజకీయాలు చేసి, న్యాయస్థానాలను అడ్డుపెట్టుకొని రిజర్వేషన్ల అంశాన్ని రావణ కాష్టంలా మార్చేందుకు చూస్తున్న కారకులెవరో గుర్తించి వారిని బీసీ ద్రోహులుగా ప్రకటిస్తామని హెచ్చరించారు.

# ఎన్నికల ప్రక్రియ ప్రమాదంలో పడబోతోంది: సుదర్శన్ రెడ్డి



**హైదరాబాద్ సెప్టెంబర్1 :** భారతదేశంలో ఎన్నికల ప్రక్రియ ప్రమాదంలో హెచ్చరించారు. ఎన్నికల సంఘం అత్యున్నతమైన వ్యవస్థ అని ఉద్ఘాటించారు. సోమవారం తాజ్ కృష్ణాలో సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ఎంపీలతో జస్టిస్ సుదర్శన్ రెడ్డి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడారు. తాను ఇండియా కూటమి అభ్యర్థిని కాదని.. ప్రతిపక్షాల అభ్యర్థినని నొక్కిచెప్పారు సుదర్శన్ రెడ్డి.తాను ఏ పార్టీ సభ్యత్వం స్వీకరించను అని స్పష్టం చేశారు. తనపై ఏవేవో ముద్రలు వేస్తున్నారని... అస్సలు బాధగా లేదని చెప్పుకొచ్చారు. తనపై విమర్శలు చేస్తే ఉప రాష్ట్రపతి ఎన్నికల పోటీ నుంచి వెనక్కు తగ్గను అని తెలిపారు. తనను విమర్శిస్తే ఈ ఎన్నికల పోటీ నుంచి వెనక్కు తగ్గి సైలెంట్ అయిపోతానని కొంతమంది అనుకున్నారని పేర్కొన్నారు. తనను విమర్శించే వారు తాను ఇచ్చిన తీర్పు ఒక్కసారి చదవాలని సూచించారు. కోర్టు తీర్పుల గురించి మాట్లాడేవారు వాటిని చదివి మాట్లాడాలని కోరారు. అది తన తీర్పు కాదని.. కోర్టు తీర్పు అని ఉద్ఘాటించారు. తన తీర్పును 11 మంది న్యాయమూర్తులు చదివారని. అందులో ఒక్క విషయాన్ని కూడా మార్చలేకపోయారని పేర్కొన్నారు సుదర్శన్ రెడ్డి.

# కాళేశ్వరంపై కాంగ్రెస్ కుట్ర : మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్



**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 01 :** కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కుట్ర చేస్తున్నదని బీఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై విచారణను రాష్ట్ర ప్రభుత్వం సీబీఐకు అప్పగిండాన్ని తీవ్రంగా నిరసిస్తూ పార్టీ శ్రేణులతో కలిసి కొండమల్లేపల్లి మండల కేంద్రంలో భారీ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను శాశ్వతంగా మూసేసి, నదీ జలాలను ఆంధ్రాకు తరలించేందుకు సీఎం రేవంత్ కుట్ర ఇదన్నారు. సీబీఐకి కాళేశ్వరం అప్పజెప్పడం అంటే ప్రాజెక్ట్‌ను పూర్తిగా మూసేయడమే అన్నారు. నిన్నటిదాకా సీబీఐ పైన వ్యతిరేకంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి ఒక్కరోజులోనే మాట ఎందుకు మార్చినట్లు ప్రశ్నించారు. దీని వెనుక ఉన్న శక్తులు, వాటి ఉద్దేశాలేమిటో ప్రజలకు తెలుపాలని డిమాండ్ చేశారు.బీజేపీ, కాంగ్రెస్ కలిసి చేస్తున్న ఈ కుట్రలను ఎదుర్కోవాలన్నారు. ఇది కేసీఆర్ పైన చేస్తున్న కుట్ర మాత్రమే కాదన్నారు. తెలంగాణ నదీ జలాలను పక్క రాష్ట్రాలకు తరలించి, కాళేశ్వరాన్ని ఎండబెట్టే ప్రయత్నంలో భాగంగానే జరుగుతున్నదన్నారు. ఇది కచ్చితంగా కాంగ్రెస్ బీజేపీ ఆడుతున్న నాటకం, వాళ్లు చేస్తున్న కుట్రే అని తెలిపారు. కేంద్రంతో కలిసి కాంగ్రెస్ చేస్తున్న కుట్రలను ఎదుర్కొంటామన్నారు. ఓటుకు నోటు దొంగలు రేవంత్ రెడ్డి, చంద్రబాబు, బీజేపీ డైరెక్షన్‌లో కేసీఆర్‌పై కుట్ర చేస్తున్నట్లు దుయ్యబట్టారు. కాళేశ్వరంపై ఎలాంటి అవినీతి జరగలేదన్నారు. కేసీఆర్ పై విచారణ అంటేనే తెలంగాణ రైతాంగాన్ని అవమానించినట్లే అన్నారు.

# ఆపరేషన్ స్వర్ణపై తుడా చైర్మన్ కీలక విషయాలు వెల్లడి



**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో కాంగ్రెస్ సర్కార్ ఏర్పాటు చేసిన హైడ్రా తరహాలోనే తిరుపతిలో కూడా ఒక టీమ్‌ను ఏర్పాటు చేయబోతున్నారు. తిరుపతిలోని స్వర్ణముఖి నది ప్రక్షాళన కోసం ఈ నిర్ణయం తీసుకున్నామని తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి తెలిపారు. తిరుపతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో దివాకర్ రెడ్డి మాట్లాడుతూ.. స్వర్ణముఖి నది పరిరక్షణకు కొత్త జీవో తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు.వైసీపీ హయాంలో స్వర్ణముఖి నది వెంట భారీ ఆక్రమణలు జరిగాయని తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి ఆరోపించారు. నదికి ఇరువైపులా ఉన్న భూములను ఆక్రమించుకున్నారని అన్నారు. తప్పుడు పత్రాలతో భూములను కాజేశారని.. నది బఫర్‌జోన్‌ను పట్టించుకోకుండా కబ్జా చేశారని విమర్శించారు. అందుకే స్వర్ణముఖి నది ప్రక్షాళనకు ఆపరేషన్ స్వర్ణ నిర్వహించనున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా నదికి ఇరువైపులా ఉన్న అక్రమ కట్టడాలు, కబ్జాలను తొలగిస్తామని చెప్పారు. ఇందుకోసం హైడ్రా తరహాలో ప్రత్యేక టీమ్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.ఆపరేషన్ స్వర్ణలో భాగంగా నదికి ఇరువైపులా డ్రోన్లను ఉపయోగించి సర్వే చేపడతామని తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి తెలిపారు. నది బఫర్ జోన్‌లో స్థలాలు విక్రయించిన వారిపై క్రిమినల్ కేసులు పెడతామని పేర్కొన్నారు. నదిలో ఇళ్లు కట్టడం వల్ల రెండేళ్ల క్రితం అపార నష్టం జరిగిందని.. ఇదంతా గత వైసీపీ ప్రభుత్వం చేసిన పాపమని మండిపడ్డారు. తుడా, మున్సిపల్, ప్రభుత్వ అధికారులతో కమిటీ వేసి ఆక్రమణలు తొలగిస్తామని వెల్లడించారు. ఆక్రమణలు చేసింది ఎంతటివారైనా వదిలేది లేదని హెచ్చరించారు. తుడాలో జరిగిన అక్రమాలపై విజిలెన్స్ విచారణ పూర్తయ్యిందని తెలిపారు. సంస్థ నిధులు రూ.270 కోట్లు ఎంపీడీవో ఖాతాలకు మళ్లించి దోచుకున్నారని పేర్కొన్నారు.

# కవిత కామెంట్స్‌తో బీఆర్ఎస్‌లో అలజడి కేసీఆర్ ఇంటికి క్యూ కట్టిన నేతలు




**హైదరాబాద్:** ఎమ్మెల్సీ కవిత బీఆర్ఎస్ నేతలు హరీష్ రావు, సంతోష్ రావులపై చేసిన వ్యాఖ్యలు రాష్ట్రంలో దుమారం రేపుతున్నాయి. ఈ నేపథ్యంలో మాజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు బీఆర్ఎస్ నేతలు క్యూ కడుతున్నారు. కవిత చేసిన వ్యాఖ్యలపై.. చర్చించనున్నట్లు సమాచారం. ఉదయం నుంచి మాజీ మంత్రి కేటీఆర్ ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లోనే ఉన్నట్లు తెలుస్తోంది.కేసీఆర్‌తో మీటింగ్ తర్వాత బీఆర్ఎస్ నేతలు ప్రెస్ మీట్ నిర్వహించే అవకాశం ఉంది. ఇప్పుడే ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డి ఎర్రవల్లి చేరుకున్నట్లు సమాచారం. మరికొందరు బీఆర్ఎస్ నేతలు హైదరాబాద్ నుంచి ఫామ్‌హౌస్‌కు బయలుదేరారు. అయితే.. ఇప్పటి వరకు కవిత బీఆర్ఎస్‌లో ఉందా లేదా అన్నదానికి నేటితో తెరపడిందని చెప్పవచ్చు. ఈ క్రమంలో కవితపై బీఆర్ఎస్ ఎలాంటి యాక్షన్ తీసుకుంటుందనే దానిపై సర్వాంత్ర ఆసక్తి నెలకొంది.

# ఖైరతాబాద్ మహా గణపతి కి ప్రత్యేక పూజలు





**ఖైరతాబాద్, సెప్టెంబర్ 01, (పీపుల్స్ న్యూస్ ) :** గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం హెచ్.ఎ.ల్ హె.ఎ. డబ్యూ యూనియన్ నాయకులు బాలానగర్ హెచ్. ఎ.ల్ కు చెందిన హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఖైరతాబాద్ గణేష్ ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఖైరతాబాద్ మహా గణపతి కి ఆరతి ఇచ్చి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహక సభ్యులు వీణ , యూనియన్ నాయకులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు కె. వేంకటాద్రి, ప్రధానకార్యదర్శి శ్రీనివాస్ బాబు, కూకట్పల్లి నియోజకవర్గం ఐ. యన్.టి.యు.సి అధ్యక్షులు, యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్క నాగరాజు, చందర్ రావు నాయక్, వైస్ ప్రెసిడెంట్ కుతాడి కృష్ణా,డిప్యూటీ ప్రధాన కార్యదర్శి జోగారావు,యస్.నాగరాజు, జాయింట్ సెక్రటరీ డి. వెంకటపతి, వెంకటేష్,ఆర్గనైసింగ్ సెక్రటరీ పోలె పల్లి శ్రీకాంత్ పాల్గొన్నారు.


# గవర్నర్‌ను కలిసిన మంత్రులు, ఎమ్మెల్యేలు




**హైదరాబాద్, సెప్టెంబర్ 1,:** తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను మంత్రులు, ఎమ్మెల్యేలు (సోమవారం) రాజ్ భవన్‌లో కలిశారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లు ఆమోదం కోసం వినతిపత్రం ఇచ్చారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, మహేష్ కుమార్ గౌడ్, సీపీఐ నారాయణ, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కలిశారు. గర్నవర్ జిష్ణుదేవ్ వర్మతో భేటీకి బీజేపీ నేతలు ఎవరూ హాజరుకాలేదు.బీసీ బిల్లుపై కుట్ర దౌర్భాగ్యం: మంత్రి పొన్నం ప్రభాకర్అంతకుముందు మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ ఫ్యూడలిస్ట్ పార్టీ అని విమర్శించారు. బీసీల అంశం చర్చకు వస్తే ఇలా అడ్డుపడటం సరికాదని చెప్పుకొచ్చారు. సమాజం గమనిస్తోందని పేర్కొన్నారు. బీఆర్ఎస్‌కి బీసీల పట్ల ఉన్న గౌరవం, వైఖరి స్పష్టం అవుతోందని చెప్పుకొచ్చారు. 42శాతం రిజర్వేషన్లను అడ్డుకోవద్దని సూచించారు మంత్రి పొన్నం ప్రభాకర్.కులగణన సర్వేలో కూడా బీఆర్ఎస్ నేతలు ఎందుకు పాల్గొనలేదని ప్రశ్నించారు. కడుపులో కత్తులు పెట్టుకొని మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లకు బీఆర్ఎస్ మద్దతు తెలపాలని కోరారు. బీసీ బిల్లు అడ్డుకోవడం ఏం పద్ధతని నిలదీశారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ పార్టీకి బీసీ రిజర్వేషన్‌లు ఇష్టం లేకపోవచ్చని చెప్పుకొచ్చారు. బీసీ రిజర్వేషన్లను అడ్డుకునే కుట్ర దౌర్భాగ్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మిక్కిలినేని మను చౌదరి









**మేడ్చల్ ప్రతినిధి, సెప్టెంబర్ 01, (పీపుల్స్ న్యూస్ ) :** ప్రజావాణిలో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మిక్కిలినేని మను చౌదరి అన్నారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్ రెడ్డి లతో కలిసి కలెక్టరు (88) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ప్రజావాణిలో స్వీకరించిన ధరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మిక్కిలినేని మను చౌదరి అధికారులను ఆదేశించారు. ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అన్నారు. దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం ఉండకూడదని కలెక్టరు అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ హరిప్రియ,వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలి

## డీజీ , కమిషనర్ ఆఫ్ పోలీస్ సి.వి. ఆనంద్





**హైదరాబాద్, క్రైమ్ బ్యూరో, సెప్టెంబర్ 01, (పీపుల్స్ న్యూస్ ) :** గణేష్ నిమజ్జనంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని డీజీ , కమిషనర్ ఆఫ్ పోలీస్ సి.వి. ఆనంద్ అన్నారు. సోమవారం వెస్ట్ జోన్ పరిధిలోని మధురానగర్ పోలీస్ స్టేషన్‌లో సి.వి. ఆనంద్ గణేశ్ నిమజ్జనం బందోబస్తుపై వెస్ట్ జోన్‌లోని లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ మరియు ఇతర పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గణేశ్ ఉత్సవాల సందర్భంగా నిమజ్జనం సాఫీగా సాగేందుకు తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై కమిషనర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో కమిషనర్ సి.వి. ఆనంద్ మాట్లాడుతూ, ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అసాంఘిక శక్తులపై, పిక్ పాకెటర్లపై, ఈవ్ టీజర్లపై, గొలుసు దొంగతనం వంటి నేరాలను నివారించడానికి స్థానిక పోలీసులు, షీ టీమ్, వాలంటీర్లు నిరంతరం నిఘా ఉంచాలని కోరారు. ముందు జాగ్రత్తగా రాత్రిపూట విగ్రహాల వద్ద నిర్వాహకులు లేదా వాలంటీర్లు తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. సాధారణంగా గణేశ్ విగ్రహాల నిమజ్జనం సమయంలో జరిగే లోటుపాట్ల గురించి, శాంతిభద్రతల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కూడా ఈ సమావేశంలో చర్చించారు. గణేశ్ విగ్రహాలను త్వరగా నిమజ్జనం చేసేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికపై చర్చించి, మండప నిర్వాహకులకు విగ్రహాలను నిమజ్జనానికి సాధ్యమైనంత త్వరగా బయలుదేరి, క్షేమంగా ఇంటికి చేరుకోవాలని సూచించాలని అధికారులకు తగిన సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ సమీక్షా సమావేశంలో ఎస్.ఎమ్.విజయ కుమార్ (డీసీపీ, వెస్ట్ జోన్), కె. అపూర్వ రావు (డీసీపీ, ఎస్.బి), బి.కె. రాహుల్ హెడ్గే (డీసీపీ, ట్రాఫిక్), ఇక్బాల్ సిద్ధిఖీ, అడిషినల్ డీసీపీ టాస్క్ ఫోర్స్, వెస్ట్ జోన్‌లోని అడిషినల్ డిసిపి,ఎసిపి అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులు పాల్గొన్నారు.

# ఐఆర్డిఎఐ ఉద్యోగిని ఈఓడబ్ల్యు పోలీసులు అరెస్టు






**సైబరాబాద్, క్రైమ్ బ్యూరో, సెప్టెంబర్ 01, (పీపుల్స్ న్యూస్ ) :** రూ. 5.30 కోట్ల నిధులను ఫోర్జరీ చేయడం, మోసం చేయడం , దుర్వినియోగం చేసినందుకు ఐఆర్డిఎఐ ఉద్యోగిని ఈఓడబ్ల్యు పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడు ఇన్‌వాయిస్‌లు, కార్యాలయ నోట్‌లు, కొటేషన్‌లను సృష్టించి నకిలీ చేసి, ఐఆర్డిఎఐ నిధులను తన వ్యక్తిగత లాభం కోసం అతని వ్యక్తిగత బ్యాంక్ ఖాతాకు , అతని కుటుంబ సభ్యుల బ్యాంక్ ఖాతాలకు మళ్లించి ఐఆర్డిఎఐ ని మోసం చేశాడు. నోట్ ఫైళ్లను ఉన్నత అధికారులు ఆమోదించినందున, అకౌంట్స్ డిపార్ట్‌మెంట్ వాటిని ప్రాసెస్ చేసింది, అవి ఐఆర్ఐఆర్ఆర్డిఎఐ యొక్క చట్టబద్ధమైన విక్రేతలకు చేయబడుతున్నాయని నమ్మింది. అందువలన, నిందితుడు ఐఆర్ఆర్డిఎఐ నిధులను మళ్లించాడు, దుర్వినియోగం చేశాడు మరియు %×=ణూ×%కి రూ. 5.30 కకోట్ల వరకు భారీ తప్పుడు నష్టాన్ని కలిగించాడు. సైబరాబాద్ పోలీసులు ప్రభుత్వ కార్యాలయాలు , కంపెనీలను నిధులను బదిలీ చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని , ఇన్‌వాయిస్‌ల చట్టబద్ధతను ధృవీకరించాలని కోరారు.

# చంద్రబాబు ది గ్రేట్ సీబీఎన్ కు దేశవ్యాప్తంగా వెల్లువెత్తుతున్న అభినందనలు



**అమరావతి:** ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు తొలిసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి నేటికి ముప్పై ఏళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా చంద్రబాబుకి దేశ వ్యాప్తంగా అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా, దేశవ్యాప్తంగా ప్రజలు, నేతలు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ ఆశయాలను తిరిగ్ని ష్టికి తెచ్చుకుని, రాష్ట్ర అభివృద్ధిని వేగవంతం చేసిన యుగం చంద్రబాబుతో ప్రారంభమైందని ఏపీ మంత్రి నారా లోకేష్ అన్నారు. పాలనను సాంకేతికతతో పునర్నిర్మించడం నుండి నదుల అనుసంధానం, పెట్టుబడులు, హైటెక్ సిటీ, జీనోమ్ వ్యాలీ, అమరావతి వరకు ఆయన నాయకత్వం ఒక అపూర్వ ప్రయాణమని లోకేష్ అన్నారు. 'ఈ శుభదినాన హృదయపూర్వక శుభాకాంక్షలు సార్, ఇంట్లో 'నాన్న' పనిలో 'బాస్' అని పిలిచే అదృష్టం నాకు కలిగింది'. అంటూ లోకేష్ తన ఎక్స్ ఖాతాలో తండ్రికి శుభాకాంక్షలు తెలియజేశారు. 1995 సెప్టెంబర్ 1న చంద్రబాబు ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా మొదటిసారి బాధ్యతలు స్వీకరించారు. 30 ఏళ్లుగా సంపద సృష్టి, సంస్కరణలు, దార్శనికత, అభివృద్ధి, ఆత్మవిశ్వాసం అనే పదాలకు నిర్వచనంగా నిలిచారు. తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచవ్యాప్తం చేసారు. అంటూ తెలుగుదేశం పార్టీ తన అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. ఇంకా ఎందరో చంద్రబాబు నాయుడికి సోషల్ మీడియా మాధ్యమం ద్వారా శుభాభినందనలు తెలుపుతున్నారు.తెలుగు నేల గర్వించే నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అంటూ కీర్తించారు ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణం రాజు. తెలుగు రాష్ట్రాల ప్రగతి కారకుడు, యువతకు భవిష్యత్తు చూపిన మార్గదర్శి అని ఆయన తన ఎక్స్ సందేశంలో పేర్కొన్నారు.

# మందు బాబులకు మరో గుడ్ న్యూస్ అర్ధరాత్రి నుంచి.



**అమరావతి సెప్టెంబర్ 01:** రాష్ట్రంలో నేటి నుంచి నూతన బార్ పాలసీ అమల్లోకి వచ్చింది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో ఉదయం 10.00 గంటల నుంచి అర్ధరాత్రి 12.00 గంటల వరకు బార్లు తెరచి ఉండనున్నాయి. ఈ విధానం సోమవారం నుంచి అంటే.. సెప్టెంబర్ 1వ తేదీ నుంచి అమల్లోకి రానుంది. దీంతో దేశంలోని అన్ని ముఖ్య నగరాలలో దాదాపుగా ఇదే విధానం అమలు అవుతోంది. దాంతో ఆ యా నగరాల జాబితాలో ఆంధ్రప్రదేశ్ సైతం చేరినట్లు అయింది.ఈ నూతన బార్ పాలసీ 2025 నుంచి 2028 వరకు అమలులో ఉండనుంది. అయితే గతంలో పాత పాలసీ ప్రకారం.. రాత్రి 11.00 గంటలకు బార్లను మూసి వేయాల్సి ఉండేది. కానీ నూతన విధానంతో ఒక గంట మేర బార్లను నిర్వహించుకోనే విధానాన్ని నిర్వాహకులకు ఈ పాలసీ ద్వారా ప్రభుత్వం కల్పించింది. ఈ మేరకు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ నిశాంత్ కుమార్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఏపీ ప్రభుత్వం తాజాగా తీసుకువచ్చిన ఈ ఉత్తర్వుల్లో భాగంగా 10 శాతం మద్యం షాపులను కల్లు గీత కులాలకు కేటాయించిన విషయం విదితమే.

# అసెంబ్లీలో చర్చకు సిద్ధమా వైసీపీ నేతలకు సీఎం చంద్రబాబు సవాల్



**అన్నమయ్య జిల్లా, బోయినపల్లి:** సీఎం చంద్రబాబు నాయుడు సోమవారం బోయినపల్లిలో పర్యటించారు. సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈ సారి అన్నమయ్య జిల్లాకు విచ్చేసారు. ప్రజలకు పింఛన్ల పంపిణీ అనంతరం ఆయన ప్రజావేదిక సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నా రాజకీయ జీవితంలో ఏనాడూ విశ్రాంతి తీసుకోలేదు. 30 ఏళ్లుగా ఒక మిషన్‌లా పనిచేస్తూనే ఉన్నా. పేదల జీవితాల్లో వెలుగు నింపాలన్నదే మా ప్రభుత్వ లక్ష్యం. మన ప్రభుత్వంలో జీతాలతో పాటు పెన్షన్లు కూడా సకాలంలో ఇస్తున్నాం. అభివృద్ధి జరగాలి.. ఆదాయం పెరగాలి. ఆర్థిక సంస్కరణలు అమలు చేస్తేనే మార్పులు వస్తాయి. రాయలసీమను రతనాలసీమగా మారుస్తానని అన్నారు. కొంతమందికి అధికారం ఇస్తే సొంత పనులకు వినియోగించుకున్నారని వైసీపీని ఉద్దేశిస్తూ మాట్లాడారు. సిద్ధం.. సిద్ధం.. అని ఎగిరెగిరిపడ్డారు కదా.. ఇప్పుడు అసెంబ్లీకి వచ్చి అభివృద్ధిపైనా, వివేకా హత్య, గులకరాయి డ్రామాపైనా చర్చకు మీరు సిద్ధమా అని వైసీపీకి సవాల్ విసిరారు. ఫేక్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తోంది.. సీఎంబోయినపల్లి ప్రజావేదిక సభలో సీఎం చంద్రబాబు వైసీపీ హయాంలో సంక్షేమ పథకాలు అమలు జరిగిన తీరును ఎండగట్టారు. గత ప్రభుత్వం అర్హులకు పెన్షన్ ఇవ్వకుండా.. వాళ్ల కార్యకర్తలకు ఇచ్చుకున్నారని విమర్శించారు. అన్ని సంక్షేమ పథకాలు వారి కార్యకర్తలు కావాలసిన వారికోసమే ఇచ్చుకున్నారు. గత ప్రభుత్వంలో జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి ఉండేది. సీఎంబోయినపల్లి ప్రజావేదిక సభలో సీఎం చంద్రబాబు వైసీపీ అధికారాన్ని అడ్డుపెట్టుకుని పేదలను దోచుకునేవారు. కానీ, టీడీపీ ఎప్పుడూ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసమే పనిచేసింది. రాష్ట్రంలో ఒక ఫేక్ పార్టీ కూటమి ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తోంది. పిల్లలకు బంగారు భవిష్యత్ అందించాలనేదే నా ఆశయం అని స్పష్టం చేశారు. చర్చలకు సిద్ధమా..?2024 ఎన్నికల్లో పవన్, బీజేపీతో కలిసి పోటీ చేశాం. కూటమికి ప్రజలు అద్భుత విజయం అందించారు. అప్పు చేసి పప్పు కూడు తింటే చిప్పే మిగులుతుంది. అప్పులు చేసిన ఏ కుటుంబం కూడా బాగుపడదు. ఆదాయం పెంచుకున్నప్పుడే జీవితాల్లో మార్పు సాధ్యం. సంపద సృష్టించి ఆదాయం పెంచి సంక్షేమం ఇస్తున్నా మని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. సిద్ధం.. సిద్ధం.. అని ఎగిరిపడిన వైసీపీ నేతలు అసెంబ్లీకి వచ్చి అభివృద్ధిపై చర్చించేందుకు సిద్ధమా అని ప్రశ్నించారు. పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికలపైనా.. వివేకా హత్య, కోడికత్తి డ్రామా, గులకరాయి నాటకాలపై చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు.

## ఇక ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాల్సిన పనిలేదు




**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజలకు మరో సేవను అందుబాటులోకి తీసుకొచ్చింది. ప్రజలు పన్నులు చెల్లింపులు.. ఈ డబ్బులన్నీ పారదర్శకంగా ఉండాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. అందుకే స్వర్ణ పంచాయతీ యాప్ తీసుకొచ్చింది. ఈ యాప్ ద్వారా అక్రమాలకు అడ్డుకట్ట వేయొచ్చంటున్నారు. ఈ నెల నుంచి రాష్ట్రంలో పూర్తిగా స్వర్ణ పంచాయతీ సాఫ్ట్‌వేర్ ద్వారానే ఆర్థిక కార్యకలాపాలు జరుగుతాయి. గతంలో పన్నుల చెల్లింపులు సరిగా లేకపోవడం, లెక్కలు సక్రమంగా లేకపోవడంతో అక్రమాలు జరిగేవి. అందుకే ఏపీ ప్రభుత్వం "స్వర్ణ పంచాయతీ" విధానాన్ని తీసుకువచ్చింది. పన్నుల వసూళ్లు, ఖర్చుల్లో పారదర్శక కోసం తీసుకొచ్చారు. రాష్ట్రంలో దాదాపు 13,344 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. గతంలో ఇళ్ల పన్నులు, నీటి పన్నులు సరిగా వసూలు చేసేవారు కాదు. ప్రజలు కట్టిన పన్నులకు సరైన రికార్డులు ఉండేవి కావు. దీనివల్ల చాలా అవినీతి జరిగేది.. ఇప్పుడు ఈ విధానం ద్వారా జమాఖర్చుల్లో తప్పులు జరగకుండా, నిధుల దోపిడీ జరగకుండా అడ్డుకోవచ్చు అంటున్నారు. స్వర్ణ పంచాయతీ యాప్ ద్వారా ప్రజలు పన్నులు డిజిటల్‌గా చెల్లించవచ్చు. నగదు అవసరం లేదు.. డబ్బులు నేరుగా పంచాయతీ ఖాతాలో జమ అవుతుంది. ఈ డబ్బును గ్రామంలో అభివృద్ధి పనులకు ఉపయోగించొచ్చు. ఎంత ఖర్చు చేశారో కూడా నమోదు చేస్తారు. దీనివల్ల పంచాయతీలకు వచ్చే డబ్బు, ఖర్చుల వివరాలు పారదర్శకంగా ఉంటాయి. ప్రజలు ఇంటి నుంచే పన్నులు చెల్లించవచ్చు. ఈ టెక్నాలజీతో పంచాయతీల ఆదాయం పెరిగిందంటున్నారు.ఎందుకయ్యా అంత భయపడుతున్నావ్.. చంద్రబాబు మాటలకు కలెక్టర్ షాక్పంచాయతీలకు వచ్చే ఆ డబ్బును గ్రామంలోని రోడ్లు, నీటి సరఫరా, విద్యుత్ వంటి అభివృద్ధి పనులకు ఉపయోగిస్తుంది. ఏ పనికి ఎంత ఖర్చు చేశారో యాప్‌లో నమోదు చేస్తారు. దీనివల్ల ప్రజలకు అన్నీ తెలుస్తాయి. ప్రజలు తమ ఇంటి పన్ను ఎంత చెల్లించాలి? బకాయిలు ఉన్నాయా? తాము కట్టిన పన్ను ప్రభుత్వ ఖాతాకు చేరిందా లేదా? అనే విషయాలను స్వర్ణ పంచాయతీ యాప్‌లో చూడవచ్చు. స్వర్ణ పంచాయతీ పోర్టల్ మరియు యాప్ పనితీరును పరిశీలించారు. ఈ యాప్ వల్ల పంచాయతీలకు, ప్రజలకు ఇద్దరికీ లాభం అంటున్నారు.

# వైఖరి మార్చుకో వైఎస్ జగన్: ఎమ్మెల్యే యార్లగడ్డ



**గన్నవరం, సెప్టెంబర్ 01:** వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై టీడీపీ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ మరోసారి నిప్పులు చెరిగారు. సోమవారం గన్నవరంలో స్థానిక ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ విలేకర్లతో మాట్లాడుతూ.. నీ వైఖరి మార్చుకోవాలంటూ వైఎస్ జగన్‌కు సూచించారు. అసెంబ్లీకి రాని మాజీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ చరిత్రలో మిగిలిపోతారని ఆయన సందేహం వ్యక్తం చేశారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా క్రమం తప్పకుండా అసెంబ్లీ సమావేశాలకు టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు హాజరయ్యారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అలాంటి చంద్రబాబు నాయుడిని చూసి తన వైఖరి మార్చుకోవాలంటూ మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి టీడీపీ నేత యార్లగడ్డ వెంకట్రావ్ హితవు పలికారు. సెప్టెంబర్ 01తో తొలిసారిగా ముఖ్యమంత్రి పదవిని స్వీకరించి.. 30 ఏళ్లు పూర్తయిన సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడుకు ఎమ్మెల్యే యార్లగడ్డ శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రిగా 15 సంవత్సరాలు.. ప్రతిపక్షంలో సైతం15 ఏళ్ల పాటు క్రమం తప్పకుండా ఆయన అసెంబ్లీకి హాజరయ్యారని ఈ సందర్భంగా వివరించారు. ఎన్నో అవమానాలను సైతం భరిస్తూ.. ప్రజా సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించి.. ప్రజల పక్షాన నిలబడ్డారంటూ సీఎం చంద్రబాబు నాయుడును ప్రశంసలతో ముంచెత్తారు. అధికారంలో ఉన్నప్పుడు అహంకారంతో ప్రజల ను తీవ్ర ఇబ్బందులకు గురి చేసిన జగన్మోహన్ రెడ్డి వై నాట్ 175 అంటు మితిమీరిన ఆత్మవిశ్వాసంతో ప్రగల్భాలు పలకారని ఎద్దేవా చేశారు. దీంతో ఆయన పాలనతో విసుగెత్తిన ప్రజలు 11 సీట్లకే ఆ పార్టీని పరిమితం చేశారని వ్యంగ్యంగా అన్నారు. వైసీపీ నుంచి 11 మంది ఎమ్మెల్యేలను ప్రజలు గెలిపిస్తే వారంతా అసెంబ్లీకి రాకుండా ప్రజలను మోసం చేస్తున్నారంటూ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ మండిపడ్డారు. సెప్టెంబర్ 18వ తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాల ప్రారంభంకానున్నాయని చెప్పారు. ఈ సమావేశాలకు వైఎస్ జగన్మోహన్ రెడ్డితోపాటు ఆయన పార్టీకి చెందిన ఎమ్మెల్యేలంతా హాజరు కావాలని టీడీపీ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ ఆకాంక్షించారు. అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలను ప్రస్తావించాలంటూ వైసీపీ ఎమ్మెల్యేలకు ఈ సందర్భంగా ఆయన సూచించారు.

## ఏపీలో ఆ వాహనాలు ప్రభుత్వానికి పన్ను కట్టక్కర్లేదు



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ మోటార్ వెహికల్ టాక్సేషన్ చట్టం-1963 కింద మోటారు వాహనాల పన్నుపై సుప్రీంకోర్టు ఓ కీలకమైన తీర్పును ఇచ్చింది. పబ్లిక్ ప్లేసెస్ (ప్రభుత్వ మౌలిక సదుపాయాలైన రహదారులు, జాతీయ రహదారులు)లో వాహనం నడపకుండా, ప్రైవేట్ స్థలాలకే పరిమితమైతే పన్ను కట్టాల్సిన అవసరం లేదని కోర్టు తెలిపింది. రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ ) కు రవాణా సేవలు అందిస్తున్న ఒక సంస్థ కేసులో ఈ తీర్పు వెలువడింది.తాము స్థలంలోనే వాహనాలను నడుపుతున్నామని.. కాబట్టి పన్ను మినహాయింపు ఇవ్వాలని ఆ సంస్థ కోరింది. ఈ కేసు ముందు ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు చేరగా.. పబ్లిక్ ప్లేసులలో వాహనాలు నడపడం లేదని సంస్థ చెప్పిన వాదనలతో కోర్టు ఏకీభవించింది. ఈ మేరకు సంస్థ కట్టిన రూ. 22,71,700 పన్నును తిరిగి ఇవ్వాలని ఆదేశించింది.. దీంతో అధికారులు సుప్రీంకోర్టుకు వెళ్లారు. సుప్రీంకోర్టు కూడా హైకోర్టు తీర్పుతో ఏకీభవించింది. ప్రభుత్వ స్థలాల్లో వాహనం నడపకపోతే పన్ను వేయడం సరికాదని తెలిపింది. రోడ్లు, జాతీయ రహదారులు వంటి వాటిని ఉపయోగిస్తేనే పన్ను చెల్లించాలని జస్టిస్ మనోజ్ మిశ్ర, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌ల ధర్మాసనం తీర్పు చెప్పింది.'వాహనాన్ని ప్రభుత్వ స్థలాల్లో నడపకపోతే.. ఆ కాలానికి సదరు వాహన యజమానిపై మోటారు వాహనాల పన్ను భారం మోపడం సరికాదు' అని కోర్టు వ్యాఖ్యానించింది. ఆంధ్రప్రదేశ్ మోటార్ వెహికల్ టాక్సేషన్ చట్టం 1963లోని నిబంధన 3 ప్రకారం, పబ్లిక్ ప్లేసెస్ అనే పదాన్ని చట్టంలో ఎందుకు చేర్చారో కూడా ధర్మాసనం వివరించింది. ఈ మేరకు రోడ్లు, జాతీయ రహదారులు వంటి వాటిని ఉపయోగించినప్పుడే పన్ను చెల్లించాలని కోర్టు స్పష్టం చేసింది. ప్రైవేట్ స్థలాల్లో మాత్రమే నడిపితే పన్ను కట్టాల్సిన అవసరం లేదని తేల్చి చెప్పింది. ఈ తీర్పు ఏపీలో చర్చనీయాంశంగా మారింది.. ఇకపై రాష్ట్రంలో రోడ్లు, జాతీయ రహదారులు వంటి చోట్ల వాహనాలు నడిపితేనే పన్ను చెల్లించాలని పరోక్షంగా సుప్రీం కోర్టు తీర్పు ద్వారా క్లారిటీ వచ్చిందని చెప్పాలి

# ఏపీలో తొలి ఐబీఎం క్వాంటం కంప్యూటర్‌కు గ్రీన్ సిగ్నల్.. ఉత్తర్వులు జారీ





**అమరావతి, సెప్టెంబర్1,:** అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ (ఏక్యూసీసీ)లో ఐబీఎం క్వాంటం కంప్యూటర్ ఏర్పాటుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటుపై ఇప్పటికే 50 ఎకరాలు కేటాయించింది సీఆర్డీఏ. ప్రభుత్వ సంస్థగా అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ (ఏక్యూసీసీ) ఏర్పాటు చేసింది.వివిధ రంగాల్లో పరిశోధనలు, యూనివర్సిటీలు, స్టార్టప్‌లు, పరిశ్రమలు వినియోగించుకునేందుకు వీలుగా క్వాంటం వ్యాలీ సేవలు ఉండనున్నాయి. 2 వేల చదరపు అడుగుల్లో 133 క్యూబిట్, 5కే గేట్స్ క్వాంటం కంప్యూటర్‌ను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది ఐబీఎం సంస్థ. భద్రమైన నెట్‌వర్కింగ్, అధునాతన కూలింగ్ వ్యవస్థ, నిరంతర విద్యుత్ సరఫరాను క్వాంటం వ్యాలీకి అందించనుంది ఏపీ ప్రభుత్వం.చదరపు అడుగుకు రూ.30కే అద్దె చెల్లించే ప్రాతిపదికన రాయితీపై ఐబీఎం సంస్థకు కేటాయిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. భద్రమైన నెట్‌వర్కింగ్, అధునాతన కూలింగ్ వ్యాలీకి అందించనుంది ఏపీ ప్రభుత్వం.దీనికి బదులుగా నాలుగేళ్ల పాటు ఏడాదికి 365 గంటల ఫ్రీ కంప్యూటింగ్ టైమ్‌ను ప్రభుత్వానికి కేటాయించనుంది ఐబీఎం సంస్థ. ప్రభుత్వ సంస్థలు, విద్య పరమైన అంశాలకుగానూ ఈ కంప్యూటింగ్ టైమ్‌ను కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. విట్ యూనివర్సిటీ క్యాంపస్‌లో రూ.6 కోట్ల వ్యయంతో మరో చిన్న క్వాంటం కంప్యూటర్‌ను ఏర్పాటు చేయనుంది బెంగుళూరుకు చెందిన స్టార్టప్ సంస్థ క్యూపై ఏఐ. ఈ మేరకు ఐటీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్ ఉత్తర్వులు జారీ చేశారు.

# రాహుల్ గాంధీ అబద్దాలు సృష్టిస్తున్నారు పీవీఎన్ మాధవ్ ఫైర్



**రాజమండ్రి, సెప్టెంబర్1, :** బీహార్ ఎన్నికల నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ (తల్లి పట్ల నీచంగా ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ) మాట్లాడారని బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ వ్యాఖ్యలను సమాజం కచ్చితంగా తిప్పి కొడుతుందని హెచ్చరించారు. ఈ విషయంలో రాహుల్ గాంధీ వెంటనే క్షమాపణ చెప్పాలని దేశవ్యాప్తంగా డిమాండ్ వినిపిస్తోందని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ఆందోళన చెంది ప్రతిరోజూ అబద్దాలు సృష్టిస్తున్నారని ధ్వజమెత్తారు పీవీఎన్ మాధవ్.ఓటు చోరీ అనే అంశాన్ని తెరపైకి తీసుకొచ్చిన రాహుల్ గాంధీ.. ఏ విషయాన్ని బయట పెట్టలేకపోయారని విమర్శించారు. సోమవారం) రాజమండ్రిలో పీవీఎన్ మాధవ్ పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడారు. బీజేపీ ఏపీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత సారథ్యం పేరుతో రాష్ట్రవ్యాప్తంగా 19 జిల్లాల్లో పర్యటించానని తెలిపారు. (సోమవారం) తూర్పుగోదావరి జిల్లాకు చేరుకున్నానని చెప్పుకొచ్చారు. అత్యంత ప్రాశస్త్యం, తెలుగు భాషకు పుట్టినిల్లు, కందుకూరి వీరేశలింగం లాంటి వ్యక్తులు నడయా డిన నేల రాజమహేంద్రవరానికి రావడం తన అదృష్టంగా భావిస్తున్నానని ఉద్ఘాటించారు పీవీఎన్ మాధవ్.సాహిత్య స్వాతంత్ర్య సమరయో ధులను గుర్తు చేసుకుంటూ అనేక చోట్ల సారథ్యం కార్యక్రమం చేపడుతున్నామని వివరించారు. రాజమండ్రి పుష్కరాలకు టూరిజం పరంగా ఇప్పటికే కేంద్రమంత్రి గజేంద్ర షెకావత్, సీఎం చంద్రబాబు టూరిజం ఆధ్వర్యంలో ఢిల్లీలో కూడా సమావేశం నిర్వహించారని గుర్తుచేశారు. కుంభమేళా తరహాలోనే రాజమండ్రి పుష్కరాలకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారని చెప్పుకొచ్చారు. రాజమండ్రి పుష్కరాలకు కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున సహకారం అందిస్తోందని వెల్లడించారు. రాజమండ్రి హేవ్ లాక్ బ్రిడ్జి పర్యాటక అభివృద్ధికి రూ. 147 కోట్లు మంజూరయ్యాయని పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు.

# వైజాగ్‌లో విషాదం



**విశాఖపట్నం :** స్టీల్‌ప్లాంట్ పోలీస్ స్టేషన్ సమీపంలో విషాదం నెలకొంది. వసుధ ఫార్మా కంపెనీ డైరెక్టర్ మంతెన వెంకట సూర్య నాగవరప్రసాద్ ఆత్మహత్య చేసుకున్నారు. పురుగుల మందు తాగి ఆయన ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులు నిర్ధారించారు. వివరాల్లోకి వెళ్తే.. ప్రగతి మైదానంలో సోమవారం ఉదయం మృతదేహం స్థానికుల్లో కలకలం రేపింది. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలిని పరిశీలించారు. మృతుడు వసుధ ఫార్మా కంపెనీ డైరెక్టర్ నాగవరప్రసాద్‌గా గుర్తించారు. మృతదేహం పక్కనే పురుగుల మందు డబ్బాను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీంతో ఆయన పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుని ఉంటాడని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

# అమెరికాకు మా సేవల్లో అంతరాయం లేదు: గరుడ వేగ




**అమెరికా:** అంతర్జాతీయ లాజిస్టిక్స్, క్రాస్–బోర్డర్ షిప్పింగ్ సంస్థ గరుడవేగ సర్వీసులు అమెరికాకు యధాతథంగా కొనసాగుతున్నాయని పేర్కొంది. ఆగస్టు 29న డి మినిమిస్ రూల్ రద్దు చేసిన తరువాత సవరించిన అమెరికా కస్టమ్స్ మార్గదర్శకాలను అనుసరిస్తూ యూఎస్ఏకు తన షిప్పింగ్ సేవలను కొనసాగిస్తున్నట్లు ప్రకటించింది తమ సంస్థ కార్యకలాపాలు అమెరికా కస్టమ్స్ నిబంధనలకు పూర్తిగా అనుగుణంగా ఉండటమే కాకుండా, ప్రతి పార్సిల్‌ను కొత్త విధానాలకు అనుగుణంగానే డెలివరీ చేయనున్నట్టు సంస్థ ప్రతినిధులు తెలిపారు. కస్టమర్లు తమ కుటుంబ సభ్యులు, స్నేహితుల కోసం అమెరికాకి పార్సిల్‌లు పంపేటప్పుడు సవరించిన మార్గదర్శకాలను జాగ్రత్తగా పాటించాలని సూచించారు.'అమెరికాకి మా సేవల్లో ఎలాంటి అంతరాయం లేదు. కొత్త నిబంధనలు కొన్ని అదనపు అవసరాలను తీసుకువచ్చినా, గరుడవేగ వాటిని పూర్తిగా అనుసరిస్తోంది. కస్టమర్లకు సహాయం అందించేందుకు మా సిబ్బంది, బ్రాంచ్ కార్యాలయాలు సిద్ధంగా ఉన్నాయి. షిప్మెంట్ల ప్రాసెసింగ్ సాఫీగా సాగేందుకు మేము పూర్తి స్థాయి మార్గనిర్దేశం చేస్తాము%–%ని గరుడ వేగ సంస్థ ప్రకటించింది. ఏవైనా సందేహాలు, వివరణల కోసం సమీపంలోని బ్రాంచ్ లేదా సిబ్బందిని సంప్రదించవచ్చని సూచించింది.

# క్లెయిమ్స్ దాఖలుకు గడువు పొడిగించేది లేదన్న సుప్రీం



**న్యూఢిల్లీ:** బిహార్‌లో ఎన్నికల జాబితా స్పెషల్ సమ్మరీ రివిజన్ కింద క్లెయిమ్స్, అభ్యంతరాల సమర్పణకు ఈసీఐ విధించిన సెప్టెంబర్ 1వ తేదీ గడువును పొడిగించేందుకు సుప్రీంకోర్టు సోమవారం నాడు నిరాకరించింది. ఈ ప్రక్రియకు రాజకీయ పార్టీలు చురుకుగా సహకరించాలని ఆదేశించింది. సెప్టెంబర్ 1వ తేదీ తరువాత కూడా అభ్యంతరాలు ఏవైనా ఉంటే సమర్పించవచ్చని, అర్హమైన దరఖాస్తులు ఉంటే ఎన్నికల జాబితా ఫైనలేజ్ చేసేంతవరకూ పరిశీలించగలమని విచారణ సందర్భంగా కోర్టుకు ఈసీఐ తెలిపింది. అలాంటి క్లెయిమ్స్‌ను నామినేషన్ల దాఖలుకు చివరి రోజు వరకూ పరిశీలించగలమని, అర్హమైన వారి పేర్లను ఓటర్ల జాబితాలో చేర్చగలమని పేర్కొంది. అయితే కమిషన్ సబ్మిషన్‌పై కోర్టు స్పందిస్తూ, గడువు పొడిగించడం వల్ల ఇది 'ముగింపులేని ప్రక్రియ'గా మారే అవకాశం ఉందని, నిబంధనల ప్రకారం నిర్దేశించిన మొత్తం షెడ్యూల్ పట్టాలు తప్పే ప్రమాదం ఉందని పేర్కొంది. కాగా, డాక్యుమెంట్లు అసంపూర్తిగా ఉన్న వారికి ఏడు రోజుల్లోగా నోటీసులు పంపుతామని కోర్టుకు ఈసీ తెలిపింది. ఇంతవరకూ ముసాయిదా ఎన్నికల జాబితాలోని 99.5 శాతం ఓటర్లు ఎలిజిబిలిటీ డాక్యుమెంట్లు సమర్పించినట్టు వివరించింది. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగాంగా క్లెయిమ్స్, అభ్యంతరాలను తెలియజేసేందుకు గడువును పొడిగించాలని ఆర్జేడీ, ఏఐఎంఐఎం దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టు తాజాగా విచారణ జరిపింది.

## ఓట్ల చోరీపై హైడ్రోజన్ బాంబు లాంటి సమాచారం- దేశానికి మోదీ మొహాన్ని చూపించలేరు: రాహుల్ గాంధీ



ఓట్ల చోరీకి సంబంధించి త్వరలోనే హైడ్రోజన్ బాంబు లాంటి సమాచారాన్ని తమ పార్టీ విడుదల చేయబోతోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ వెల్లడించారు. ఆ సమాచారాన్ని తాము విడుదల చేశాక ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇక తన మొహాన్ని దేశానికి చూపించలేరన్నారు. హైడ్రోజన్ బాంబు అనేది ఆటమ్ బాంబు కంటే పెద్దదని, దాన్ని ఎదుర్కొనేందుకు బీజేపీ నేతలు సిద్ధంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. ఓట్ల చోరీతో ముడిపడిన వాస్తవాలను దేశ ప్రజలు తెలుసుకోబోతున్నారని రాహుల్ గాంధీ చెప్పారు. సోమవారం బిహార్‌లోని పాట్నాలో జరిగిన 'ఓటర్ అధికార్ యాత్ర' ముగింపు సమావేశంలో ఆయన ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు.

# షరతులు అతిక్రమిస్తున్నారు జారంగే దీక్షపై హైకోర్టు ఆగ్రహం



**ముంబై:** మరాఠా కోటా ఉద్యమకారుడు మనోజ్ జారంగేనిరాహార దీక్ష నాలుగో రోజుకు చేరుకుంది. ఓబీసీ కేటగిరిలో మరాఠాలకు రిజర్వేషన్ ఇవ్వాలంటూ ముంబై ఆజాద్ మైదాన్‌లో గత శుక్రవారం నుంచి ఆయన నిరాహార దీక్ష చేస్తున్నారు. దీంతో జనజీవనానికి ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ క్రమంలో మనోజ్ జారంగేపై ముంబై హైకోర్టు సోమవారంనాడు మండిపడింది. జారంగే సారథ్యంలోని నిరసనలు శాంతియుతంగా లేవని, ఏ షరతుల మీద దీక్షకు అనుమతించామో వాటిని ఉల్లంఘిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసింది.సిటీ మొత్తం స్తంభించిపోతోందని, దక్షిణ ముంబైలోని కీలక ప్రాంతాలు నిరసనకారులతో నిండిపోతున్నాయని కోర్టు పేర్కొంది. కోటా నిరసలకు వ్యతిరేకంగా ఆర్మీ ఫౌండేషన్ దాఖలు చేసిన పిటిషన్‌పై న్యాయమూర్తులు రవీంద్ర ఘుగే, గౌతమ్ అంఖాడ్‌లతో కూడిన స్పెషల్ బెంచ్ ప్రత్యేక విచారణ జరిపింది.మరాఠాలను కుంబీలుగా గుర్తించి ఓబీసీల్లో చేర్చాలని, అప్పుడు ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యా సంస్థల్లో మరాఠాలకు రిజర్వేషన్లు వస్తాయని జారంగే డిమాండ్‌గా ఉంది. తన డిమాండ్ రాజ్యాంగబద్ధమైనదని, కుంబీలు, మరాఠాలు ఒకే సామాజిక వర్గంగా ప్రభుత్వ రికార్డులు కూడా చెబుతున్నాయని ఆయన అంటున్నారు. ప్రభుత్వం తన డిమాండ్లు అంగీకరించకుంటే మంచినీళ్లు కూడా తాగడం మానేస్తానని తాజాగా ఆయన హెచ్చరించారు. మరాఠాలకు రిజర్వేషన్లు సాధించేంత వరకూ ముంబై విడిచిపెట్టే ప్రసక్తే లేదని ప్రకటించారు.

# గేమింగ్ కంపెనీలతో ఐటీ మంత్రితో కీలక చర్చ



**న్యూఢిల్లీ:**దేశంలో వేగంగా పెరుగుతున్న ఆన్‌లైన్ గేమింగ్ రంగానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఈ గేమింగ్ రంగాన్ని నియంత్రణలో ఉంచుతూ, ప్రజలకు నష్టాలు కలగకుండా చూసే దిశగా చర్యలు తీసుకుంటోంది. ఈ నేపథ్యంలో కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ సోమవారం ఆన్‌లైన్ గేమింగ్ రంగ ప్రతినిధులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఈ–స్పోర్ట్స్ (ఇంటర్నెట్ ద్వారా ఆడే పోటీ గేమ్స్), మరియు స్నేహితులతో ఆడే సామాజిక గేమ్స్ (సోషల్ గేమ్స్) అభివృద్ధి గురించి ముఖ్యంగా చర్చించారు.ఇటీవల ఆన్‌లైన్ గేమ్స్ విపరీతంగా పాపులర్ అవుతున్నాయి. కొందరు వీటిలో డబ్బు పెట్టి ఆడుతూ నష్టపోతున్నారు. ఇతర మోసాలు కూడా జరుగుతున్నాయి. దీంతో ప్రభుత్వం ఈ రంగాన్ని నియంత్రించాలనే ఉద్దేశంతో ముందడుగు వేసింది. ఈ సమావేశంలో మూడు ప్రధాన విషయాలపై చర్చ జరిగినట్లు సమాచారం. ఆన్‌లైన్ గేమింగ్‌ను ఎలా సురక్షితంగా ఉంచాలి?, డబ్బు పెట్టి ఆడే వినియోగదారుల డబ్బు ఎలా కాపాడాలి?, గేమింగ్ కంపెనీలు భారతదేశ చట్టాలను ఎలా పాటిస్తున్నాయో సమీక్షించాలి? అనే అంశాలపై ప్రధానంగా చర్చ జరిగినట్లు తెలుస్తోంది.ఈ రంగం అభివృద్ధి చెందాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యం. కానీ అదే సమయంలో ప్రజలకు నష్టం రాకూడదని ప్రభుత్వం స్పష్టం చేసింది. వినియోగదారులు పెట్టిన డబ్బు ఎలాంటి మోసాలకు గురికాకుండా ఉండేలా గేమింగ్ కంపెనీలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కేంద్ర మంత్రి సూచించారు. ఇప్పటికే కొన్ని కంపెనీలు కొత్త చట్టాలకు అనుగుణంగా మార్పులు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. చట్టాలను గౌరవిస్తూ, నిబంధనలు పాటిస్తూ, ప్రజల డబ్బును కాపాడుతూ వ్యవహరించడమే ఈ రంగానికి భవిష్యత్తులో బలమని అధికారులు భావిస్తున్నారు.ఆన్‌లైన్ గేమింగ్ రంగం ఇప్పుడు దేశవ్యాప్తంగా లక్షలాది మంది యువతకు ఉపాధిని, ఆదాయాన్ని కలిగిస్తోంది. కాబట్టి దీనిని సరైన మార్గంలో తీసుకెళ్లడం ద్వారా యువతకు మంచి అవకాశాలు అందించవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఆటలు ఆడడమే కాదు, వాటిని రూపొందించే టెక్నాలజీ రంగంలో కూడా ఎన్నో ఉద్యోగాలు వస్తున్నాయి.

# దాబా ఓనర్ బైక్‌ను తీసుకెళ్లిపోయిన రాహుల్



**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రస్తుతం బిహార్?లో ఓటర్ అధికార్ యాత్ర చేపడుతున్నారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు కొన్ని రోజుల ముందే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను ఎన్నికల సంఘం చేపట్టడం తీవ్ర చర్చనీయాంశమైంది. ఇందులో అవకతవకలు చోటుచేసుకున్నాయని ఆరోపిస్తూ రాహుల్ యాత్రను ప్రారంభించారు.ఇప్పుడు రాహుల్ యాత్రలో జరిగిన ఘటన రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. ఇటీవల దర్భంగా జిల్లాలో రాహుల్ పర్యటించగా, స్థానికంగా ఉన్న ఓ దాబా ఆపరేటర్ బైక్?ను సెక్యూరిటీ సిబ్బంది తీసుకెళ్లిపోయారని ఆరోపణ వెలుగులోకి వచ్చింది. దీంతో అది రాజకీయ వర్గాల్లో సంచలనం సృష్టించడమే కాకుండా, భద్రతా వ్యవస్థపై తీవ్రమైన ప్రశ్నలను కూడా లేవనెత్తింది.అసలేం జరిగిందంటే?శుభం సౌరభ్ అనే యువకుడు –27లోని చక్కా ప్రాంతంలో మా దుర్గ దాబాను నడుపుతున్నాడు. అయితే ఓటర్ అధికార్ యాత్ర వేళ, రాహుల్ గాంధీ భద్రత కోసం నియమితులైన భద్రతా సిబ్బంది తన దాబా వద్దకు వచ్చారని శుభం తెలిపాడు. దాబాలో టీ తాగారని చెప్పాడు. ఆ తర్వాత తన పల్సర్ 220 బైక్ అడిగారని సౌరభ్ ఆరోపించాడు.తాను మొదట ఇవ్వడానికి నిరాకరించాడని, ఆ తర్వాత ఒత్తిడి తెచ్చారని శుభం తెలిపాడు. చివరికి బైక్‌ను బలవంతంగా తీసుకెళ్లారని ఆరోపించాడు. తన మామ అనిల్ రాయ్ పేరు మీద బైక్ రిజిస్టర్ అయిందని పేర్కొన్నాడు. అయితే తన వాహనంతో పాటు మరో ఆరుగురు వ్యక్తుల బైక్‌లను కూడా భద్రతా సిబ్బంది తీసుకెళ్లారని, వాటిలో ఆరు బైక్‌లు రోడ్డు పక్కన కనిపించాయని చెప్పాడు."నేను 27 చక్కా సమీపంలోని నా దాబాలో ఉన్నా. అక్కడ సెక్యూరిటీ గార్డులు టీ తాగి, ఆపై బైక్ కోసం అడిగారు. మొదట నిరాకరించినప్పటికీ, నాపై ఒత్తిడి తెచ్చి బైక్‌ను తీసుకున్నారు. నా వాహనంతోపాటు మరో ఆరు బైక్‌లను కూడా తీసుకెళ్లారు. వాటిలో ఆరు రోడ్డు పక్కన కనిపించాయి, కానీ నా బైక్ ఎక్కడా కనిపించలేదు"–శుభం సౌరభ్, దాబా యజమానిఅయితే రాహుల్? యాత్రకు సంబంధించిన భద్రతా సిబ్బంది కాల్ రికార్డింగ్‌లు కూడా తన వద్ద ఉన్నాయని శుభం చెప్పాడు. బైక్ కోసం శుభంతోపాటు అతడి కుటుంబసభ్యులు ముజఫర్‌పూర్, సీతామర్హి, మోతీహారి, ఢాకా వంటి వంటి జిల్లాల్లో వెతికారు. కానీ వాహనం ఎక్కడా దొరకలేదని, ఇప్పటివరకు 15 నుంచి 20 వేల రూపాయలు ఖర్చు చేశామని తెలిపాడు రాహుల్ ఓటర్ అధికార్ యాత్రపోలీసులకు ఫిర్యాదుకాగా, బైక్? విషయంలో స్థానిక, పోలీసులకు ఫిర్యాదు చేశానని శుభం పేర్కొన్నాడు, కానీ ఇప్పటివరకు ఎటువంటి చర్య తీసుకోలేదని ఆరోపించాచు. మొత్తం సంఘటనకు సంబంధించిన కొంతమంది భద్రతా సిబ్బంది కాల్ రికార్డింగ్‌లు తన వద్ద ఉన్నాయని, దీని కారణంగా ఆ విషయం మరింత తీవ్రంగా మారిందని చెప్పాడు. కాంగ్రెస్ నాయకుడు మదన్ మోహన్ ఝా నంబర్‌ను ఒక సెక్యూరిటీ గార్డు తనకు ఇచ్చాడని, ఆయనను సంప్రదించానని పేర్కొన్నాడు. ఆయన దర్భంగాకు వచ్చినప్పుడు మాట్లాడుతానని హామీ ఇచ్చారని చెప్పాడు.

# సెప్టెంబర్ 1 తర్వాత కూడా అభ్యంతరాలు స్వీకరిస్తాం : ఈసీ





**బిహార్ :** బిహార్‌లో చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ ఓటర్ జాబితాపై అభ్యంతరాలు, మార్పులు చేర్పుల దరఖాస్తులను సెప్టెంబర్ 1 తేదీ తర్వాత కూడా తీసుకుంటామని ఈసీ వెల్లడించింది. అయితే వాటిని ఓటర్ జాబితా ఖరారైన తర్వాతే పరిగణనలోకి తీసుకుంటామని సుప్రీంకోర్టుకు తెలిపింది. అభ్యంతరాలకు గడువును పొడిగించడం వల్ల ఓటర్ తుది జాబితా రూపకల్పనపై ప్రభావం చూపుతుందని పేర్కొంది. ఓటర్ జాబితా ముసాయిదాపై అభ్యంతరాలను స్వీకరించేందుకు సెప్టెంబర్ ఒకటి వరకు ఉన్న డెడ్‌లైన్‌ను పొడిగించాలంటూ దాఖలైన పిటిషన్లను విచారిస్తూ ఈ వ్యాఖ్యలు చేసింది. అయితే, సెప్టెంబర్ 30 తర్వాత కూడా ఫిర్యాదులు, అభ్యంతరాలను స్వీకరిస్తామని, నామినేషన్ల దాఖలు చివరి తేదీ వరకు సవరణలు కొనసాగుతాయని సుప్రీంకు ఎన్నికల సంఘం తెలిపింది. ఇప్పటివరకూపై అభ్యంతరం తెలుపుతూ ఆర్జేడీ 10 దరఖాస్తులు మాత్రమే సమర్పించిందని సుప్రీంకోర్టుకు ఈసీ వివరించింది. బిహార్ లీగల్ సర్వీస్ అథారిటీకి ఆదేశాలు ఎన్నికల సంఘం, రాజకీయ పార్టీల మధ్య విభేదాలు దురదృష్టకరమని జస్టిస్ సూర్యకాంత్ జస్టిస్ జ్యోమలా బాగ్చితో కూడిన ద్విసభ్య ధర్మాసన ం వ్యాఖ్యానించింది. ను విశ్వాసానికి సంబంధించిన సమస్యగా అభివర్ణించింది. దీనిపై వస్తున్న వాదనలు, అభ్యంతరాలను ఓటర్లు, రాజకీయ పార్టీలు నివృత్తి చేసుకునేందుకు పారాలీగల్ వాలంటీర్లను నియమించాలని బిహార్ లీగల్ సర్వీస్ అథారిటీని ఆదేశించింది. దీనిపై రహస్య నివేదికలను జిల్లా జడ్జీలకు సమర్పించాలని పారాలీగల్ వాలంటీర్లకు ధర్మాసనం ఆదేశాలు జారీచేసింది. వాటిని ఈనెల 8న పరిశీలిస్తామని తెలిపిందిసెప్టెంబర్ 1 వరకు డెడ్ లైన్ా ఎట్టిన ఈసీ బిహార్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ముసాయిదా జాబితాను ఆగస్టు 1న ఎన్నికల సంఘం విడుదల చేసింది. దీనిని ప్రధాన రాజకీయ పార్టీలకు అందించడంతో పాటు ఆన్‌లైన్‌లో కూడా అందుబాటులో పెట్టింది. ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే సెప్టెంబర్ 1లోగా తెలియజేయాలని పేర్కొంది.'89 లక్షల ఫిర్యాదులను ఈసీ తిరస్కరించింది'మరోవైపు బిహార్‌లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. అవకతవకలపై తమ పార్టీకి చెందిన బూత్ స్థాయి ఏజెంట్లు ఎన్నికల సంఘానికి 89 లక్షల ఫిర్యాదులు సమర్పించారని సీనియర్ నాయకుడు పవన్ ఖేడా చెప్పారు. అయితే వాటన్నింటినీ ఈసీ తిరస్కరించిందని తెలిపారు. ప్రక్రియలో పెద్ద ఎత్తున అవకతవకలు జరగడంతో ఈసీ ఉద్దేశాలపై తమకు అనుమానాలు కలుగుతున్నాయన్నారు. బిహార్‌లో ప్రక్రియ మరోసారి నిర్వహించాలని డిమాండ్ చేశారు. 90వేల 540 బూత్‌ల నుంచి 65 లక్షల మంది బిహార్ ఓటర్లను ఓటరు జాబితా నుంచి తొలగించారని తెలిపారు. ఒక్క ఓటరుకు రెండు ఎపిక్ నంబర్లు కేటాయించినా కేసులు చాలా ఉన్నాయని అన్నారు. అయితే, ఓటర్ల తొలగింపుపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఇప్పటి వరకు కాంగ్రెస్ నుంచి ఒక ఫిర్యాదూ రాలేదని బిహార్ ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం పేర్కొంది.

# పీటర్ నవారో 'లాండ్రోమాట్' వ్యాఖ్యలను తప్పుపట్టిన హర్దీప్ సింగ్ పూరీ



**రష్యా :** వైట్‌హౌస్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో చేసిన 'లాండ ్రోమాట్' వ్యాఖ్యలను కేంద్ర పెట్రోలియంశాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి తప్పుపట్టారు. ఉక్రెయిన్ యుద్ధం తర్వాత రష్యా చమురు కొనుగోలులో భారత్ ఎలాంటి నియమాలను ఉల్లంఘించలేదని ఆయన స్పష్టం చేశారు. భారత ఇంధన వాణిజ్య విధానం ప్రపంచ మార్కెట్‌ను స్థిరంగా ఉంచడంలో.. ధరలను నియంత్రించడంలో సహాయపడిందని ఆయన స్పష్టం చేశారు. లాండ్రోమాట్ అంటే అనుమానాస్పద వస్తువులను చట్టబద్ధంగా కనిపించేలా చేసే ప్రక్రియ లేదంటే ప్రదేశం అని అర్థం. ఫిబ్రవరి 2022లో ఉక్రెయిన్‌పై రష్యా దాడికి చాలా కాలం ముందు నుంచే భారత్ ప్రపంచంలో నాల్గో అతిపెద్ద పెట్రోలియం ఉత్పత్తులను ఎగుమతి చేసే దేశంగా ఉందని.. యుద్ధం తర్వాత కూడా భారతదేశం ఎగుమతులు.. లాభాలు దాదాపు అలాగే ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు.భారత్ రష్యన్ చమురు కోసం 'లాండ్రోమాట్'గా మారిందని కొందరు ఆరోపిస్తున్నారని.. దీనికంటే తప్పు మరొకటి ఉండదని ఆయన ఓ వ్యాసంలో పేర్కొన్నారు. 'ఉక్రెయిన్ యుద్ధం తర్వాత భారతదేశం రష్యన్ చమురు దిగుమతి ఒక శాతం నుంచి 40శాతం పెరిగింది. ఎందుకంటే పాశ్చాత్య దేశాలు రష్యాపై విధించిన ఆంక్షల తర్వాత.. భారతదేశం భారీ తగ్గింపుతో చమురును తీసుకుంటుంది. భారత్ చౌకగా ఇంధనాన్ని పొందుతుంది' అంటూ ట్రంప్ పరిపాలన విమర్శించింది. రష్యన్ చమురును శుద్ధి చేసి యూరోపియన్ దేశాలకు ఎగుమతి చేసి భారత్ లాభాలను ఆర్జిస్తోందని ఆరోపించింది. అయితే, పీటర్ నోవారో గత వారంలో ఉక్రెయిన్ యుద్ధాన్ని 'మోదీ యుద్ధం'గా అభివర్ణించారు. భారత్.. రష్యన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ 'యుద్ధ యంత్రం'కి నిధులు సమకూరుస్తోందని ఆరోపించారు. ఇరాన్, వెనిజులా లాగా రష్యన్ చమురుపై ప్రత్యక్ష నిషేధం లేదని చమురు సరఫరాను కొనసాగించడం, రష్యా ఆదాయాన్ని పరిమితం చేయడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. భారత్ ప్రతి లావాదేవీలు చట్టబద్ధమైనవని స్పష్టం చేశారు. భారత్ చట్టబద్ధమైన షిప్పింగ్, భీమా, సర్టిఫైడ్ వ్యాపారులు, పరీక్షించిన మార్గాల ద్వారా మాత్రమే వ్యాపారం చేసిందన్నారు.

# ఆఫ్ఘనిస్తాన్‌లో భారీ భూప్రకంపనలు 622కు చేరిన మృతుల సంఖ్య



**ఆఫ్ఘనిస్తాన్:** ఆఫ్ఘనిస్తాన్‌లో ఘోర విషాదం చోటుచేసుకుంది. భారీ భూప్రకంపనల కారణంగా వందలాది మంది మృతి చెందారు. సోమవారం తెల్లవారుజామున ఉత్తర ఆఫ్ఘనిస్తాన్‌లో భూప్రకంపనలు వచ్చాయి. రిక్టార్ స్కేలుపై భూప్రకంపనల తీవ్రత 6.3గా నమోదైంది. తాజా సమాచారం ప్రకారం.. ఇప్పటి వరకు 600 మందికిపైగా చనిపోయినట్లు తెలుస్తోంది. మరో 400 మంది తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డవారితో అక్కడి ఆస్పత్రులు నిండిపోయాయి. శిథిలాల కింద చిక్కుకున్న వారి కోసం సహాయక చర్యలు ఊపందుకున్నాయి.ఆరోగ్య శాఖ అధికార ప్రతినిధి షరాఫత్ జమాన్ మాట్లాడుతూ.. 'చాలా ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోయారు. భూప్రకంపనలు సంభవించిన ప్రదేశాన్ని చేరుకోవటం చాలా కష్టమైన పనిగా మారింది. అయినప్పటికీ సహాయక బృందాలు అక్కడే ఉండి చురుగ్గా సహాయక చర్యల్లో పాల్గొంటున్నాయి' అని అన్నారు. ఆఫ్ఘనిస్తాన్ హెూమ్ శాఖ అధికారిక ప్రకటన ప్రకారం మృతుల సంఖ్య 622కు చేరినట్లు రాయిటర్స్ పేర్కొంది. కాగా, ఆఫ్ఘనిస్తాన్‌లో వచ్చిన భూ ప్రకంపనల ధాటికి పాకిస్తాన్‌తోపాటు ఉత్తర భారతదేశంలోనూ ప్రకంపనలు సంభవించాయి. ఢిల్లీ, ఎన్‌సీఆర్ ప్రాంతంలో ప్రకంపనలు వచ్చాయి. భవనాలు కంపించటంతో జనం భయంతో వీధుల్లోకి పరుగులు పెట్టారు.రెండేళ్ల క్రితం ఇంతకు మించిన ఘోరం2023లో ఆఫ్ఘనిస్తాన్‌లో ఇంతకు మించిన ఘోర విషాదం చోటుచేసుకుంది. భారీ భూప్రకంపనలు వచ్చాయి. రిక్టార్ స్కేలుపై భూప్రకంపనల తీవ్రత 6.3గా నమోదైంది. ఆ సమయంలో తాలిబన్ రిపోర్టు ప్రకారం.. 4 వేల మంది దాకా ప్రాణాలు కోల్పోయారు. యునైటెడ్ నేషన్స్ లెక్కల ప్రకారం కనీసం 1,500 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఆఫ్ఘనిస్తాన్ భూప్రకంపనలకు అడ్డాగా మారిపోయింది. మరీ ముఖ్యంగా హిందూ ఖుష్ పర్వతాల పరిధిలో ఎక్కువగా భూప్రకంపనలు వస్తున్నాయి.

# అవినీతి నిర్ణయాలపై నిగ్గు తేల్చాల్సిందే !

కాళేశ్వరం బ్యారేజీల్లో అక్రమాలు, వైఫల్యాలపై మరింత లోతుగా దర్యాప్తు చేయడానికి సీబీఐకి కేసు అప్పగించాలని శాసనసభ నిర్ణయించడం ఆహ్వానించదగ్గ విషయం. ఓరకంగా ఇది 20 నెలల క్రితమే నిర్ణయం తీసుకోవాల్సిన విషయం. ఆలస్యంగా అయినా అవినీతిపై చర్యలకు సర్కార్ పూనుకుంది. నిజానికి సిబిఐపైన కూడా విశ్వాసం సన్నగిల్లుతోంది. ఏ కేసులోనూ నిక్కచ్చిగా విచారణ చేయలేకపోతోంది. ఎపిలో వైఎస్ వివేకా హత్య కేసును ఐదేళ్లు దర్యాప్తుచేసినా తేల్చలేకపోయింది. జగన్ అవినీతి వ్యవహారాల్లో కూడా విచారణ జరగాలి. నిజానికి రాష్ట్ర విబజన తరవాత తెలంగాణ, ఎపిలుఎందుకు అప్పుల్లో కూరుకు పోయాయో, అందుకు ఏయే నిర్ణయాలు అక్రమమో తేల్చి ఆనా టి పాలకులపై ప్రత్యేక విచారణ కమిషన్‌లు వేయాలి. జగన్, కెసిఆర్ పాలనపై సమగ్ర దర్యాప్తు జరిపి, భవిష్యత్‌లో ఇలాంటి పాలకులు రాకుండా ఉండేలా కఠిన చర్యలకు పూనుకోవాలి. మరోవైపు సిబిఐ వ్యవహా రాల్లో కేంద్రం తలదూర్చడం వల్ల కూడా దాని ప్రతిష్ట మంటకలుస్తోంది. ఇకపోతే రాజకీయ అవినీతి కేసుల విచారణకు సిబిఐ విచారణలు సరిపోవు. లోక్‌పాల్ వ్యవస్థ రావాల్సి ఉంది. దేశంలో రాజకీయ అవినీతి బాగా వేళ్లూను కుంది.రాజకీయ నాయకులు పాలనను పక్కన పెట్టి అవినీతిలో మునిగి తేలుతున్నారు. ఇందుకోసం స్వతంత్ర దర్యాప్తు సంస్థ ఉండాల్సిందే. మోడీ ప్రభుత్వం ఈ విషయంలో నిబద్ధతను చాటుకుని సర్వ స్వతంత్ర న్యాయవ్యవస్తకు శ్రీకారం చుట్టాలి. కేవలం రాజకీయ అవినీతిని విచారించేందుకు దీని అవసరం చాలావుంది. ఇకపోతే కాళేశ్వరం నిర్మాణమే పెద్ద డొల్ల. అదికేవలం కమిషన్ల కోసం, కెసిఆర్ తన ఎర్రవల్లి పొలం పారించుకునేందుకు కట్టిన కట్టడం తప్ప ప్రజలకు ఉపయోగపడే కట్టడం కాదు. నిపుణుల సూచనలు బేఖాతర్ చేస్తూ కట్టిన కట్టడం అది. అది అవినీతి కట్టడం కాకుంటే...కెసిఆర్ నిజాయితీ పరుడైతే కాళ్వేరం కమిషన్‌ను వ్యతిరేకించరు. హైకోర్టుకు వెళ్లి కమిషన్‌ను రద్దు చేయమని కోరరు. ఆందోళనలు చేయాలని పిలుపునివ్వరు. దాదాపు పదేళ్లు పాలించిన కెసిఆర్ కుటుంబం తెలంగాణను అప్పులకుప్పగా చేసి కుటుంబపాలనతో భ్రష్టు పట్టించింది. ఈ క్రమంలో దీనిపై సిబిఐ విచారణను స్వాగతించాల్సిన అవసరం ఉంది. ఆదివారం శాసనసభలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై జరిగిన చర్చకు సమాధానమిచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ నిర్ణయాన్ని ప్రకటించడం మంచి నిర్ణయంగా చూడాలి. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అంతర్రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వ సంస్థలైన ఆర్‌ఈసీ, పీఎఫ్‌సీ భాగస్వామ్యమై ఉన్నాయని.. అందుకే కేసును సీబీఐకి అప్పగించడం సముచితమని శాసనసభ భావిస్తోందని రేవంత్‌రెడ్డి చెప్పారు. ఊరు, పేరు, అంచనాలు మార్చి దోచుకున్నవారిని శిక్షించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రాజెక్టులో అక్రమాలపై ఇప్పటివరకు నివేదికలు ఇచ్చిన ఎన్‌డీఎస్‌ఏ, విజిలెన్స్, కాగ్, జస్టిస్ ఘోష్ కమిషన్... గత ప్రభుత్వాన్ని, నాటి ప్రభుత్వ పెద్దల్ని తప్పుపట్టాయి. తమ పరిధిలో ఉన్న ఏ సంస్థ దర్యాప్తు చేసినా తమ చిత్తశుద్ధిని శంకిస్తారని, అందుకే శషభిషలకు తావు లేకుండా కేసును సీబీఐకి అప్పగిస్తున్నట్లు– ప్రకటించారు. నిజానికి కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో కేసీఆర్ చేసిన మోసం అంతాఇంతా కాదు. దీంతో తెలంగాణ ప్రజల సొమ్ము రూ.లక్ష కోట్లు కొల్లగొట్టారు. ఏఐబీపీ



కింద ఏదైనా ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం గుర్తిస్తే 75 శాతం నిధులిచ్చే నిబంధన ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో 2013లో 25 ప్రాజెక్టులను ఈ పథకం కింద కేంద్రం గుర్తించింది. ఆ జాబితాలో ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టు కూడా ఉంది. ఆ ప్రాజెక్టును రీడిజైన్ పేరుతో మేడిగడ్డకు మార్చడం తోనే అవినీతికి తెరలేపారు. కాళేశ్వరం ప్రాజెక్టును రాష్ట్రానికి గుదిబండగా మార్చిన కేసీఆర్, హరీశ్‌రావును శిక్షించాల్సిన అవసరం ఉంది. రాజకీయ నాయకులు తమ ఇష్టాను సారం కట్టడాలను కట్టి డబ్బులు వెనకేసుకోవడం అలవాటుగా చేసుకున్నారు. ఎపిలో జగన్ కూడా ఇలాగే భీమిలి బీచ్‌లో రాజప్రాసాదాలను కట్టుకున్నారు. నిజానికి కాళేశ్వరం ప్రాజెక్టు ఆకృతి, నిర్మాణం, నిర్వహణ అన్నవి ఓదావరి జలాలను ఉపయోగించాలన్న ప్రాతిపదికగా సాగలేదు. ప్రాజెక్టు వైఫల్యంగురించి ఎన్‌డీఎస్‌ఏ ఇప్పటికే తేల్చిచెప్పింది. ఎన్‌డీఎస్‌ఏ నివేదికను ఎన్‌డీయే రిపోర్టని బిఆర్ఎస్ ఎదురుదాడికి దిగింది. ఒకవేళ ఇది అవినీతి ప్రాజెక్ట్ కాకుంటే మేడిగడ్డ కూలిపోవడం ఎందుకు జరిగిందన్నది ప్రశ్న. అలాగే దీనితో ఉపయోగం లేదని తేలింది కూడా. ఇది ఉపయోగకర ప్రాజెక్ట్ అయితే ఎందుకు బిఆర్ఎస్ తప్పుడు విధానాలతో ఎదురుదాడికి దిగుతుందో చెప్పలేకపోతోంది. మొత్తంగా గోదావరిలో రూ.లక్ష కోట్లు కొట్టుకుపోయాయి. దీనిపై విచారణ చేయించి లోపాలు ఎత్తిచూపిస్తే అడ్డుకుంటున్న తీరు బిఆర్ఎస్ అవినీతిని తేటతెల్లం చేస్తోంది. పిసి ఘోష్ కమిషన్ నివేదికలో ఏమైనా లోపాలుంటే వాటిని ప్రస్తావించ కుండా జస్టిస్ ఘోష్‌పై విమర్శలు చేయడం బిఆర్ఎస్ నేతల కక్కుర్తి రాజకీయం తప్ప మరోటి కాదు. నిజానికి తుమ్మిడిహెట్టి వద్ద 148 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మించుకునేందుకు మహారాష్ట్ర అంగీకరించింది. అక్కడ ప్రాజెక్టు నిర్మించుకోవచ్చని వాప్కోస్ చెప్పింది. అక్కడ 205 టీఎంసీల లభ్యత ఉందని అప్పటి కేంద్ర జలవనరులశాఖ మంత్రి ఉమాభారతి ప్రభుత్వానికి లేఖ రాశారు. ఇవేమీ కాదని... మేడిగడ్డ వద్ద బ్యారేజీ కట్టి మూడు లిఫ్టుల ద్వారా నీటిని ఎత్తిపోసేందుకు వీలుగా నివేదిక ఇవ్వాలని ఆ సంస్థను అడిగారు. 2015లో రీడిజైన్ పేరిట కేసీఆర్ పెద్ద ఎత్తున అవినీతికి తెరలేపారు. ప్రాణహిత కాదని చేపట్టిన కాళేశ్వరంతో మూడు బ్యారేజీల నిర్మాణంతో విద్యుత్తు వినియోగం 3వేల మెగావాట్ల నుంచి 8,450 మెగావాట్లకు పెరిగింది రూ.38 వేల కోట్ల ప్రాజెక్టు వ్యయం.. కాళేశ్వరం రీడిజైన్ కారణంగా రూ.1.47లక్షల కోట్లకు చేరింది. ఇది అవినీతికి పరాకష్ట అని లెక్కలు తెలియ చేస్తున్నాయి. అవినీతిపై ప్రపంచమంతా కోడై కూస్తున్నా కెటిఆర్, మరీస్ రావులు ఎదురుదాడి విమర్శలు చేస్తున్నారు. తెలంగాణ తెచ్చానని డాంబికాలు పలుకుతున్న పెద్ద మనిషి అసంబ్లీకి కరావడం లేదు. జస్టిస్ ఘోష్ కమిషన్ తమకు 8బీ, 8సీ నోటీసులు ఇవ్వలేదని.. అందుకే కమిషన్ నివేదిక చెల్లదని కేసీఆర్, హరీశ్‌రావు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. విద్యుత్తు కొనుగోళ్లలో అక్రమాలపై జస్టిస్ ఎల్.నర్సింహారెడ్డి కమిషన్ ఇవే నోటీసులిస్తే.. అలా ఇవ్వడం చెల్లదంటూ కూడా కేసీఆర్ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఇప్పుడు జస్టిస్ ఘోష్ కమిషన్ అవే నోటీసులివ్వలేదని వితండవాదం చేస్తూ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. నిజానికి ఇలాంటి అక్రమాలకు పాల్పడినవారిపై కఠినమైన చర్యలు తీసుకోవాల్సి ఉంది. రాష్ట్ర విభజన తరవాత విపరీతమైన అవినీతి, అక్రమాలకు పాల్పడిన కెసిఆర్, జగన్‌లపై ప్రత్యే విచారణ కమిషన్ వేయాలి. వారి పాలన నాటి నిర్ణయాలను సమీక్షించాలి.

---

# ముఖ్యమంత్రిగా 30 ఏళ్ల అనుభవం

**చంద్రబాబు రాజకీయ ప్రస్తానంలో ఎన్నో మైలురాళ్లు**

**హైటెక్ సిటీతో దశ మార్చిన రాజకీయ మేధావి**

**ఉమ్మడి ఎపిలో సరికొత్త రాజకీయాలకు శ్రీకారం**

**అభినందనలు కురిపిస్తున్న తెలుగు తమ్ముళ్లు**

**అమరావతి,సెప్టెంబర్1:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన నేతగా చంద్రబాబు రికార్డు సృష్టించారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నేతలు ఎందరో ఉన్నా, పాలనాపరంగా సంస్కరణలు, మార్పులు తీసుకుని వచ్చిన నేతగా చంద్రబాబు ముందుంటారు. దీర్ఘ కాలం రాజకీయాల్లో కొనసాగుతూ.. ముఖ్యమంత్రిగా కూడా రికార్డులు సృష్టించిన నేతగా ప్రస్తుత ఎపి సీఎం నారా చంద్రబాబు నాయుడు పేరు చెప్పుకోవాల్సిందే. ఉమ్మడి ఆంధప్రదేశ్ రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం ఉన్న చంద్రబాబు.. ఇప్పుడు తన రాజకీయ జీవితంలో మరో కీలక మైలురాయిని చేరుకున్నారు. చంద్రబాబు ÷రిదటిసారిగా ఉమ్మడి ఆంధప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి 30 ఏళ్లు పూర్తి చేసుకున్నారు.. ఆయన 1995 సెప్టెంబర్ 1వ తేదీన తొలిసారిగా ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర సీఎంగా బాధ్యతలు స్వీకరించారు.. ఈ సుదీర్ఘ నాలుగున్నర దశాబ్దాల రాజకీయ జీవితంలో అనేక ఒడిదుడుకులను.. ఎత్తుపల్లాలను చూసిన ఆయన.. ఎన్నో ఆరోపణలు, విమర్శలకు కూడా ఎదుర్కొన్నారు.. అయితే పాలనాపరంగా కొత్త ఒరవడి సృష్టించారనే చెప్పాలి. తన రాజకీయ జీవితంలో మరో మైలు రాయిని చేరుకున్న సీఎం చంద్రబాబు నాయుడుకు టీడీపీ నేతలు తెలుగు నేల గర్వించే నాయకుడు అంటూ .. శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.. తెలుగు రాష్ట్రాల ప్రగతికి దార్శనికుడు.. యువతకు భవిష్యత్తు చూపిన మార్గదర్శి.. ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్ళిన ఆద్యుడు.. పేదలకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడు.. మన చంద్రబాబు నాయుడు అని అభినందిస్తున్నారు. తొలి సారి ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టి నేటికి 30 ఏళ్లు పూర్తయిన సందర్భంగా, ప్రజా సంకల్పమే శ్వాసగా, రాష్ట్ర ప్రగతినే లక్ష్యంగా పెట్టుకున్న విజనరీ నేతకు అభినందనలు అంటూ టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న అభినందనలు తెలిపారు. 30 సంవత్సరాల క్రితం చంద్రబాబు నాయుడు మొదటిసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆంధప్రదేశ్ ఆశయాలకు అనుగుణంగా.. అభివృద్ధివైపు వేగంగా అడుగులు వేసే యుగం ప్రారంభమైంది. పాలనను సాంకేతికతతో సమకూర్చడం నుండి పెట్టుబడి మరియు ఉద్యోగాలను ఉత్ప్రేరకపరచడం వరకు, ఈ ప్రయాణం అవకాశాలను వాస్తవికతగా.. ఆకాంక్షలను మన్నికైన సంస్థలుగా మార్చడం గురించి. హైటెక్ సిటీ–, జీనోమ్ వ్యాలీ.. కొత్త సాంకేతిక గుర్తింపును శక్తివంతం చేయడం నుండి, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న పట్టణీకరణను నిర్మించాలనే మన సంకల్పాన్ని సూచించే అమరావతి వరకు, ఆయన నాయకత్వం ఆవిష్కరణ, మౌలిక సదుపాయాల కల్పన.. జవాబుదారీతనం, స్థితిస్థాపక మౌలిక సదుపాయాల నిర్మాణం, డేటా ఆధారిత సేవలు, పౌరులు మరియు సంస్థలను ఒకే విధంగా శక్తివంతం చేసే వేదికలతో మిళితం చేసింది. పేదరిక నిర్మూలన పథకాలు మరియు రిజర్వేషన్ విధానాలను సృష్టించడం ద్వారా, చంద్రబాబు పదవీకాలం సామాజిక న్యాయం మరియు బలహీనుల సాధికారతలో గణనీయమైన మెరుగుదలతో గుర్తించబడిందని



పేర్కొన్నారు లోకేష్.. తెలుగుదేశం పార్టీ.. 1994 ఎన్నికల్లో గ్రాండ్ విక్టరీ కొట్టిన తర్వాత ఎన్టీఆర్ స్థానంలో నారా చంద్రబాబు టీడీఎల్పీ నేతగా ఎన్నికయ్యారు. ఇక, సెప్టెంబర్ 1వ తేదీ 1995న తొలిసారిగా ఉమ్మడి ఆంధప్రదేశ్ సీఎంగా బాధ్యతలు చేపట్టారు. చిత్తూరు జిల్లా నారావారిపల్లెలో ఒక సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన ఆయన.. విద్యార్థి దశ నుంచే రాజకీయాలవైపు అడుగులు వేశారు.. కాంగ్రెస్ పార్టీలో రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన ఆయన.. ఆ తర్వాత తెలుగు దేశం పార్టీలో చేరి.. అంచెలంచెలుగా ఎదిగి రాష్ట్ర రాజకీయాలను శాసించే స్థాయికి.. దేశ రాజకీయాలను ప్రభావితం చేసే స్థానానికి వెళ్లారు.. సీఎంగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే, పరిపాలనలో వినూత్న సంస్కరణలను ప్రారంభించిన చంద్రబాబు.. పీపుల్స్ గవర్నమెంట్, జన్మ భూమి, శ్రమదానం.. వంటి కార్యక్రమాలతో ప్రభుత్వ యంత్రాంగాన్ని ప్రజలకు చేరువ చేశారు.. టెక్నాలజీ పట్ల తన దార్శనికతతో, హైదరాబాద్‌లో హైటెక్ సిటీ– నిర్మాణానికి పునాది పడేలా చేశారు.. ఇది ఐటీ– రంగంలో ఐక్య ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ పటంలో నిలిపిందంటే అతిశయోక్తి కాదు.. రాష్ట్ర రాజకీయాల్లోనే కాకుండా.. జాతీయ స్థాయిలో కూడా కీలక భూమి పోషించారు చంద్రబాబు.. కేంద్రంలో ప్రభుత్వాల ఏర్పాటులో, ఇద్దరు ప్రధానుల ఎంపికలో ఆయన కీలకంగా వ్యవహరించారు.. 2004 మరియు 2009 ఎన్నికలలో వరుస పరాజయాల తర్వాత, పదేళ్లపాటు– ప్రతిపక్ష నేతగా కొనసాగారు. ఆ సమయంలో, ప్రజా సమస్యలపై పోరాడటానికి మరియు పార్టీని బలోపేతం చేయడానికి చర్యలు తీసుకున్నారు.. పాదయాత్ర చేపట్టారు. ఇక, రాష్ట్ర విభజన తర్వాత, 2014లో నవ్యాంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు.. హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా 10 ఏళ్ల పాటు– అవకాశం ఉన్నా.. విజయవాడకు వెళ్లి. రాజధాని అమరావతి నిర్మాణాన్ని ప్రారంభించారు.. ఆ తర్వాత ఎన్నికల్లో ఆయన ఓటమి పాలై.. అమరావతి నిర్మాణం ఆగిపోగా.. ఇటీవలి ఎన్నికల్లో తిరుగులేని విజయాన్ని అందుకుంది టీడీపీ–జనసేన–బీజేపీ కూటమి.. దీంతో, నాల్గోసారి ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టి చంద్రబాబు.. మరోసారి అమరావతి నిర్మాణంపై దృష్టిసారించారు.. ఓవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధి.. ప్రాజెక్టులు పూర్తి.. పెట్టుబడులు రాబట్టడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు..

---

# రష్యా చమురుతో భారత్ వ్యాపారం



**పరోక్షంగా రష్యాకు భారత్ సహకారం**

**మరోమారు నోరుపారేసుకున్న నవారో**

**వాషింగ్టన్,సెప్టెంబర్1:** అమెరికా రోజురోజుకూ భారతదేశంపై ఒత్తిడిని పెంచేందుకు ప్రయత్నిస్తోంది. ఒకపక్క రష్యా, చైనా వంటి దేశాలతో స్నేహం చేసేందుకు మోడీ చేస్తున్న ప్రయత్నాలు అమెరికాకు అస్సలు మింగుడు బడటం లేదు. భారత్ ఒక చిన్న ప్లేయర్ కాదని దానిని జాగ్రత్తగా డీల్ చేయాలంటూ చాలా మంది సూచిస్తున్నప్పటికీ అమెరికా అధికార వర్గాలు మాత్రం తమ ఆరోపణలను ముమ్మరం చేస్తున్నారు. ఈ క్రమంలోనే కేవలం వారం రోజుల్లో రెండోసారి యూఎస్ వైట్ హౌస్ ట్రేడ్ అడ్వైజర్ పీటర్ నవారో ఇండియాపై అటాక్ చేశారు. ఈసారి ఆయన భారత్ రష్యా నుంచి క్రూడ్ ఆయిల్ కొనుగోళ్లను 'బ్రాహ్మిన్స్ ప్రాఫిటరింగ్..' అంటూ సంచలన కామెంట్స్ చేశారు. భారతదేశం లోని ప్రజల ప్రయోజనాల కంటే ప్రభుత్వానికి సంపన్న వర్గాల లాభాలే ముఖ్యమ య్యాయి అంటూ నవారో సూటిగా మోడీ ప్రభుత్వాన్ని నింధించారు. రష్యా నుంచి తక్కువ రేటు–కు వస్తున్న క్రూడ్ ఆయిల్ కొంటున్న భారతదేశంలోని ప్రభుత్వ, ప్రైవేటు– రిఫైనరీలు.. వాటిని శుద్ధి చేసి పెట్రోల్, డీజిల్ సహా ఇతర పెట్రోలియం ఉత్పత్తులుగా మార్చు యూరప్, ఆఫ్రికా, ఆసియా మార్కెట్లకు అధిక ధరకు అమ్ముతూ పెద్ద లాభాలు పొందుతున్నారని పీటర్ నవారో పేర్కొన్నారు. దీనివల్ల భారతదేశంలోని సంపన్న కుటుంబాలు, ముఖ్యమైన బిజినెస్ ఫ్యామిలీలకు లాభపడుతున్నాయే తప్ప సగటు– భారతీయుడికి ఎలాంటి తగ్గింపు ప్రయోజనం దక్కటం లేదని నవారో అన్నారు. ఈ పద్ధతిలో ఇప్పటికే భారత సంపన్న వ్యాపార వర్గాలు దాదాపు 16 బిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలు లక్ష 36వేల కోట్ల రూపాయలకు పైగా లాభాలను తమ జేబులో వేసుకున్నాయని ఆరోపించారు. భారత్ రష్యా చమురు వ్యాపారానికి ఒక ప్రాసెసింగ్ కేంద్రంగా మారిందంటూ కామెంట్ చేశారు. దీనికి అర్థం రష్యా క్రూడాయిల్ ఇండియాలో రిఫైన్ చేయబడి ప్రపంచ వ్యాప్తంగా ఇతర దేశాలకు ఎగుమతి అవుతోందని.. దీని వల్ల పరోక్షంగా రష్యా ఆర్థికంగా యుద్ధం వల్ల దెబ్బతినకుండా అవసరమైన నిధులను సమకూర్చుకు ంటోందని నవారో అభిప్రాయపడ్డారు. ఇండియా చేస్తున్న ఈ బిజినెస్ వల్ల రష్యా యుద్ధం మరింత కాలం కొనసాగించటానికి, తనను తాను ఆర్థికంగా నిలదొక్కుకోవటానికి ఉపయోగపడుతోందన్నారు. ఈ చర్యలు అమెరికా, యూరోపియన్ దేశాలపై అదనపు భారాన్ని కలిగిస్తున్నాయని, తమ దేశంలోని ప్రజలు యుద్ధ భారాన్ని మోయాల్సి వస్తోందని చురకలు అంటించారు. ఈ క్రమంలో అమెరికా భారతదేశంపై 50 శాతం సుంకాలు విధించటం సరైనదేనని సమర్థించారు. అయితే నవారో లేదా అమెరికా ప్రభుత్వం రష్యా చమురు కొనుగోళ్లపై చేస్తున్న ఆరోపణలను భారత్ కూడీ తీవ్రంగానే తిప్పికొడుతోంది.

మంగళవారం,
సెప్టెంబర్ 02, 2025
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



## బాసర సరస్వతి దేవస్థానానికి ప్రత్యేక అధికారిగా భైంసా సబ్ కలెక్టర్ నియామకం.



**నిర్మల్:** జిల్లా బాసరలోని శ్రీ జ్ఞాన సరస్వతి దేవస్థానానికి గత రెండేళ్లుగా రెగ్యులర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ లేని నేపథ్యంలో ఆలయ పరిశుభ్రత, నిర్వహణపై ఫిర్యాదులు ఉన్నాయని, ఈ నేపథ్యంలో ఆలయ వ్యవస్థను బలోపేతం చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు భైంసా సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్ ను ప్రత్యేక అధికారిగా నియమించినట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.సబ్ కలెక్టర్ బాసర దేవస్థానం యాజమాన్యంతో సమన్వయం చేస్తూ ఆలయ పరిశుభ్రత, భద్రత, ప్రజా సౌకర్యాలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ముఖ్య పండుగలు, భక్తుల రద్దీ సందర్భాలలో జిల్లా కలెక్టర్ ప్రతినిధిగా సమన్వయంతో పనిచేస్తూ ఆలయ పరిపాలనలో అభివృద్ధి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు.

## కొందుర్గు సిపిఐ మండల కార్యదర్శి బాగళ్ల నరసింహను పోలీసులు హౌస్ అరెస్ట్ చేయడం హేనమైన చర్య

**సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బుద్దుల జంగయ్య**



**షాద్ నగర్ సెప్టెంబర్ 01:**భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కొందుర్గు మండల కార్యదర్శి భాగాల నరసింహను మహాదేవపూర్ తన ఇంటి దగ్గర పోలీసులు ఎలాంటి సమాచారం లేకుండా వెళ్లి హౌస్ అరెస్ట్ చేయడం అనేది హీనమైన చర్య అని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కొందుర్గు మండల ఇన్చార్జి బుద్ధుల జంగయ్య మండిపడ్డారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎలాంటి పోరాటాలకు ఎలాంటి కార్యక్రమాలకు పిలుపునివ్వకుండానే పోలీసుల అత్యుత్సాహంతో హౌస్ అరెస్ట్ చేయడమైనది సరైనది కాదు కమ్యూనిస్టు పార్టీ నాయకులకు కార్యకర్తలకు పోరాటాలు కొత్తవి కావు అరెస్టులేమి కొత్తవి కాదు కానీ ఎలాంటి పోరాటాలు నిర్వహించకుండానే అరెస్టు చేయడం అనేది పోలీసుల అత్యుత్సాహానికి నిదర్శనం అన్నారు అత్యుత్సాహం ప్రదర్శించేముందు ఏ కార్యక్రమం ఉంది ఎందుకోసం అరెస్టు చేయాల్సి వస్తుంది అనేది కూడా పోలీసులకు అవగాహన ఉండాలి అదేమీ లేకుండా సమాచారం ఇవ్వకుండా అరెస్టు సరైనది కాదు ఈ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు.

## ప్రజావాణికి 45 ఫిర్యాదులు






**నారాయణపేట్ జిల్లా** / ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం,నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ప్రజావాణి సమావేశ మందిరంలో మరియు జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్ర`మానికి 45 దరఖాస్తులు ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ రెవిన్యూ ఎస్ శ్రీను ట్రైని కలెక్టర్ ప్రణయ్ కుమార్ ను విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ ఫీల్డ్ విజిట్ చేయాలని, సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధి కారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కొందుర్గు మండల కేంద్రంలో ఉన్న ఎస్ సి గురుకుల బాలుర పాఠశాలను ఎక్కడికి తరలించవద్దని

**కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన విద్యార్థుల తల్లిదండ్రులు**



Date: 01-09-2025

PRAJAVANI SECTION
RANGA REDDY DISTRICT



**షాద్ నగర్ సెప్టెంబర్ 01:**షాద్ నగర్ నియోజకవర్గ పరిధిలోని కొందుర్గు మండల కేంద్రంలో ఉన్న గురుకుల బాలుర పాఠశాలను కొందరు నాయకులు అదే విద్య వ్యవస్థలో ఉన్న స్వార్థపరులు కొన్ని చిన్న చిన్న విషయాలను సృష్టించి వాటినీ బూచిగా చూపించి కొందుర్గు మండల కేంద్రంలో ఉన్న గురుకుల పాఠశాలను వాళ్లకు అనుకూలంగా ఉన్న ప్రదేశాలకు తరలించే కుట్ర జరుగుతున్నందున ఎస్ సిబాలుర గురుకుల పాఠశాలను కొందుర్గు మండలం కేంద్రం నుంచి తరలిస్తే విద్యార్థులు మానసిక వేదనకు గురై విద్యకు దూరం అయ్యే ప్రమాదం ఉన్నందున విద్యార్థుల భవిష్యత్తును మరియు వారి తల్లిదండ్రులకు ఇబ్బందులు కలవకుండా కొందుర్గు మండల కేంద్రంలో కొనసాగేటట్లుగా తమరు విద్యాశాఖ జిల్లా అధికారులకు ఆదేశాలు ఇవ్వాల్సిందిగా తమరికి వేడుకుంటున్నామని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు ఈ కార్యక్రమంలో సింగపాగ జంగయ్య, రమేష్, మల్లేష్, శ్రీనివాస్, యాదయ్య పాల్గొన్నారు.

## త్రిశూల్ యూత్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం

**అన్నదాత జర్నలిస్ట్ ఆమేడ నాగరాజు దంపతులు.**



**కురవి :** కురవి మండలంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహిస్తుండగా ఇందులో భాగంగా గ్రామ ఏడో వార్డు ( నీల్ల ట్యాంకు ) ఖమ్మం రోడ్డునా త్రిశూల్ యూత్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండ`పం వద్ద సోమవారం అన్నదానం నిర్వహించారు. అన్నదాన దాత జర్నలిస్ట్ ఆమెడ నాగరాజు కుటుంబ సభ్యుల సహకారంతో ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులు,భక్తిశ్రద్ధలతో ఆ గజాననునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు మామిడి నవీన్,రచ్చ అనిల్ చేన్నబోయిన రవి చేన్నబోయిన వీరేందర్, పాశం వినోద్, విద్యాసాగర, చేన్నబోయిన చింటూ, చెన్నబోయిన రవీందర్,అల్లి వీరన్న, అప్పాల పునేష్, మామిడి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మికుడి కుటుంబాని పరామర్శ

**గోపా డివిజన్ అధ్యక్షుడు సమ్మి గౌడ్**
**కల్లుగీత కార్మిక కుటుంబాలకు సమ్మి గౌడ్ సేవలు అభినందనీయం-ఇంటికన్నె గౌడ కులస్తులు**
**అనంతరం బొందయ్య గౌడ్ కుటుంబానికి 1 క్వింటా బియ్యం అందజేత**



**కేసముద్రం :**మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం ఇంటికన్నె గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు గంధసిరి బొందయ్య గౌడ్ అకాల మరణం చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి బొందయ్య గౌడ్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ అందుబాటులో లేకున్నా గౌడ కులస్తుల చేత ఒక క్వింటా బియ్యం వారి కుటుంబానికి అందజేశారు. గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్.అనంతరం వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని తెలియజేశారు.ఈ సందర్భంగా గౌడ కులస్తులు పెద్దలు మాట్లాడుతూ.ఏ గ్రామం లోనైనా సరే గౌడ కుటుంబాలు ఆపదలో ఉంటే విషయం తెలిసిన వెంటనే సమ్మయ్య గౌడ్ సహాయం అందించడం, ప్రతి కుటుంబం లో ఒక సభ్యుడిగా ఉంటూ వారికి చేదోడు వాదోడుగా ఉంటున్న సమ్మయ్య గౌడ్ మంచితనాన్ని, ఔన్నత్యాన్ని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంధసిరి మల్లేష్, దొమ్మాటి శ్రీకాంత్,గంద సిరి అనిల్ కుమార్, పవన్ కుమార్,నల్ల మాస సందీప్,చిర్ర సాయి,చిర్ర ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.







**నిర్మల్:** జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని, ప్రజల ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు. ప్రతి ప్రజావాణి దరఖాస్తును పరిశీలించి తక్షణమే పరిష్కరించాలన్నారు., మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించాలి అని కలెక్టర్ అభిలాష్ అభినవ్, ఆదేశించారు.ప్రజావాణి అనంతరం కలెక్టర్ సమీక్షిస్తూ, అధికారులు వరద సమయంలో తీసుకున్న తగు చర్యలను ప్రశంసిస్తూ, ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అదనంగా, వరద నష్ట నివేదికలు సిద్ధం చేయడం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో వేగం పెంచడం, ప్రధానమంత్రి ఆవాస్ యోజనకు సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక సర్వేను త్వరితగతిన పూర్తి చేయడం, వనమహోత్సవంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని పూర్తి చేయడం, ప్రభుత్వ బడులను ఎప్పటికప్పుడు పరిశీలించి తక్షణ చర్యలు ఈ ప్రజావాణి లో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# డీజే లకు స్వస్తి పలికి, సాంప్రదాయ పద్ధతిలో పండుగలు జరుపుకోవాలి: జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట జిల్లా** /నారాయణపేట జిల్లాలో డీజే లకు స్వస్తి పలికి, సాంప్రదాయ పద్ధతిలో తమ పండగలు జరుపుకోవాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు శాంతి భద్రతల పరిరక్షణ మరియు ప్రజల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకుని నారాయణపేట జిల్లా పరిధిలో డీజేలను నిషేధించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. డీజే వలన శబ్ద కాలుష్యం పెరిగి చిన్న పిల్లలు విద్యార్థులు, వృద్ధులు, రోగులు, తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మరియు హార్ట్ ఎటాక్ వచ్చే అవకాశాలు ఉన్నందున, అలాగే డీజే సంస్కృతి యువతలో తప్పుదారి పట్టించే పరిస్థితులను సృష్టిస్తుందని అందువల్ల డి జేల వినియోగాన్ని పూర్తిగా జిల్లాలో నిషేధించడం జరిగిందని ఎస్పీ తెలిపారు.గణేష్ నవరాత్రి ఉత్సవాలు, మిలాద్ ఉన్ నబీ పండగల సందర్భంగా జిల్లా పరిధిలో పలుమార్లు హిందూ ముస్లిం మత పెద్దలతో శాంతి సమావేశాలు ఏర్పాటు చేసి డీజేలు నిషేధించడమైనదని తెలిపి, ఆర్డిఓ ఆర్డర్ కాపీ అందరికీ ఇచ్చిన కొందరు కావాలని డీజే లను పెట్టినందున జిల్లా పరిధిలో నారాయణపేట టౌన్ -02, రూరల్ పోలీస్ స్టేషన్లో-03, దామరగిద్దలో - 02, మద్దూర్ లో - 01 మొత్తం 08 డీజే లను సీజ్ చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. కర్ణాటక రాష్ట్రం నుండి నారాయణపేట జిల్లాకు డిజెలు రాకుండా మొత్తం ఐదు బోర్డర్ చెక్పోస్టను ఏర్పాటు చేయడం జరిగిందని ఎవరైనా డీజే లు పెడితే వాటిని సీజ్ చేసి అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు. సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఉత్సవ కమిటీ సభ్యులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వారికి డీజేలను చూపించి నాలుగు బాక్సుల కొద్దీ ఎక్కువ సౌండ్ బాక్స్ లు ఉన్న వాటిని సీజ్ చేస్తామని ఎస్పీ తెలిపారు. జిల్లా ప్రజలకు ఎస్పీ విజ్ఞప్తి చేస్తూ డీజె ల సంస్కృతికి స్వస్తి చెప్పి మన సాంప్రదాయ పద్ధతిలో పండుగలు జరుపుకుందాం అని కోలాటం, బ్యాండ్, డప్పు వాయిద్యాలతో ఉత్సవాలను శాంతి యుతంగా నిర్వహించుకోవాలని డీజెలను విడనాడి ఆరోగ్యకరమైన వాతావరణాన్ని నిర్మించాలని ఎస్పీ పిలుపునిచ్చారు.

# ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి: జిల్లా ఎస్పీ





**నారాయణపేట్ జిల్లా** / జిల్లాలోని ప్రజా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని, ఫిర్యాదులను ఎట్టి పరిస్థితుల్లో పెండింగ్లో ఉంచరాదని, ప్రజలకు తక్షణమే న్యాయం అందించి పోలీస్ వ్యవస్థ పై నమ్మకం భరోసా కలిగేలా విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు.ప్రతి సోమవారం జిల్లా ఎస్పీ ప్రధాన కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా సోమవారం ఉదయం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 07 మంది ఫిర్యాదులను జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యక్షంగా ఫోన్లో మాట్లాడి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని తగిన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు అందిన వెంటనే ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలని తదుపరి కేసు విచారించి పరిష్కరించాలని తెలిపారు. భూ తగదాలకు సంబంధించిన ఫిర్యాదులను సంబంధిత రెవెన్యూ అధికారులతో కలిసి సమన్వయంతో పరిష్కరించాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే తప్పకుండా రసీదు ఎఫ్ ఐ ఆర్ కాఫీ ఇవ్వాలని పోలీసు అధికారులకు తెలిపారు. జిల్లా పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తుందని పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా భద్రత కల్పించాలని తెలిపారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ తెలిపారు

# కొత్తగూడెం ఏరియాలోని NCWA ఉద్యోగులకు పదోన్నతుల ఉత్తర్వులు అందజేసిన కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్



**ఖమ్మం జిల్లా సెప్టెంబర్ 01)** కొత్తగూడెం ఏరియాలోని NCWA ఉద్యోగులకు 01.09.2025 నాటికి అర్హత కలిగిన వారికి కేడర్ స్కీమ్/ టైం బౌండ్ ప్రమోషన్ ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా మొత్తం 35 మంది ఉద్యోగులు అర్హత కలిగి ఉన్నారు వారిని ఈరోజు జిఎం కార్యాలయంలో ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి/ సెప్టెంబర్ నెలలో కేడర్ స్కీం ప్రమోషన్లు అందజేస్తామని అందులో భాగంగా ఈరోజు అర్హత కలిగిన ఉద్యోగులకు ఉత్తర్వులు అందిస్తున్నమని, ఉద్యోగులు ప్రతి ఒక్కరూ అంకితభావంతో విధుల యందు నైపుణ్యాన్ని పెంచుకోవాలని, వారికి కేటాయించిన విధులను రక్షణతో చేసి కంపెనీ పురోభివృద్ధిలో తమ వంతు పాత్రను పోషించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. అలాగే ఈరోజు ఉత్తర్వులు అందుకునే ఉద్యోగులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిఎం గారితో పాటు ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జె. గట్టయ్య, ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఏరియా ఇంజనీర్ కే.సూర్యనారాయణ రాజు, డిజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, పద్మావతి ఖని ఏజెంట్ రామ్ భరోస్ మహాతో, మరియు డివైపిఎం జి. హరీష్ మరియు ఇతర విభాగాల అధిపతులు, ఆఫీస్ సిబ్బంది, మరియు ఉత్తర్వులు తీసుకొనుటకు వచ్చిన ఉద్యోగులు పాల్గొనడం జరిగింది.

## నియోజకవర్గ నాయకులు నందిగం బాబి



**ఏలూరు జిల్లా :** లింగపాలెం మండలం అల్లరాల గూడెం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు లో పాల్గొని పెన్షన్లు పంపిణీ చింతలపూడి నియోజకవర్గ నాయకులు నందిగం సీతారాం తిలక్ (బాబీ) ఈ కార్యక్రమంలో ముందుగా సెక్రెటరీ పెన్షన్దారులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనం లో అపశృతి క్షత్రగాతులను పరామర్శించిన మంత్రి సవిత





**అనంతపురం :**శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పరిగి మండలం పెద్దిరెడ్డిపల్లి గ్రామంలో నిన్నటి రాత్రి వినాయక నిమజ్జంలో ట్రాక్టర్ కిందపడి మారుతి అనే వ్యక్తి మృతి చెందారు అదేవిధం గా పలువురు ఈ ఘటనలో గాయపడ్డారు చికిత్స పొందుతూ మారుతి అనే వ్యక్తి మరణించారు. హిందుపురం లోని ప్రభుత్వం ఆస్పత్రిలో భౌతిక కాయనికి నివాళులర్పించిన మంత్రి సవితమ్మ అంతక్రియల కోసం ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా గాయపడి చికిత్స పొందుతూ ఉండగా అక్కడికి వెళ్లి పరామర్శించిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి వర్యులు శ్రీమతి సవితమ్మ ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యం విషయంలో ఈ ప్రభుత్వం ఖర్చు చూడటం లేదు ఎమ్మెల్యే పరిటాల సునీత



**అనంతపురం :** మెరుగైన వైద్య సేవలతో పాటు సీఎంఆర్ ఎఫ్ కింద సాయం అంది స్తోందనిసీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ సందర్భం గా ఎమ్మెల్యే పరిటాల సునీత5మందికి రూ. 2.76లక్షల చెక్కుల పంపిణీ చేశారు ఎమ్మెల్యే సునీతమాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం విషయంలో ఈ ప్రభుత్వం ఖర్చులు చూడటం లేదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గానికి చెందిన పలువురు లబ్ధిదారులకు ఆమె సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. అనంతపురం, చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి, రామగిరి మండలాలకు చెందిన 5మందికి 2లక్షల, 76వేల విలువైన చెక్కులను అందజేశారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు చెక్కులు అందజేసి.వారి ఆరోగ్య పరిస్థితి గురించి ఆరాతీశారు. కష్ట సమయంలో తమకు సాయం అందించినందుకు ఎమ్మెల్యే సునీతతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలందరకీ మెరుగైన వైద్య సేవలు అందేలా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఎక్కడైనా ఆరోగ్య శ్రీ వర్తించని పక్షంలో ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొంది ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారిని సీఎంఆర్ఎఫ్ ద్వారా అదుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే రాప్తాడు నియోజకవర్గంలో ఎంతో మందికి ఈ సాయం అందిందన్నారు.అడిగిన వెంటనేస్పందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎమ్మెల్యే సునీత కృతజ్ఞతలు తెలిపారు..

## బి జె పి పార్టీ నూతన రాష్ట్ర కమిటీ సభ్యులకి శుభాకాంక్షలు తెలిపిన నార్పల మండల అధ్యక్షులు వడ్డి ప్రభాకర్ రెడ్డి.





**అనంతపురం :**భారతీయ జనతా పార్టీ నార్పల మండల అధ్యక్షులు వడ్డి ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర కమిటీ సభ్యులను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రాష్ట్ర బీజేపీ కమిటీ లో కొత్తగా నియమించబడిన రాష్ట్ర సెల్స్ కన్వినర్గా చిరంజీవి రెడ్డి రాష్ట్ర కార్యదర్శిగా సంధిరెడ్డి శ్రీనివాస్ పదవులు స్వీకరించినందుకు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే పార్టీని మరింత బలపరచడానికి, అభివృద్ధి దిశగా ముందుకు నడిపించడానికి కృషి చేస్తున్న రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ కు కృతజ్ఞతలు తెలిపారు.నూతనంగా నియమితులైన రాష్ట్ర కమిటీ సభ్యులను అభినందిస్తూ, భవిష్యత్తులో పార్టీ బలోపేతం కోసం తమ వంతు కృషి చేస్తామని నార్పల బీజేపీ బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు దామోదర్, బీజేపీ యువనాయకులు వినోద్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

## తక్కల్లపల్లి ఎస్సీ కాలనీ పై ప్రభుత్వ అధికారులకు చిన్న సూపా సిపిఐ




**అనంతపురం :** పుట్లూరు మండలంలోని తక్కళ్లపల్లి సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి,బాలు అధ్యక్షతన గ్రామ సచివా లయం వద్ద ఎస్సీ కాలనీ సైడ్ కల్వలు, వీధి లైట్లు ఏర్పాటు చేయాలనీ ధర్నా,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పుట్లూరుమండల సిపిఐ కార్యదర్శి డి పెద్దయ్య పాల్గొని మాట్లాడుతూ!పుట్లూరు మండలం లోని తక్కళ్లపల్లి ఎస్సీ కాలనిలపై సంబంధి త అధికారులకు చిన్నచూపు ఎందుకుఅని కాలనీలోని తూర్పు పాల్యం పరమటి పాల్యం లో సైడ్ కాలువలు లేక చిన్నపాటి వర్షం వచ్చిన వర్షపు నీరు కుంటల వల్లే కాలనీలో ఉంటు న్నాయి.ఈ వర్షాకాలం దోమ కాటు వల్ల సీజన్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. కావున వెంట నే ఎస్సీ కాలనీలో సైడ్ కాలువలు ఏర్పాటు చేసి మురికి నీరు నిలబడకుండా చేయాలి. అలాగే ప్రభుత్వం నిర్మించిన నీటి ట్యాంకులు వృధాగా ఉన్నాయి. ట్యాంకు పక్కలో ఉన్న బోరు మరమ్మత్తులు చేసి ప్రభుత్వ ఏర్పాటు చేసిన నీటి ట్యాంకులు నీరు అందించాలి,కాలనీ వ్యాప్తంగా వీధిలైట్లు లేక సికటి పడిందంటే కాలనీవాసులు ఇండ్లలో నుంచి బయటికి రావాలంటే భయ భ్రాంతులు చెందుతున్నారు. ఎందుకంటే కాలని వ్యాప్తంగా ఎక్కడ చూసినా కంపచెట్లు వేపుగా పెరిగి ఆ కంపచెట్ల నిండా విషపురుగులు (పాములు) తిరుగుతుండడంతో చీకటి పడితే కాలనీ వాసులు బయటకు రావాలంటే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున వెంటనే వీధిలైట్లు బిగించి కాలనీలో ఉన్న కంపచెట్లు తొలగించి కాలనీవాసులు ఆదుకోవాలని చెప్పి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కోరుతున్నాం. లేనిపక్షంలో కాలనీవాసులతో కలిసి మండలంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ఆందోళన చేయాల్సి వస్తుందని సంబంధిత అధికారులను హెచ్చరిస్తూ సచివాలయం వద్ద నిరసన చేయడం జరిగినది. ఈ కార్యక్రమం లో వెంకటశివ,ఓ.ఓబులపతి, నడిపి నారాయణ, వెంకటేష్,పాండు, నాగరాజు, ప్రభాకర్, నారాయణ, లక్ష్మీనారాయణ తదితరులు.

# 'సూపర్‌ఫుడ్'గా కొబ్బరి ప్రయోజనాలు ఎన్నో..!

**(02 సెప్టెంబర్ "ప్రపంచ కొబ్బరి దినోత్సవం" సందర్భంగా)**

వృక్షశాస్త్రం ప్రకారం, కొబ్బరి ఒక విత్తనపు గింజ, నట్ మాత్రమే కాకుండా ఒక సువాసన, అద్భుత ఔషధ గుణం కలిగిన పండుగా కూడా పరిగణించబడుతుంది. ఇలాంటి విత్తనపు గింజ, పండుగా కూడా ఉపయోగపడే వ్యవసాయ ఉత్పత్తులు "డ్రూప్" వర్గంగా కూడా వర్గీకరిస్తారు. అత్యంత పోషక విలువలు కలిగిన కొబ్బరిని "సూపర్‌ఫుడ్"గా భావిస్తారు. కొబ్బరి ప్రాధాన్యాన్ని గుర్తించిన "ఏసియా పసిఫిక్ కొకోనట్ కమ్యూనిటీ" చొరవతో ప్రతి ఏట 02 సెప్టెంబర్ రోజున "ప్రపంచ కొబ్బరి దినోత్సవం" లేదా "వరల్డ్ కోకోనట్ డే" పాటించడం ఆనవాయితీగా వస్తోంది. కొబ్బరి ఉత్పత్తులు ఆర్థిక, సామాజిక, పర్యావరణ ప్రాధాన్యత ను కలిగి ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏట 12 మిలియన్ హెక్టార్లలో 67 బిలియన్ల కొబ్బరిని దాదాపు 90కి పైగా దేశాలు ఉత్పత్తి చేస్తున్నాయి. అత్యధికంగా కొబ్బరికాయలను ఇండోనేషియా పండిస్తుండగా, మూడవ అతి పెద్ద ఉత్పత్తి నమోదు చేస్తున్న దేశంగా భారత్‌కు పేరుగాంచింది.

**కొబ్బరికాయల బహుళ ప్రయోజనాలు:**
ఆంటీ-వైరసల్, ఆంటీ-మైక్రోబియల్, ఆంటీ-ఫంగల్ ధర్మాలు కలిగిన కొబ్బరిలో పీచుపదార్థాలు, విటమిన్ బి6, ఖనిజ లవణాలు (ఐరన్, మాంగనీస్, మెగ్నీషియం, జింక్, సెలెనియం, ఫాస్పరస్ లాంటి) మెండుగా ఉంటాయి. ఉష్ణమండల ప్రాంతాల్లో పండే కొబ్బరిని ఉపయోగించి "పినా కొలాడ" అనబడే పానీయాన్ని కూడా తయారు చేస్తారు. కొబ్బరి పాలతో ఐస్‌క్రీమ్స్, సాసులు, పచ్చళ్లు, స్వీట్స్, సోప్స్ కూడా తయారు చేస్తారు. కొబ్బరి నీళ్లతో బహుళ ప్రయోజనాలను పొందవచ్చు. కొబ్బరి నూనెను వంటల్లో, చర్మ - కేశాల సౌందర్యానికి ఉపయోగిస్తారు. కొబ్బరిలో అత్యంత ప్రయోజనకర "మీడియం-చైన్ ట్రైగ్లిజరైడ్స్" ఉండడం వల్ల బరువు అదుపు చేయడం, సులభంగా జీర్ణం కావడం, చర్మాన్ని మృదువుగా ఉంచడం, కేశాలకు మేలు చేయడం లాంటి ప్రయోజనాలు కలుగుతాయి. కొబ్బరి పెంకులతో చార్‌కోల్, బయోఫ్యుయల్, కుండలు చేయడం కూడా జరుగుతుంది. కొబ్బరి పీచును పరుపులు, డోర్‌మ్యాట్స్, తాళ్లు లాంటి ఉత్పత్తులు కూడా తయారు చేస్తారు. కొబ్బరిలో ఉన్న అరుదైన లారిక్ ఆమ్లం ఔషధంగా పని చేస్తుంది. కొబ్బరి ఆకులతో బుట్టలు, చీపుర్లు, చాపలు కూడా తయారు చేయడం జరుగుతుంది. ప్రపంచ కొబ్బరి దినోత్సవం వేదికగా కొబ్బరి సాగులో సవాళ్లు, కొబ్బరి ఆధార కార్యక్రమాలు, చర్చలు, వంటల పోటీలు, పరిశోధనలు, కొబ్బరి ఆధార పరిశ్రమల గురించి అవగాహన కల్పించడం జరుగుతుంది. కొబ్బరి కాయలను పూజలో పరమ పవిత్రంగా ఉపయోగిస్తారు. ఇష్టదైవానికి కొబ్బరికాయ కొట్టి నైవేద్యంగా సమర్పిస్తారు.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి .

## సున్నిమర్కజీ మీలాద్ కమిటీ ఆధ్వర్యంలో ఇస్లామిక్ టాలెంట్ టెస్ట్

**వందలాదిగా హాజరైన విద్యార్థులు**





**కరీంనగర్, సెప్టెంబర్ 01:-**రబివుల్ అవ్వల్ మాసం సందర్భంగా మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్క రించుకొని ఆదివారం పట్టణంలోని గ్రీన్ ల్యాండ్ హై స్కూల్, పాపులర్ హైస్కూల్లో.. సున్ని మర్కజి మీలాద్ కమిటీ కరీంనగర్ అధ్యక్షుడు హాఫీజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి యూసుఫ్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు మహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్ర పై, దీని ఇస్లామిక్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. అబ్దుల్ కరీం జాహెద్ పర్యవేక్షణలో జరిగిన ఈకార్యక్రమానికి దాదాపు 300మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సయ్యద్ హబీబుద్దీన్ ఖాద్రీ మాట్లాడుతూ సున్ని మర్కజీ మిలాద్ కమిటీ కరీంనగర్ ఆధ్వర్యంలో మహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్రను రాబోయే తరాలకు, యువతకు తెలపాల్సిన బాధ్యతను విద్యార్థుల మేదస్సు పెంచేందుకు టాలెంట్ టెస్ట్ నిర్వహించామన్నారు. వారసత్వంగా మహమ్మద్ ప్రవక్త జీవితాన్ని భవిష్యత్తు తరాలకు చెప్పాల్సిన బాధ్యత ప్రతి ముస్లింపై ఉందన్నారు. నేటి కంప్యూటర్, స్మార్ట్ ఫోన్ యుగంలో యువత, విద్యార్థులు పెడదారిన పట్టకుండా, చెడు వ్యసనాల బారిన పడకుండా మహమ్మద్ ప్రవక్త జీవిత సూత్రాలు చెప్పారని, వాటిని కుల, మతాలకు అతీతంగా తెలియజేయాల్సిన అవసరం ఖచ్చితంగా ఉందన్నారు. టాలెంట్ టెస్ట్ రాసిన విద్యార్థులకు త్వరలో బహుమతులు ప్రధాన కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సున్ని మర్కజి మీలాద్ కమిటీ సభ్యులు అబ్దుల్ కరీం జాహెద్, మౌలానా అబుల్ కలాం మిస్బాహి, సయ్యద్ హబీబుద్దీన్ ఖాద్రి, సయ్యద్ సలీముల్లా ఖాద్రి, సయ్యద్ రహ్మతుల్లా ఖాద్రి, సయ్యద్ బిలాలుద్దీన్ ఖాదిరి, తఖీఉల్లా ఖురేషి, సయ్యద్ తౌఖీర్, సయ్యద్ షాదాబ్ ఖాద్రి, సయ్యద్ బిలాల్, సయ్యద్ ఫాజిల్, ఉమర్ ఖాద్రి, మహమ్మద్ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్




**ఏలూరు జిల్లా :**సామాజిక పెన్షన్లకు శ్రీకారం చుట్టింది తెలుగుదేశమే.దేశంలో ఎక్కడ లేనివిధంగా ఏపీలో అధిక శాతంలో పెన్షన్లు - వైసిపి హయాంలో మాదిరిగా పెన్షన్ పెంపులో మోసం చేయలేదు - ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్ పెంపు- పెన్షన్ల విషయంలో వైసిపి దిగజారుడు రాజకీయం చేస్తుంద- వైసిపి అనేది మాయ మాటల పునాదులపై స్థాపించిన పార్టీ- అర్హత గల ప్రతి ఒక్కరికీ పెన్షన్ ఇవ్వాలన్నదే కూటమి ప్రభుత్వం లక్ష్యం- రీ వెరిఫికేషన్ లో ఏ ఒక్కరికీ పెన్షన్ విషయంలో అన్యాయం జరగదు- ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తున్నాం- వైసిపి అబద్ధ ప్రచారాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్సామాజిక పెన్షన్లకు శ్రీకారం చుట్టిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అన్నారు.1984 మొదలైన రూ. 30తో అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు పెన్షన్లు ప్రారంభించారని ఆయన గుర్తుచేశారు.చింతలపూడి నియోజకవర్గమైన కామవరపుకోట మండలం కొండగూడెం గ్రామంలో సోమవారం ఉదయం సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్దేశి ఎమ్మెల్యే రోషన్ కుమార్ మాట్లాడుతూ 2019నుంచి 2024వరకు సీఎంగా ఉన్న జగన్మోహన్ రెడ్డి వెయ్యి రూపాయలు పెంచి రూ 3000చేస్తానని చెప్పి, ఏడాదికి రూ 250చొప్పున పెంచారని అన్నారు. అయితే పెన్షన్ రూ 4000 చేస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం వెంటనే రూ 1000పెంచి నాలుగు వేల రూపాయలు చేసారని, వైసిపి మాదిరిగా మోసం చేసి, ఏడాదికి రూ 250చొప్పున పెంచలేదని ఎమ్మెల్యే రోషన్ కుమార్ పెన్షనర్లకు వివరించారు. అలాగే వికలాంగ పెన్షన్లు రూ 3000నుంచి రూ 6000, సంపూర్ణ వైకల్యం ఉంటె రూ 5000నుంచి రూ 15000చేసి, కూటమి ప్రభుత్వం పూర్తి భరోసా కల్పించిందని ఎమ్మెల్యే రోషన్ కుమార్ చెప్పారు. అయితే రీ వెరిఫికేషన్ పేరుతొ పరిశీలించి సర్టిఫికెట్లు ఇస్తూ, ఒకవేళ ఎక్కడైనా తేడా జరిగితే మళ్ళీ అప్పీల్ చేసుకోమని అవకాశం కల్పించిన విషయం గుర్తుంచుకోవాలని ఆయన అన్నారు. అయితే దీనిపై గత 15రోజులుగా పెన్షన్ పోయింది, పెన్షన్ తీశారు అంటూ వైసిపి వాళ్ళు దుష్ప్రచారం చేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. కూటమి ప్రభుత్వానికి ఓటు వేయడం వలన చంద్రబాబు, పవన్ కళ్యాణ్ పెన్షన్ తీసేశారని వైసిపి దిగజారుడు రాజకీయం ఆడుతూ, పెన్షనర్లను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆయన వైసిపి తీరుని ఎండగట్టారు.వెరిఫికేషన్ చేసి అర్హత గల ప్రతిఒక్కరికీ కూటమి ప్రభుత్వం పెన్షన్ ఇస్తుందని, ఎవరికీ అన్యాయం జరగదని ఆయన స్పష్టం చేసారు. ఇది మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వం అని ఆయన అన్నారు. వైసిపిలో పెన్షన్లు అదనంగా పెంచలేదు సరికదా ఉన్నవి తీసేస్తే, కూటమి ప్రభుత్వం వచ్చాక ఇంటిపెద్ద మరణిస్తే వెంటనే అతడి భార్యకు పెన్షన్ ఇచ్చామని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు అభివృద్ధి సంక్షేమం కొనసాగిస్తుందని రానున్న రోజుల్లో మరింత రాష్ట్ర అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి తో పాటు డిప్యూటీ సీఎం ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధికారులతో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు,

## భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులు పునరుద్ధరించాలి




**ఏలూరు జిల్లా :**భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధించాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ బిల్డింగ్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) చింతలపూడి ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు స్థానిక మార్కెట్ యార్డ్ నందు ముఖ్యమంత్రి కి పోస్ట్ కార్డు ఉద్యమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం ఏలూరు జిల్లా సమితి కార్యదర్శి చేపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు సంక్షేమ బోర్డును పునరుద్ధం చాలని పెండింగ్లో ఉన్న 42 వేల క్లైమ్లను పరిష్కరించాలని భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని కోరుతూ ఏఐటీ యూసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టా మని దాన్లో భాగంగా ఈరోజు చింతలపూడిలో భవన నిర్మాణ కార్మికుల చేత పోస్ట్ కార్డు ఉద్యమం ప్రతి గ్రామంలో నిర్వహి స్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి తుర్లపాటి బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో వేలా దిమంది సభ్యత్వంతో కూడిన సంక్షేమ బోర్డును పరిరక్షిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి ఇప్పటికి 14 మాసాలు కావస్తున్నా సంక్షే మ బోర్డుపై కూటమి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోక పోవడం దారుణం అన్నారు తక్షణం సంక్షేమ బోర్డును పునరు దించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్య క్రమం లో చింతలపూడి భవన నిర్మాణ కార్మికులు జూపూడి వసంత కొలుకు పాము శ్రీను చంద్రు కృష్ణ బజార్ కృష్ణ వెంకటరమణ మాదాసు రాజారావు కొమ్మన గోపి తదితరులు పాల్గొన్నారు

## ప్రజల సొమ్ము దుర్వినియోగం చేస్తూ రుషికొండపై ప్యాలెస్ కట్టుకున్నాడు దగ్గుపాటి



**అనంతపురం :**గతంలో 7కోట్లు ఆదాయం వచ్చే చోట.. 30లక్షల ఖర్చు వచ్చేలా చేశాడుజగన్ రెడ్డిపై అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విమర్శలుచేశారు 9, 31వ డివిజన్లు, రుద్రంపేట పంచాయతీ చంద్రబాబు నగర్ లో పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే దగ్గుపాటిఇంటింటికీ వెళ్లి పింఛన్లు స్వయంగా అందజేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి, జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ పింఛన్ దారులతో మాట్లాడి వారి కష్టసుఖాలు తెలుసుకున్న ఎమ్మెల్యే దగ్గుపాటి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలస్వామి, అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు.1వ తేది ఇంటి వద్దకే పింఛన్లు అందించడంపై హర్షం వ్యక్తమవుతోందని ఎమ్మెల్యేఅర్బన్ నియోజకవర్గంలోనే ప్రతి నెల 12.72కోట్ల పింఛన్లు అందిస్తున్నాంజిల్లాలో 125కోట్ల రూపాయలు పింఛన్లు అందిస్తున్నాంఅధికారంలోకి వచ్చిన వెంటనే 5కీలక హామీలు నెరవేర్చాం పింఛన్ల పెంపు, మెగా డీఎస్సీ, అన్న క్యాంటీన్లు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు వంటివి చేశామని తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి 15వేలు ఆర్థిక సాయం చేశామని ఆగష్టు 15నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాం ఏడాదిలోనే 10లక్షల కోట్ల పెట్టుబడులు, 10లక్షల ఉద్యోగాలు కల్పించా అని దగ్గుపాటి తెలిపారు రానున్న నాలుగేళ్లలో 30లక్షల ఉద్యో గాలు కల్పిస్తామని హంద్రీనీవా కాల్వ వెడల్పు చేసి రెట్టింపు స్థాయిలో నీరు తెస్తున్నామన్నారు ఇప్పుడు శ్రీశైలం నుంచి కుప్పం వరకు నీరు తీసుకెళ్లామని జగన్ రెడ్డి పాలనలో కనీసం తట్టెడు మట్టి ఎత్తలేదుఅక్టోబర్ 2నాటికి డపింగ్ యార్డ్ ను తరలిస్తాం అనంతపురాన్ని రాష్ట్రంలోనే నెంబర్-1 గ నిలుపుతామని రుషికొండ నుంచి ప్రభుత్వం నెలకు 7కోట్ల ఆదాయం వచ్చేదని ఇప్పుడు తన రాచరికపు పాలన కోసం ప్యాలెస్ కట్టుకున్నాడని దాని వలన 30లక్షల ఖర్చు అదనపు భారమవుతోందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు

## పెన్షన్ డబ్బులతో సచివాలయ లైన్ మెన్ పరార్ పోలీసులకు ఫిర్యాదు

**మదనపల్లి :** కురబలకోట మండలంలో వృద్ధులు, వికలాంగులకు ప్రభుత్వం అందజేసే పింఛన్ డబ్బులతో ఉద్యోగి పరారైన సంఘటన అన్నమయ్య జిల్లాలో చోటు చేసుకొంది. కురబలకోట ఎంపీడీఓ గంగయ్య తెలిపిన సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. అంగళ్లుకు చెందిన వెంకటేష్.కురబలకోట మండలం తెట్టు సచివాలయంలో లైన్ మెన్ గా పనిచేస్తున్నాడని అయితే ఎన్టీఆర్ భరోసా సామజిక పింఛన్ల పంపిణీలో భాగంగా తెట్టు దళితవాడను వెంకటేష్ కు అప్పగించారు. మొత్తం 80మందికి పైగా లబ్ధిదారులకు 4.90లక్షల రూపాయలు సోమవారం ఉదయం పంపిణీ చేయాల్సి ఉండగా ఆ డబ్బు తీసుకొన్న వెంకటేష్ పంపిణీ చేయకుండా పరారైనట్లు అధికారులు నిర్ధారించారు. ఈ విషయాన్ని జిల్లా అధికారులకు ఇప్పటికే సమాచారం ఇచ్చామని.ఈ విషయంపై ముదివేడు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఎంపీడీఓ వెల్లడించారు. లబ్ధిదారులకు పింఛను పంపిణీకి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

## పుట్లూరు మండల కేంద్రంలో కొనసాగుతున్న 98వ అన్నదాన కార్యక్రమం



**అనంతపురం :**పుట్లూరు మండలంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి దగ్గర 98వ సోమవారం అన్న ప్రసాద కార్యక్రమం ఘనంగా కొనసాగుతుందని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి నూతన ఆలయ కమిటీ సభ్యులు తెలి పారు మండలంలోని ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర ఉన్నటువంటి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి దగ్గర 98వ సోమవారం అన్నదాన కార్యక్రమం చేయడం జరిగి నది. ఈ కార్యక్రమం ఈ గుడిని అభివృద్ధి చేయడానికి జరుగుతున్నదని. దాతలు కొంతమంది సహకరించి ఈ కార్యక్రమానికి ఘనంగా కొనసాగే తట్టు చూస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో దాతలు ఆర్. ఓబులేసు,ఎం వి సుబ్బయ్య, మానుకిందోళ్ళ వెంకటేష్ మరియు భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కో కన్వీనర్ కుందు శ్రీనివాసుల రెడ్డి ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం చాలా ఆనందంగా ఉందని సింగనమల బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కుందు శ్రీనివాస్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు మండ కేంద్రానికి వివిధ గ్రామాల నుండి రైతులు వ్యవసాయ కూలీలు ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొని సహకరిస్తున్నారని తెలిపారు.

## ప్రగడవరం గ్రామంలో ఒక మహిళ వద్ద నాటు సారా స్వాధీనం అరెస్టు చేసిన ప్రొబి షన్అధికారులు



**ఏలూరు జిల్లా :** డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ ,ఏలూరు శ్రీమతి. బి.శ్రీలత , అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ మరియుఎక్సైజ్ , ఎన్ఫోర్స్మెంట్ , ఏలూరు శ్రీ. కె.వి.ఎన్.ప్రభు కుమార్ , మరియు డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ %డ% ఎక్సైజ్ ఆఫీసర్, ఏలూరు జిల్లా , ఏలూరు శ్రీ. ఏ.ఆవులయ్య వారి ఆదేశాలు ప్రకారము చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో , ఎక్సైజ్ స్టేషన్ అధికారులు మరియు సిబ్బంది ప్రగఢవరం గ్రామము లో ఎక్సైజ్ నేరములు కొరకు దాడులు నిర్వహించగా వేముల కోటేశ్వరమ్మ వద్ద నుండి (01) లీటరు నాటు సారాయి ను స్వాధీన పరచుకొని ఆ మహిళ పై కేసు నమోదు చేయడమైనది ఈ దాడులలోస్థానిక చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ ఎస్. ఐ.లు అబ్దుల్ ఖలీల్ , జె.జగ్గారావు మరియు సిబ్బంది పాల్గొన్నారని సి.ఐ.పి.అశోక్ తెలిపినారు.

## బోగోల్లో పడమటి వీధిలో ఏర్పాటుచేసిన గణేష్ మండపం వద్ద ప్రత్యేక కుంకుమ పూజలు



**ఏలూరు జిల్లా :**
లింగపాలెం మండలం బోగోలు గ్రామంలోని పడమట వీధిలో ఏర్పాటుచేసిన గణేష్ విగ్రహా గ్రా మండపం వద్ద ప్రత్యేకంగా మహిళలు కుంకుమ పూజ నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు మొనగాల చిన్నిలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన సమీక్ష సమావేశంలో మంత్రులు, సహచర ఎమ్మెల్యేలతో కలసి పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేని





**అనంతపురం :**అనంతపురం జిల్లా కేంద్రంలో ఈ నెలలో జరిగే ముఖ్యమంత్రి పర్యటన బహిరంగ సభ సూపర్ సిక్స్, సుపర్ హిట్ సభ ఏర్పాట్ల కోసం అనంతపురం ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ లో జరిగిన సమీక్ష సమావేశంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి టీజీ భరత్, జిల్లా మంత్రులు పయ్యావుల కేశవ్, ఎస్ సవితమ్మ జిల్లా ఎమ్మెల్యేలు, టీడీపీ నాయకులతో కలసి పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ముఖ్యమంత్రి పర్యటన దృష్ట్యా జిల్లా కేంద్రంలో బహిరంగ సభ జరిగే రోజున భారీ వాహనాలను పట్టణంలోకి అనుమతించకుండా వేరే దారుల్లో మల్లించాలని, అలాగే సభ విజయవంతం కోసం అందరూ పనిచేయాలని కోరిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు

## సీజనల్ వ్యాధులు రాకుండా వైద్య సిబ్బంది, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలి... శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్.



**ఏలూరు జిల్లా**
:చింతలపూడి పట్టణ ఆరోగ్య కేద్రం లో జరిగిన అభివృద్ధి సంఘ సమావేశానికి ముఖ్య అతిధి గా పాల్గొన్న అయన పట్టణ ఆరోగ్య కేంద్రానికి చైర్మన్ గా సొంగా యేసుపాదం ను నియమించారు, ఈ కార్యక్రమం లో శాసన సభ్యులు ఏఎన్ ఎం.లతో, ఆశా వర్కర్ లతో ముఖాముఖీ నిర్వహించి ప్రజల్లోకి వెళ్తున్నప్పుడు వాళ్ళ నుంచి వచ్చే స్పందన ఎలా ఉంది, మీ సమస్య లు ఏంటి అని అందరిని అడగడం జరిగింది, వైద్యాధికారి దా. గీత మాట్లాడుతూ.. మాకు హాస్పిటల్ కు కావాల్సిన బిల్డింగ్ లేదు, ఏర్పాటు చేయగలరు అని శాసన సభ్యులవారిని అడగగానే కమిషనర్ గారు రెస్పాండ్ అయ్యి ఆల్రెడీ బిల్డింగ్ కావాల్సిన ఫండింగ్ వచ్చింది త్వరలో నూతన హాస్పిటల్ భవనం ఏర్పాటు చేస్తాము అన్నారు, గైనకాలజిస్ట్ లు కూడా ఏరియా హాస్పిటల్ లో అందుబాటులో ఉన్నారు, అని కూడా తెలియజేసారు.ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు, కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## ఆయన మంత్రి వర్గంలో పని చేయడం నా అదృష్టం ఎమ్మెల్యే పరిటాల సునీత



**అనంతపురం :**ముఖ్యమంత్రి చంద్రబాబుని చూసి ఎన్నో నేర్చుకున్నానని ఆయన నాకు రాజకీయ గురువు లాంటి వారని ఎమ్మెల్యే పరిటాల సునీతఅన్నారు సీఎంగా చంద్ర బాబు 30ఏళు పూర్తి చేసుకున్న సందర్భంగా సంబరాలు జరుపుకున్నారు చంద్రబాబు స్ఫూర్తితోనే రాప్తాడు అభివృద్ధి చేస్తున్నామన్న చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నేను ఐదేళ్ల పాటు మంత్రిగా పని చేయడం అదృష్టంగా భావిస్తున్నానని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసి మూడు దశాబ్దాలైన సందర్భంగా ఆమె అనంతపురంలో సంబరాలు చేసు కున్నారు. తన క్యాంపు కార్యాలయంలో రాప్తాడు నియోజకవర్గ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. రాప్తాడు నియోజకవర్గ ప్రజల తరుపున ముఖ్యమంత్రి చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రబాబు సీఎంగా తొలిసారి బాధ్యతలు చేపట్టి నేటితో 30 ఏళ్లు పూర్తైందని.తెలుగు నేలపై 4 సార్లు సీఎంగా పనిచేసిన ఏకైక వ్యక్తి చంద్రబాబు అన్నారు ఇది రానున్న రోజుల్లో ఎవరూ సాధించలేని ఘనత అన్నారు తన జీవితంలో ఎన్నో సంక్షేభాలు,అవరోధాలు ఎదుర్కొని నిలబడ్డారని పార్టీ కూడా ఎన్నో సంక్షోభాలు చూసినా ఆయన చాణిక్యతతో మళ్లీ విజయాల్ని అందించారన్నారు.హైదరాబాద్ లాంటి మహానగరాని కి అంత కీర్తి ఉందంటే అది చంద్రబాబు ఘనతేనన్నారు.ఆరోజు హైటెక్ సిటి నిర్మించకపోయి ఉంటే హైదరాబాద్ పరిస్థితి మరోలా ఉండేదన్నారు. మొదటి నుంచి యువత కొత్త మార్గంలో వెళ్లేలా చూస్తున్న నాయకుడు చంద్రబాబు అన్నారు. చిన్నపిల్లాడి దగ్గర నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరికీ చంద్రబాబే స్ఫూర్తిగా ఉంటారన్నారు.టెక్నాలజీతో ఏమైనా సాధించవచ్చని మొదటి నుంచి నమ్మారని.ఇప్పుడు వ్యవసాయంలోకి కూడా టెక్నాలజీని తీసుకొచ్చి కొంత పుంతలు తొక్కిస్తున్నారన్నారు.ఆ రోజు డ్రిప్పు, స్ప్రింక్లర్లను రాష్ట్రానికి పరిచయం చేశారని ఇప్పుడు డ్రోన్ ల ద్వారా పిచికారి చేసే విధానాన్ని తీసుకొచ్చారన్నారు.ఇలా అనేక నిర్ణయాలు, అంశాలు ఆయన నుంచి స్ఫూర్తి పొందానన్నారు. తనను రాజకీయంగా ప్రోత్సహించిన ఆయన.ఏ కష్టం వచ్చినా వెన్నంటే నిలిచారన్నారు.రాజకీయాల్లో కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాకు గురువులాంటివారనిఎమ్మెల్యే సునీత అన్నారు.

## రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి సిపిఐ డిమాండ్



**తాడిపత్రి :**మండల కేంద్రంలోని నారాయణ స్వామి కాలనీలో సోమవారం ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు, సిపిఐ మండల కార్యదర్శి జూటూ రు మహమ్మద్ రఫీ అధ్యక్షతన రైతుల కోరికల దినోత్సవం సందర్భంగా తాడిపత్రి నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు ఓబిరెడ్డి చేతుల మీదుగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకట రాముడు యాదవ్ , సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు, మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ మాట్లాడుతూకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారు. పాలకులు అధికారంలోకి రాకముందు రైతే రాజు రైతు లేనిదే రాజ్యము లేదు అనిగొప్ప,గొప్పమాటలు చెప్పడం అధికారంలోకి వచ్చిన తర్వాత చెప్పిన అ మాటలుఅన్ని నీటి మూటలుగా మారుతున్నాయి అందువలన రైతులు ప్రతియేటా అప్పుల ఊపులో కూరుకుపోయి ఆత్మహత్యల వైపు మల్లుతున్నారు ప్రతి సంవత్సరం సాగు విస్తీర్ణం కూడా తగ్గిపోతున్నది ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ సమస్యల పైన పూర్తిగా దృష్టి పెట్టి రైతన్న డిమాండ్లను తక్షణమే అమలు చేయాలన్నారు.కేంద్ర ప్రభుత్వం రూపొందించిన విద్యుత్ చట్టం 2022ను ఉపసంహరించాలి. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ విద్యుత్ మోటార్లకు, స్మార్ట్ మీటర్లు బిగించే పక్రియను రద్దు చేయాలి. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో హామీ లు ప్రతి రైతుకు 20 వేల రూపాయలు సాగు సాయం వెంటనే అందించాలని, పంటలు నష్టపోయిన రైతులం దరికీ పంట నష్ట పరిహారం అందించాలని, నకిలీ విత్తనాలు, ఎరువులు, అమ్మే వ్యాపారులపై కఠిన చర్యలు చేపట్టేలా చట్టాలు రూపొందించాలని ఏపీ రైతు సంఘం ద్వారా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు నీలూరు లక్ష్మయ్య, సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డె రాముడు, చేనేత మండల కార్యదర్శి బండారు రాఘవ, సిపిఐ పట్టణ కార్యదర్శి కుల్లాయి రెడ్డి, నియోజకవర్గ రైతు సంఘం కార్యదర్శి ఆదినారాయణ యాదవ్, సిపిఐ నాయకులు నబి రసూల్, గరిడీ శివన్న రామ సుబ్బారెడ్డి, సురేష్ వెంకట రమణయ్య, మాబు పీరా, రమేష్ పాల్గొన్నారు.

## కళ్యాణదుర్గం ఎమ్మార్పీఎస్ తాలూక అధికార ప్రతినిధి అనుంపల్లి రామన్నను పరామర్శించిన ఎమ్మార్పీఎస్. ఎంఎస్పి నాయకులు



**అనంతపురం :**మందకృష్ణ మాదిగ కమిటీ అధికార ప్రతినిధి శెట్టూరు మండలం అనుంపల్లి రామన్నను పరామర్శించిన నాయకులుగత వారంరోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారని.సెట్టూరు నుండి కళ్యాణదుర్గం వెళ్తున్న సమయంలో వీధి కుక్కలు అకస్మాత్తుగా బైకు ముందుకు రావడంతో బైక్ అదుపుతప్పి ఆయన కిందపడినట్లు తెలిసింది. ఈ ఘటనలో ఆయనకు గాయాలు కావడంతో స్థానికులు వెంటనే సహాయ సహకారాలు అందించి వైద్య సేవలు అందించారని ఈ సమాచారం తెలిసిన వెంటనే ఎమ్మార్పీఎస్ నేతలు, మందకృష్ణ మాదిగకమిటీ సభ్యులు చురుకుగ .స్పందించారు.రామన్న నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించి ధైర్యం చెప్పారు. త్వరితగతిన కోలుకోవాలని కోరుతూ స్నేహపూర్వకంగా మాట్లాడారు.ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం సీనియర్ నాయకులు గోవిందప్ప.ఎంఎస్పి తాలూకా అధ్యక్షులు .తిప్పే స్వామి ఎమ్మార్పీఎస్ తాలూకా ఇన్‌చార్జీలు రాయుడు జాకీ. పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ.మందకృష్ణ మాదిగ ఆలోచనలకు కట్టుబడి ఉన్న రామన్న సామాజిక ఉద్యమాల కోసం ఎప్పుడూ ముందుంటారని. ఇలాంటి విపరీత పరిస్థితుల్లో ఆయన ధైర్యం కోల్పోకుండా మాకు ఆదర్శంగా నిలుస్తున్నారు. త్వరగా కోలుకుని మళ్లీ ఉద్యమాలలో పాల్గొనాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాంఅని పేర్కొన్నారు.రామన్న ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగానే ఉందని వైద్యులు వెల్లడించారు.ఆయన త్వరలోనే పూర్తిగా కోలుకుని మళ్లీ ప్రజాసేవలో పాల్గొంటారని విశ్వాసం వ్యక్తం చేశారు

## ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న జిల్లా ఎస్పీ



**కర్నూలు :**విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్
ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 90 ఫిర్యాదులు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన ... జిల్లా ఎస్పీ.కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ గారి క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 90 ఫిర్యాదులు వచ్చాయి.
వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...1) కర్నూలు ఎమ్మార్వో ఆఫీసులో కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి కుర్వ ఓం సుంకన్న రూ. 2 లక్షలు తీసుకొని మోసం చేశాడని కర్నూలు, గీతానగర్ కు చెందిన అరుణ ఫిర్యాదు చేశారు.
2) వాచ్ మెన్ లు , కూలీ పనులు చేసే వ్యక్తుల నుండి కర్నూలు కు చెందిన అప్సర్ భాషా చిట్టీ ల వ్యాపారం చేస్తూ రూ. 7 లక్షల 93 వేలు కట్టించుకుని మోసం చేశాడని కర్నూలు , వీకర్ సెక్షన్ కాలనీకి చెందిన లక్ష్మీదేవి, హరికృష్ణ , పద్మావతి, వరలక్ష్మీ, మహిలక్ష్మీ లు ఫిర్యాదు చేశారు.
3) నేను పేయింటింగ్ పని చేస్తున్నాను. కాస్ ఫౌండేషన్ పేరుతో కొంగనపాడు గ్రామంలో అటెండర్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి కర్నూలు లో ఒక వ్యక్తి రూ. 4 లక్షలు తీసుకొని మోసం చేశాడని కల్లూరు మండలం, ఉలిందకొండ గ్రామానికి చెందిన అశోక్ ఫిర్యాదు చేశారు.
4) సి. బెళగల్ మండల కేంద్రంలోని బాలికల హైస్కూల్ లో నా కుమారుడికి కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి జొన్న గిరికి చెందిన రాజు రూ. 2 లక్షల 50 వేలు తీసుకొని మోసం చేశాడని గుడూరు పట్టణం కు చెందిన ప్రభాకర్ ఫిర్యాదు చేశారు.
5) ఆస్తులు తీసుకున్నారు. కాని అన్నం పెట్టకుండా కుమారుడు, చిన్న కోడలు ఇబ్బందులకు గురి చేస్తున్నారని న్యాయం చేయాలని కర్నూలు, బాలజీ నగర్ కు చెందిన బి.సి రామలింగం ఫిర్యాదు చేశారు.
6) కర్నూలు, బళ్ళారి చౌరస్తాలో ఉన్న టివిఎస్ క్రెడిట్ లో రూ. 2 లక్షల హ్యాండ్ లోన్ తీసుకున్నాను. మొత్తం 36 కంతులు కట్టాను. చివరి కంతు రూ. 7 వేల 5 వందలు ఎజెంట్ వంశీకృష్ణ కి ఇచ్చినా కూడా కట్టకుండా మోసం చేశాడని కర్నూలు , గనీగల్లీకి చెందిన షబ్బీర్ ఫిర్యాదు చేశారు.
7) మా నాన్న కు ఇద్దరు భార్యలు. చిన్న భార్య కుమారులైన మహేష్ ,రాజు, ప్రసాద్ లు కలిసి నా ఆస్తి ని కూడా ఆక్రమించుకోవాలని, దుర్భాషలాడి నా తల్లి ప్రమీల ను దారుణంగా కొట్టారని వారి పై చర్యలు తీసుకోవాలని క్రిష్ణగిరి మండలం, పులి చెర్ల గ్రామానికి చెందిన మధు ఫిర్యాదు చేశారు.
ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు హామీ ఇచ్చారు.
ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్ , సిఐ లు పాల్గొన్నారు.

## మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ (మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ & సైన్స్) మొదటి సంవత్సర విద్యార్థులకు ఎన్.సి.సి ఉపయోగాలు, కెరీర్ డెవలప్మెంట్ పై అవగాహన కార్యక్రమం



**మదనపల్లి :**మదనపల్లె సమీపం లోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ (మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్) మొదటి సంవత్సర విశ్యార్థుల కోసం యెన్.సి.సి యొక్క ఉపయోగాలు మరియు కెరీర్ డెవలప్మెంట్ పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిత్తూరులోని 35-ఆంధ్ర బెటాలియన్ యెన్.సి.సి కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ యెన్.వి మోనిష్ మరియు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ లోగనాథన్ పాల్గొన్నారు. కార్యక్రమం లో కల్నల్ యెన్.వి మోనిష్ మాట్లాడుతూ విద్యార్థులలో క్రమశిక్షణ, నాయకత్వం, బృంద స్ఫూర్తి మరియు సామాజిక బాధ్యతను పెంపొందించడంలో యెన్. సి. సి కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లకు, యెన్.సి.సి. లో పాల్గొనడం వ్యక్తిత్వ వికాసాన్ని పెంచడమే కాకుండా రక్షణ మరియు కార్పొరేట్ రంగాలలో గణనీయమైన కెరీర్ ప్రయోజనాలను అందిస్తుంది అని ఆయన అన్నారు. యెన్.సి.సి క్యాడెట్లు రక్షణ సేవలలో ప్రత్యేక కోటాలు, స్కాలర్‌షిప్‌లు, నాయకత్వ శిక్షణ, సాహస శిబిరాలు మరియు సామాజిక సేవా కార్యకలాపాలు వంటి అవకాశాల నుండి ప్రయోజనం పొందుతారని, ఇవి వారి వృత్తిపరమైన వృద్ధికి విలువను జోడిస్తాయిఅనిఅన్నారు.బాధ్యతాయుతమైన పౌరులుగా మరియు దేశ భవిష్యత్తు నాయకులుగా మారడానికి యెన్.సి.సి ని ఒక మార్గంగా విద్యార్థుల కు ఒక మంచి అవకాశం అన్నారు. సాంకేతికంగా సమర్థులైన మరియు సామాజికంగా బాధ్యతాయుతమైన ఇంజనీర్లను తయారు చేయాలనే దాని దార్శనికతలో భాగంగా యెన్.సి.సి కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొనేలా విద్యార్థులను ప్రోత్సహించడానికి ఇన్స్టిట్యూట్ కట్టుబడి ఉందని మిట్స్ యాజమాన్యం ఎల్లప్పుడు ముందు ఉంటుందని, విద్యార్థులు ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. రక్షణ వృత్తులు, ప్రభుత్వ సేవలు మరియు బహుళజాతి పరిశ్రమలకు యెన్.సి.సి ని ఒక మార్గంగా తీసుకోవాలని, ఉద్యోగ అవకాశాలను మరింత బలోపేతం చేసే స్కాలర్‌షిప్‌లు, రిజర్వ్ కోటాలు మరియు శిక్షణ అవకాశాల లభ్యతను కూడా వక్తలు ఈ కార్యక్రమం లో ప్రస్తావించారు. కార్యక్రమం లో యెన్.సి.సి లెఫ్టినెంట్ నవీన్ కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కమల్ బాషా తదితరులు పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్ మాట్లాడుతూ చిత్తూరులోని 35-ఆంధ్ర బెటాలియన్ కు మరియు తిరుపతిలోని యెన్.సి.సి గ్రూప్ ప్రధాన కార్యాలయము వారికి కృతతలు తెలియజేసారు.

# భారత్‌కు రెండో విజయం జపాన్‌పై జయభేరి



రాజ్‌గిర్ (బీహార్): ఆసియా కప్ హాకీ టోర్నీలో ఆతిథ్య భారత్ వరుసగా రెండో విజయాన్ని నమోదుచేసింది. ఆదివారం ఇక్కడ జరిగిన పూల్ 'ఏ' రెండో మ్యాచ్‌లో భారత్.. 3-2తో జపాన్‌ను చిత్తు చేసి 6 పాయింట్లతో గ్రూప్ టాపర్‌గా నిలిచింది. తొలి మ్యాచ్ (చైనాతో)లో హ్యాట్రిక్ గోల్స్‌తో భారత విజయంలో కీలకపాత్ర పోషించిన సారథి హర్మన్‌ప్రీత్ సింగ్ మరోసారి రెండు గోల్స్ (5వ నిమిషం, 46వ ని.) చేసి జట్టును ముందుండి నడిపించాడు. మన్‌దీప్ సింగ్ (4వ ని.) ఒక గోల్ కొట్టాడు. జపాన్ తరఫున కొసె కవాబె (38, 58 ని.) రెండు గోల్స్ చేశాడు. ఈ విజయంతో పూల్ 'ఏ'లో ఆరు పాయింట్లతో భారత్ అగ్రస్థానంలో నిలువగా జపాన్, చైనా తలా ఒక విజయంతో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ఈ టోర్నీలో హర్మన్‌ప్రీత్ సేన సోమవారం కజకిస్థాన్‌తో తలపడనుంది. ఆరంభం నుంచే ఆధిపత్యం. చైనాతో మ్యాచ్ కంటే రెండో పోరులో భారత ఆట మెరుగైంది. ఫీల్డ్‌లో ఆటగాళ్ల మధ్య సమన్వయంతో పాటు ప్రత్యర్థిపై దూకుడుగా ఆడుతూ వారిని ఒత్తిడిలోకి నెట్టడంలో మనోళ్లు విజయం సాధించారు. ఆట తొలి క్వార్టర్ నుంచే భారత్.. జపాన్ డిఫెన్స్‌ను ఛేదిస్తూ గోల్‌పోస్ట్ వద్దకు వెళ్లింది. రెండు నిమిషాల వ్యవధిలోనే రెండు గోల్స్ కొట్టి 2-0 ఆధిక్యాన్ని సాధించింది. నాలుగో నిమిషంలో మన్‌దీప్ సింగ్.. జపాన్ డిఫెండర్లను, గోల్ కీపర్‌ను ఛేదించి తొలి గోల్ కొట్టాడు. ఐదో నిమిషంలో లభించిన పెనాల్టీ కార్నర్‌ను హర్మన్‌ప్రీత్ గోల్‌గా మలిచాడు. తొలి క్వార్టర్ ముగింపులో జపాన్‌కు పెనాల్టీ కార్నర్ అవకాశం వచ్చినా భారత గోల్ కీపర్ కృష్ణన్ బహదూర్ ఆ జట్టు ఆశలపై నీళ్లు చల్లుతూ అద్భుతంగా బంతిని ఆపాడు. రెండో క్వార్టర్‌లోనూ జపాన్‌కు రెండుసార్లు పెనాల్టీ కార్నర్‌లు లభించినా ఆ జట్టుకు నిరాశే ఎదురైంది. అయితే మూడో క్వార్టర్‌లో కవాబె.. కైటో తనాక అందించిన పాస్‌ను సద్వినియోగం చేసుకుని తొలి గోల్ సాధించాడు. కానీ కొద్దిసేపటికే హర్మన్‌ప్రీత్ పవర్‌ఫుల్ లో ఫ్లిక్‌తో భారత ఆధిక్యాన్ని 3-1కు పెంచాడు. ఆఖర్లో జపాన్‌కు మరో గోల్ దక్కినా అది భారత ఆధిక్యాన్ని తగ్గించిందే తప్ప ఆ జట్టును ఓటమి నుంచి కాపాడలేకపోయింది. చైనా ఆశలు సజీవంతొలి మ్యాచ్‌లో భారత్ చేతిలో ఓడినా టోర్నీలో నిలవాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో చైనా రెచ్చిపోయింది. ఆదివారం ఆ జట్టు 13-1తో కజకిస్థాన్‌పై భారీ విజయాన్ని నమోదుచేసింది. చైనా ఆటగాళ్లలో యునాలిన్‌లు మూడు గోల్స్ కొట్టగా.. డు షిహావొ, లిన్, బెన్‌హాయ్ చెన్, తలా రెండు గోల్స్ చేసి చైనాకు భారీ విజయాన్ని అందించారు.

# ఇంకెన్ని రోజులు వెయిట్ చేయాలి





ఇంగ్లండ్‌తో జరిగిన ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ పాదానికి గాయం అయిన సంగతి తెలిసిందే. గాయంతోనే బ్యాటింగ్‌కు దిగి అర్ధశతకం సాధించాడు. అనంతరం టెస్ట్ సిరీస్ నుంచి వైదొలిగాడు. అప్పట్నుంచి ఇంటికే పరిమతమయ్యాడు. మరికొద్ది రోజుల్లో ప్రారంభం కాబోతున్న ఆసియా కప్‌లో కూడా పంత్ ఆడడం లేదు. విండీస్‌తో టెస్ట్ సిరీస్‌లో కూడా పంత్ ఆడేది అనుమానంగానే మారింది అక్టోబర్‌లో ప్రారంభమయ్యే ఆస్ట్రేలియా పర్యటన సమయానికి మాత్రం పంత్ రెడీ అయ్యే అవకాశాలు కనబడుతున్నాయి. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే పంత్ తరచుగా పలు ఫొటోలను, వీడియోలను పోస్ట్ చేస్తున్నాడు. అలాగే జిమ్‌లో వర్కౌట్లు కూడా చేస్తున్నాడు. తాజాగా తన కాలికి పట్టీ వేసుకుని జిమ్‌లో ఉన్న ఫొటోను షేర్ చేసిన పంత్.. 'ఇంకా ఎన్ని రోజులు' అని కామెంట్ చేశాడు. ఈ పోస్ట్‌పై అభిమానులు భారీగా రియాక్ట్ అవుతున్నారు పంత్ గాయాన్ని అంచనా వేసిన వైద్యులు కనీసం ఆరు వారాల విశ్రాంతి అవసరం అని సూచించారు. ఇప్పటికి నాలుగు వారాలు పూర్తయింది. మరో 20 రోజుల అనంతరం బీసీసీఐ వైద్యులు పంత్ గాయాన్ని పరీక్షిస్తారు. గాయం నయమైందని భావిస్తే పంత్ చేత ప్రాక్టీస్ చేయిస్తారు. లేదంటే పంత్ మరికొన్ని రోజులు వేయిట్ చేయక తప్పదు.

# రిటైర్మెంట్ తర్వాత కూడా తగ్గని స్టార్ ప్లేయర్ డిమాండ్



: భారత క్రికెట్ దిగ్గజ ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ మరోసారి మైదానంలోకి అడుగు పెట్టనున్నాడు. అంతర్జాతీయ క్రికెట్, ఐపీఎల్ నుంచి రిటైర్మెంట్ అయిన తర్వాత అతను ఫ్రాంచైజీ టీ20 లీగ్‌లో కొత్త ఇన్నింగ్స్ ప్రారంభించే అవకాశం ఉంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. డిసెంబర్ 2 నుంచి జనవరి 4 వరకు జరగనున్న యూఏఈలో జరిగే ఐఎల్‌టి20 లీగ్‌లో ఆడటానికి అశ్విన్ రెడీ అవుతున్నాడు. వేలంలో అశ్విన్ పేరు

ఐఎల్‌టి20 నిర్వాహకులు, అశ్విన్ మధ్య సంప్రదింపులు జరుగుతున్నాయి. ఈ ఏడాది, ఈ లీగ్ మొదటిసారిగా వేలం పద్ధతిని అమలు చేస్తోంది. ఆటగాళ్ల నమోదు ప్రక్రియ ఇంకా కొనసాగుతోంది. పేర్లను పంపడానికి చివరి తేదీ సెప్టెంబర్ 10గా నిర్ణయించారు. ఆ తర్వాత సెప్టెంబర్ 30న దుబాయ్‌లో ఆటగాళ్ల వేలం జరగనుంది. క్రికబజ్?తో అశ్విన్ మాట్లాడుతూ.. తాను నిర్వాహకులతో చర్చిస్తున్నానని, వేలంలో పాల్గొనాలని భావిస్తున్నానని చెప్పాడు. "అవును, నేను నిర్వాహకులతో మాట్లాడుతున్నాను. నేను వేలంలో నమోదు చేసుకుంటే ఏదైనా జట్టు నన్ను కొనుగోలు చేస్తుందని ఆశిస్తున్నాను" అని అశ్విన్ అన్నాడు. అశ్విన్ స్పెషల్ రికార్డ్

ఒకవేళ అశ్విన్‌ను ఏదైనా జట్టు కొనుగోలు చేస్తే, ఈ లీగ్‌లో ఆడిన అతిపెద్ద భారతీయ క్రికెటర్‌గా అతను నిలుస్తాడు. గతంలో రాబిన్ ఉతప్ప, యూసుఫ్ పఠాన్ వంటి ఆటగాళ్లు జట్లలో సెలక్ట్ అయినప్పటికీ, వారికి అరంగేట్రం చేసే అవకాశం రాలేదు. అంబటి రాయుడు ఒక్కడే ఈ లీగ్‌లో ఆడాడు. అంబటి రాయుడు ఎంఐ ఎమిరేట్స్ తరపున ఎనిమిది మ్యాచ్‌లు ఆడాడు. కొత్త కెరీర్?కు శ్రీకారం అశ్విన్ డిసెంబర్ 2024లో బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ మధ్యలో ఆకస్మికంగా అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాడు. టెస్ట్ క్రికెట్‌లో అతని పేరు మీద 537 వికెట్లు ఉన్నాయి. ఇది ప్రపంచ క్రికెట్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో ఏడవ స్థానంలో ఉంది. ఇటీవల, అతను ఐపీఎల్ కెరీర్‌కు కూడా వీడ్కోలు పలికాడు. 38 ఏళ్ల అశ్విన్ ఐదు వేర్వేరు ఫ్రాంచైజీల (చెన్నై సూపర్ కింగ్స్, రైజింగ్ పూణే సూపర్ జెయింట్స్, ఢిల్లీ క్యాపిటల్స్, పంజాబ్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్) తరపున మొత్తం 221 ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడాడు. భవిష్యత్ ప్రణాళికలుఅశ్విన్ లక్ష్యం ఐఎల్‌టి20 లీగ్‌కు మాత్రమే పరిమితం కాదు. అతను అమెరికాలోని మేజర్ లీగ్ క్రికెట్ (), ఇంగ్లండ్‌లోని ద హండ్రెడ్ లీగ్‌లో కూడా ఆటగాడు లేదా కోచ్‌గా కనిపించవచ్చని సమాచారం. అందరి దృష్టి సెప్టెంబర్ 30న దుబాయ్‌లో జరిగే వేలంపై ఉంది.

# కాంస్యంతో సరి ప్రతిష్టాత్మకం



పారిస్: ప్రతిష్టాత్మక బ్యాడ్మింటన్ ప్రపంచ చాంపియన్‌షిప్స్‌లో భారత పోరాటం ముగిసింది. ఈ టోర్నీ బరిలో ఉన్న ఏకైక భారత డబుల్స్ ద్వయం సాత్విక్ సాయిరాజ్, చిరాగ్ శెట్టి సెమీస్‌లో ఓటమి పాలయ్యారు. శనివారం అర్ధరాత్రి జరిగిన సెమీఫైనల్‌లో సాత్విక్ జోడీ.. 19-21, 21-18, 12-21తో 11వ సీడ్ చైనా ద్వయం చెన్ బొయాంగ్-లియి చేతిలో పరాభవం పాలైంది. క్వార్టర్స్‌లో సాధికారక ఆటతీరుతో మలేషియా స్టార్ షట్లర్లకు షాకిచ్చిన భారత ఆటగాళ్లు.. సెమీస్‌లో మాత్రం ఆ జోరును చూపించడంలో విఫలమయ్యారు. తొలి గేమ్‌ను భారత జోడీ 9-3 ఆధిక్యంతో దూకుడుగానే ఆరంభించింది. కానీ ఆ తర్వాత చేసిన స్వయంకృతాపరాధాలకు తోడు చైనా షట్లర్లు ఒక్కో పాయింట్ దక్కించుకుంటూ వెళ్లి గేమ్‌ను సొంతం చేసుకున్నారు. రెండో గేమ్‌లో విరామ సమయానికి భారత జోడీ 11-9తో ఆధిక్యంలో నిలిచినా ఆ తర్వాత మళ్లీ తడబాటుకు గురైంది. అయితే సాత్విక్ వరుస స్మాష్‌లతో గేమ్‌ను భారత్ వైపునకు తిప్పడంతో ఆట మూడో గేమ్‌కు సెమీస్‌లో మాత్రం ఆ జోరును చూపించడంలో వెళ్లింది. నిర్ణయాత్మక మూడో గేమ్‌లో చైనా జోడీ దూకుడు పెంచింది. భారత షట్లర్లపై ఎదురుదాడికి దిగిన చైనా జంట.. ఒక దశలో 9-0తో ఆధిక్యం సాధించింది. సాత్విక్ కొద్దిగా పోరాడినా చివరికి చైనా ద్వయం 21-12తో గేమ్‌ను ముగించి ఫైనల్ చేరింది. కాగా వరల్డ్ చాంపియన్‌షిప్స్‌లో సాత్విక్, చిరాగ్‌కు ఇది రెండో పతకం. 2022 (జపాన్)లోనూ వీళ్లిద్దరూ కాంస్యం నెగ్గారు.


# ఐటీఆర్ నుంచి క్రెడిట్ కార్డుల వరకు




ఈ ఆర్థిక సంవత్సరంలో మరో నెల గడిచిపోయింది. రేపటి నుంచి సెప్టెంబర్ మాసం మొదలుకానున్నది. సెప్టెంబర్ నుంచి పలు రూల్స్ మారనున్నాయి. మారనున్న నిబంధనలు రోజువారీ జీవితంపై ప్రత్యక్ష ప్రభావం చూపనున్నాయి. సెప్టెంబర్ నెలలో ఆదాయపు పన్ను రిటర్న్‌లు, యూపీఎస్, క్రెడిట్ కార్డులకు సంబంధించిన నియమాలను మారనున్నాయి. అలాగే, ఎల్‌పీజీ ధరలు సైతం మారే సూచనలున్నాయి. రేపటి నుంచి కొత్తగా మారనున్న రూల్స్ ఏంటో తెలుసుకుందాం రండి..ఐటీఆర్ ఫైలింగ్ ఐటీఆర్ దాఖలు చేసేందుకు చివరి తేదీ జులై 30 కాగా.. ఆదాయపు పన్నుశాఖ సెప్టెంబర్ వరకు పొడిగించింది. తప్పనిసరిగా సెప్టెంబర్ 15 లోపు ఐటీఆర్ దాఖలు చేయాల్సి ఉంటుంది. లేకపోతే నోటీసులు జారీ చేసే అవకాశం ఉంది. యూపీఎస్-ఎన్‌పీఎస్ యూపీఎస్ఎన్‌పీఎస్ అంటే నేషనల్ పెన్షన్ సిస్టమ్ కిందకు వచ్చే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు సెప్టెంబర్ 30లోగా ఏకీకృత పెన్షన్ స్కీమ్‌ను ఎంచుకోవాల్సి ఉంటుంది. గతంలో జూన్ 30 వరకు గడువు ఉండగా.. సెప్టెంబర్ 30 వరకు గడువు పొడిగించారు. క్రెడిట్ కార్డ్ రూల్స్ ప్రభుత్వరంగ బ్యాంక్ ఎస్‌బీఐ ఎంపిక చేసిన క్రెడిట్ కార్డుల రూల్స్‌ను మార్పులు చేసింది. సెప్టెంబర్ ఒకటి నుంచి ఈ మార్పులు అమలులోకి రానున్నాయి. రూల్స్ ప్రకారం కొన్ని కార్డుల రివార్డ్ పాయింట్ల నిబంధనలను సవరించింది. ఇకపై డిజిటల్ గేమింగ్, ప్రభుత్వ వెబ్‌సైట్లలో లావాదేవీలపై రివార్డ్ పాయింట్లు పొందలేరు. ఎల్‌పీజీ గ్యాస్ ధర. సప్టెంబర్ ఒకటి నుంచి ఎల్‌పీజీ గ్యాస్ ధరల్లో మార్పులు చేసే అవకాశం ఉంది. ప్రతినెలా ఒకటో తేదీన చమురు కంపెనీలు ఎల్‌పీజీ ధరలను సవరించే విషయం తెలిసిందే. ఈ క్రమంలో రేపు ఎల్‌పీజీ ధరలు మారే అవకాశం ఉంది. అలాగే, సీఎన్‌జీ, పీఎన్‌జీ, జెట్ ఇంధన ధరల్లో కూడా మార్పులు ఉండే అవకాశం ఉంది. చమురు కంపెనీలు ధరలు పెంచడం, తగ్గించడం లేదకపోతే యథావిధిగా కొనసాగించే అవకాశం ఉంటుంది.

# రూ. 5 లక్షలకే కొనేయొచ్చు త్వరపడండి

## సామాన్యుల కోసం లో-బడ్జెట్ కార్లు





దేశంలోని మధ్యతరగతి ప్రజలకు కారు కొనడం ఓ కల. అయితే కొందరికి ఈ కల కలగానే మిగిలిపోతోంది. ఆదాయం పెరుగుతున్నప్పటికీ.. ఖర్చులు కూడా పెరిగిపోవడంతో.. కార్లు కన్నా టూ-వీలర్ వైపే ఎక్కువమంది మొగ్గు చూపుతున్నారు. అయితే మధ్యతరగతివారి కోసం లో-బడ్జెట్ కార్లు తీసుకొచ్చేశాం. మార్కెట్లో అందుబాటులో ఉన్న ఆ ఆప్షన్లు ఏంటో ఇప్పుడు తెలుసుకుందామా.. కేవలం రూ. 5 లక్షల బడ్జెట్ తో మీరు ఈ కార్లు కొనేయొచ్చు. మరి అవేంటంటే.?మారుతి సుజుకి ఆల్టో %ఖ10%ఆల్టో చాలా సంవత్సరాలుగా సామాన్యులకు అందుబాటులో ఉన్న కారు. ప్రస్తుతం మార్కెట్లో మారుతి ఆల్టో 10 ఎక్స్-షోరూమ్ ధర రూ. 4.23 లక్షలు. మారుతి ఆల్టో %ఖ%10 998 సిసి పెట్రోల్ ఇంజిన్‌తో ఉంది. ఇది లీటర్ కు 24.9 కిమీ సామర్థ్యం ఇస్తుంది. మారుతి సుజుకి త్వరలో తన కొత్త ఆల్టో కారును కస్టమర్లకు విడుదల చేయనుంది. భారతదేశంలో అత్యంత మైలేజ్-సమర్థవంతమైన కారుగా ఉన్న ఈ ఆల్టో.. 1 లీటరు పెట్రోల్‌పై 30 కిమీ లేదా అంతకంటే ఎక్కువ మైలేజీని ఇస్తుందని అంచనా. మారుతి సుజుకి ఎస్-ప్రెస్సో మారుతి సుజుకి ఎస్-ప్రెస్సో రెండవ చౌకైన కారు. రూ. 5 లక్షల లోపు కారు కొనాలనుకునే వారికి ఇది మంచి ఎంపిక. మారుతి సుజుకి త్వరలఎస్-ప్రెస్సో ప్రస్తుత ఎక్స్-షోరూమ్ ధర రూ. 4.26 లక్షల నుంచి ప్రారంభమ వుతుంది. ఇది 998 సిసి ఇంజిన్‌తో శక్తినిస్తు ంది. లీటర్ కు 25.3 కిమీ మైలేజీని అందిస్తుం ది. రెనాల్ట్ క్విడ్ భారత మార్కెట్లో రెనాల్ట్ ఇండియా అతి తక్కువ ధరకు రెనాల్ట్ క్విడ్ అందిస్తోంది. సరసమైన కారు కొనాల నుకునే వారికి ఇది మంచి ఎంపిక. క్విడ్ ప్రస్తుత ఎక్స్-షోరూమ్ ధర రూ. 4.70 లక్షల నుంచి ప్రారంభమవుతుంది. ఈ కాంపాక్ట్ హ్యాచ్‌బ్యాక్ 999 సిసి ఇంజిన్‌తో శక్తినిస్తుంది. లీటర్‌కు 22.3 కిలోమీటర్ల మైలేజీని ఇస్తుంది.

# చెల్లింపుల విషయంలో ఈ తప్పు అస్సలు చేయకండి




మీరు ఎప్పుడైనా రుణం తీసుకుని ఉంటే లేదా క్రెడిట్ కార్డు ఉపయోగించి ఉంటే, మీరు "క్రెడిట్ స్కోర్" అనే మాట వినే ఉంటారు. ఇది మూడు అంకెల సంఖ్య, ఇది మీరు మీ డబ్బును ఎంత బాధ్యతాయుతంగా నిర్వహిస్తారో తెలియజేస్తుంది. మీరు చెల్లించినప్పుడు లేదా బిల్లులు సకాలంలో చెల్లించినప్పుడు, ఈ స్కోరు బాగానే ఉంటుంది. కానీ మీరు ఏ నెల ని సకాలంలో చెల్లించలేకపోతే, అంటే మీరు ఒకసారి తప్పు చేస్తే, ఈ స్కోరు పడిపోవచ్చు. ఇప్పుడు ప్రశ్న తలెత్తుతుంది, ఒకే ఒక్కసారి చేసే తప్పు నిజంగా అంత తేడాను కలిగిస్తుందా? మీరు ఒకసారి మిస్ అయితే క్రెడిట్ స్కోర్‌పై ఎంత ప్రభావం చూపుతుందో, ఈ చిన్న తప్పు ఎందుకు పెద్ద సమస్యగా మారుతుందో అర్థం చేసుకుందాం. మీ 1 నుండి 7 రోజులు ఆలస్యమైతే బ్యాంకులు సాధారణంగా దానిని విస్మరిస్తాయి. అలాంటి సందర్భాలలో స్కోరు పెద్దగా ప్రభావితం కాదు. కానీ ఆలస్యం 30 రోజులు ఉంటే విషయం తీవ్రంగా మారుతుంది. ఇది నివేదికలో నమోదు చేయబడుతుంది. మీ స్కోరు 50 నుండి 100 పాయింట్లు తగ్గవచ్చు. ఆలస్యం 60 నుండి 90 రోజులకు చేరుకుంటే, బ్యాంకులు, క్రెడిట్ బ్యూరోలు దానిని తీవ్రమైన డిఫాల్ట్‌గా పరిగణిస్తాయి. స్కోరు వేగంగా తగ్గుతుంది, తదుపరిసారి రుణం తీసుకోవడం కష్టం కావచ్చు. అది 90 రోజులు దాటితే, బ్యాంకులు మీ రుణ ఖాతాను అంటే నాన్-పెర్ఫార్మింగ్ ఆస్తిగా ప్రకటించవచ్చు. అటువంటి పరిస్థితిలో స్కోరు తగ్గడమే కాకుండా, భవిష్యత్తులో ఏ బ్యాంకు అయినా రుణం ఇవ్వడానికి నిరాకరించవచ్చు. మీ 1 నుండి 7 రోజులు ఆలస్యమైతే బ్యాంకులు సాధారణంగా దానిని విస్మరిస్తాయి. అలాంటి సందర్భాలలో స్కోరు పెద్దగా ప్రభావితం కాదు. కానీ ఆలస్యం 30 రోజులు ఉంటే విషయం తీవ్రంగా మారుతుంది. ఇది నివేదికలో నమోదు చేయబడుతుంది. మీ స్కోరు 50 నుండి 100 పాయింట్లు తగ్గవచ్చు. ఆలస్యం 60 నుండి 90 రోజులకు చేరుకుంటే, బ్యాంకులు, క్రెడిట్ బ్యూరోలు దానిని తీవ్రమైన డిఫాల్ట్‌గా పరిగణిస్తాయి. స్కోరు వేగంగా తగ్గుతుంది, తదుపరిసారి రుణం తీసుకోవడం కష్టం కావచ్చు. అది 90 రోజులు దాటితే, బ్యాంకులు మీ రుణ ఖాతాను %చీూ% అంటే ఇది నివేదికలో నమోదు చేయబడుతుంది. నాన్-పెర్ఫార్మింగ్ ఆస్తిగా ప్రకటించవచ్చు. అటువంటి పరిస్థితిలో స్కోరు తగ్గడమే కాకుండా, భవిష్యత్తులో ఏ బ్యాంకు అయినా రుణం ఇవ్వడానికి నిరాకరించవచ్చు. క్రెడిట్ స్కోర్‌లో ఎక్కువ భాగం మీ చెల్లింపు చరిత్రపై ఆధారపడి ఉంటుంది. దీని అర్థం మీరు లు, బిల్లులను సకాలంలో చెల్లించారా లేదా అనేది. మీ గత చరిత్ర బాగుంటే, ఒకేసారి ఆలస్యం చేయడం వల్ల పెద్దగా హాని జరగదు. కానీ మీ రికార్డు ఇప్పటికే బలహీనంగా ఉంటే, మరొక తప్పు నేరుగా స్కోర్‌ను తగ్గించవచ్చు. క్రెడిట్ స్కోర్‌లో ఎక్కువ భాగం మీ చెల్లింపు చరిత్రపై ఆధారపడి ఉంటుంది. దీని అర్థం మీరు %జువీ×%లు, బిల్లులను సకాలంలో చెల్లించారా లేదా అనేది. మీ గత చరిత్ర బాగుంటే, ఒకేసారి ఆలస్యం చేయడం వల్ల పెద్దగా హాని జరగదు. కానీ మీ రికార్డు ఇప్పటికే బలహీనంగా ఉంటే, మరొక తప్పు నేరుగా స్కోర్‌ను తగ్గించవచ్చు.

# సామాన్యులకు అదిరిపోయే శుభవార్త



ప్రస్తుతం బంగారం ధర భారీగా పెరుగుతోంది. ప్రస్తుతం బంగారం ధర 24 క్యారెట్లు 10 గ్రాములకు గాను 1.05 లక్షల రూపాయలకు చేరుకుంది. అదే సమయంలో అభరణాలు చేసుకునే బంగారం ధర కూడా భారీగా పెరిగింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర ఏకంగా 96 వేల రూపాయలకుపైనే ఉంది. దీంతో బంగారం కొనుగోలు చేయాలంటే సామాన్యులకు భారంగా మారింది. బంగారు ఆభరణాలు ధరలు భారీగా పెరిగిపోయిన నేపథ్యంలో ముఖ్యంగా సగటు భారతీయులు బంగారు ఆభరణాలు కొనుగోలు చేయాలంటే చాలా ఎక్కువ డబ్బు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. నిజానికి 22 క్యారెట్ల బంగారంతో బంగారు ఆభరణాలను తయారు చేస్తారు. ఇందులో 91.6% వరకు బంగారం ఉంటుంది. దీనినే 916 కేడియం బంగారం అని కూడా పిలుస్తారు. ఇందులో కొద్దిగా ఇతర లోహాలను కూడా మిక్స్ చేస్తారు. ముఖ్యంగా మేలిమి బంగారంతో బంగారు ఆభరణాలు తయారు చేయడం కుదరదు. ఎందుకంటే బంగారం స్వభావం కాస్త మెత్తగా ఉంటుంది. వాటిపై డిజైన్లు నగిషీలు చెప్పాలంటే కాస్త దృఢత్వం అవసరం ఉంటుంది. అందుకే అందులో రాగి సహా ఇతర లోహాలు కలుపుతారు.

# కర్ణాటక సీఎంతో రామ్ చరణ్ భేటి

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రధాన పాత్రలో రూపొందుతోన్న 'పెద్ది' సినిమా షూటింగ్ ప్రస్తుతం కర్ణాటక రాష్ట్రంలోని మైసూర్ లో శరవేగంగా సాగుతోంది. ఇందులో భాగంగా, గత కొన్ని రోజులుగా చిత్రబృందం సినిమా టైటిల్ సాంగ్‌కి సంబంధించిన భాగాలను చిత్రీకరిస్తోంది. అయితే శనివారం, అల్లు కనకరత్నమ్మ మరణంతో చిత్ర యూనిట్ తాత్కాలికంగా షూటింగ్‌కు విరామం ఇచ్చింది. చివరి చూపు కోసం రామ్ చరణ్ హుటాహుటిన హైదరాబాద్ వెళ్లి, తన అమ్మమ్మకు ఘనంగా నివాళులర్పించి తిరిగి అదే రోజున మైసూర్‌కి వెళ్లిపోయారు. ఇక ఆదివారం, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆహ్వానంతో రామ్ చరణ్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. సీఎం నివాసంలో జరిగిన ఈ సమావేశంలో చరణ్.. సిద్ధరామయ్యకు శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా సీఎం కూడా రామ్ చరణ్‌కి ఆత్మీయ స్వాగతం పలికారు. ఇక సిద్ధరామయ్య 'పెద్ది' సినిమా గురించి ఆసక్తిగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. మైసూర్‌లో చిత్రీకరణ జరుపుకుంటోన్న విషయమై కూడా మాట్లాడినట్టు సమాచారం. రామ్ చరణ్ %-% సిద్ధరామయ్య కలిసి దిగిన ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలోసిద్ధరామయ్య ఆహ్వానంతో రామ్ చరణ్ వైరల్‌గా మారాయి. అభిమానులు, నెటిజన్లు ఈ భేటీపై స్పందిస్తూ



కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. మర్యాదపూర్వకంగా ఈ భేటి జరిగినట్టు తెలుస్తుంది. ప్రస్తుతం కర్ణాటక ముఖ్య మంత్రితో రామ్ చరణ్ దిగిన ఫొటోలు సోషల్ మీడియాని షేక్ చేస్తున్నాయి. ఇక జానీ మాస్టర్ సినిమాకి సంబంధించిన పాటని కొరియోగ్రఫీ చేస్తుండగా, ఇందులో సుమారు 1000 మందికి పైగా డాన్సర్లు పాల్గొంటున్నారు. ఇంత పెద్ద సంఖ్యలో డాన్సర్లతో ఈ సాంగ్‌ని చిత్రీకరిస్తుండడం విశేషం. ఈ పాట "విజువల్ ఫీస్ట్" అవుతుందని అంటున్నారు. ఈ సినిమాకోసం రాంచరణ్ స్పెషల్ లుక్ ట్రై చేశారు. పొడవాటి జుట్టు, గుబురు గడ్డం, ముక్కుపుడకతో పక్కా రఫ్ అండ్ రస్టిక్ లుక్‌లో రామ్ చరణ్ కనిపించి సందడి చేయనున్నారు. ఇక చరణ్‌కు జోడీగా బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ నటిస్తోంది. అలాగే శివరాజ్ కుమార్, జగపతి బాబు, దివ్యేందు శర్మ కీలక పాత్రల్లో కనిపించి సందడి చేయనున్నారు. కెమెరామెన్‌గా రంగస్థలం ఫేమ్ రత్నవేలు పనిచేస్తుండగా.. ఎడిటింగ్ బాధ్యతలు జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి తీసుకున్నారు

# కల్కి 2898 సీక్వెల్‌పై డైరెక్టర్ నాగ్ అశ్విన్ క్లారిటి

ప్రపంచవ్యాప్తంగా ప్రభాస్ అభిమానులు, సైన్స్ ఫిక్షన్ ప్రేమికులు 'కల్కి 2898 ' సీక్వెల్ కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో కీలక అప్డేట్ బయటకు వచ్చింది. దర్శకుడు నాగ్ అశ్విన్ తాజాగా ఒక పాడ్‌కాస్ట్‌లో పాల్గొని ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్‌కు సంబంధించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గతేడాది జూన్ 27న విడుదలైన 'కల్కి 2898 భారీ విజువల్ వండర్‌గా మారింది. ప్రభాస్, దీపికా పదుకొణె, అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ వంటి స్టార్ క్యాస్ట్ ఈ చిత్రంలో నటించడంతో ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా రూ.1000 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. భారీ విఎఫ్ఎక్స్, యూనిక్ కాన్సెప్ట్‌తో ప్రేక్షకుల మన్ననలు పొందింది. ఈ బ్లాక్‌బస్టర్ సక్సెస్ తర్వాత ఇప్పుడు దృష్టి మొత్తం సీక్వెల్‌పై పడింది., ఈ ఏడాది చివర్లో 'కల్కి' సీక్వెల్‌ను సెట్స్‌పైకి తీసుకువెళ్లాలనే ప్లాన్ ఉంది. కానీ ఇది పక్కా కాదు. ఫస్ట్ పార్ట్‌ను మించిపోయేలా సినిమా ఉంటే మాత్రమే సంతృప్తిగా ఉంటుంది. యాక్టర్స్ అందరూ బిజీగా ఉన్నారు, వారి డేట్స్ కుదిరితేనే ముందుకు వెళ్లగలుగుతాం. ప్రీ-విజువలైజేషన్, యాక్షన్ సీక్వెన్స్‌లు ఎక్కువగా ఉంటాయి. అవన్నీ సెట్ చేయడానికి, కంప్లీట్ చేయడానికి టైం పడుతుంది. పోస్ట్ ప్రొడక్షన్‌కు



మరింత సమయం అవసరం. నేను ఊహించిన ప్రకారం ఇంకో 2-3 ఏళ్లు పట్టే ఛాన్స్ ఉంది అని నాగ్ అశ్విన్ అన్నారు. నాగ్ అశ్విన్ వ్యాఖ్యల ప్రకారం, ప్రభాస్‌ను మళ్లీ కర్ణుడిగా చూడాలంటే అభిమానులు 2027 లేదా 2028 వరకు ఓపిక పట్టాల్సి ఉంటుంది. ప్రస్తుతం స్క్రిప్ట్ వర్క్, ప్రీ-ప్రొడక్షన్ పనులు నెమ్మదిగా ముందుకు సాగుతున్నాయి. సెట్ వర్క్ మొదలైన తర్వాత స్పీడ్ పెంచే అవకాం ఉంది. విజన్‌ను తగ్గించకుండా, క్వాలిటీకి ఎక్కువ ప్రయారిటీ ఇస్తూ దర్శకుడు నాగ్ అశ్విన్.. సెకండ్ పార్ట్‌ను ఫస్ట్ పార్ట్‌కు మించి ఉండేలా ప్లాన్ చేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ మరోసారి భారత సినిమా స్థాయిని ప్రపంచానికి చాటి చెప్పను ందని ఖచ్చితంగా చెప్పవచ్చు. గతంలో అశ్వినీ దత్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ప్రభాస్, కమల్, అమితాబ్ మధ్యనే సెకండ్ పార్ట్‌లో ఎక్కువసన్నివేశాలు ఉంటాయని చెప్పుకొచ్చారు.

# ఎన్టీఆర్ డ్రాగన్‌లో రుక్మిణీ అఫీషియల్‌గా ప్రకటించిన మేకర్స్

ఇప్పుడు పాన్ ఇండియా స్థాయిలో కన్నడ భామల హవా స్పష్టంగా కనిపిస్తోంది. రష్మిక మందానా బ్లాక్‌బస్టర్లతో దూసుకుపోతుంటే, నభా నటేష్, శ్రద్ధా శ్రీనాథ్ లాంటి యాక్ట్రెస్‌లు కాస్త వెనకబడ్డారు. ఇక ఆషిక రంగనాథ్‌కు తెలుగులో అవకాశాలు వచ్చిన హిట్ దక్కించుకోలేకపోయింది. ప్రస్తుతం ఆమె ఆశలన్నీ 'విశ్వంభర' మీదే ఉన్నాయి. ఇక ఈ పోటీలో మరో కన్నడ బ్యూటీ రుక్మిణీ వసంత్ చేరింది. 2019లో 'బీర్బల్' సినిమాతో కన్నడలో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన రుక్మిణీకి నిజమైన గుర్తింపు మాత్రం 2023లో వచ్చిన క్లాసిక్ లవ్‌స్టోరి 'సప్త సాగరాలు దాటి' తో వచ్చింది. ఇందులో ఆమె నటన, ఎమోషనల్ స్క్రీన్ ప్రెజెన్స్, క్యూట్ లుక్స్‌తో ప్రేక్షకుల్ని బాగా ఆకట్టుకుంది. ఈ చిత్రం ఆమె కెరీర్‌ను పూర్తిగా మలిచేసింది. ఈ సినిమా నాకు రెండో జీవితాన్ని ఇచ్చింది. ఒక దశలో నటిగా నేను సెట్ అవుతానా లేదా అనే డైలమాలో ఉన్నాను. కానీ 'సప్త సాగరాలు దాటి' వల్ల నా జీవితం మారిపోయింది," అని ఆమె తాజాగా ఒక ఇంటర్వ్యూలో చెప్పింది. రుక్మిణీ వసంత్ తెలుగులో నిఖిల్ సరసన నటించిన 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' సినిమాతో టాలీవుడ్‌కు పరిచయమైంది. కానీ ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ అయింది. అయినప్పటికీ, రుక్మిణీకి అవకాశాలు మాత్రం తగ్గలేదు. ఈ బ్యూటీ ఇప్పుడు ఎన్టీఆర్ హీరోగా, ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ యాక్షన్ మూవీ 'డ్రాగన్' లో హీరోయిన్‌గా నటిస్తోంది. కొద్ది రోజులుగా ఈ విషయంకి సంబంధించి ప్రచారాలు జరుగుతుండగా, తాజాగా ఈ విషయాన్ని మదరాసి చిత్ర నిర్మాత ఎన్వీ ప్రసాద్ కన్‌ఫాం చేశారు. సెప్టెంబర్ 5న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుండగా, ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా ఎన్వీ ప్రసాద్ ఈ విషయాన్ని తెలియజేశారు. ఈ చిత్రానికి ఆమె




రూ. 1.5 కోట్లు రెమ్యునరేషన్ తీసుకుంటోందన్న టాక్ ఫిలింనగర్‌లో గట్టిగా వినిపిస్తోంది. ఆమె యూత్‌లో మంచి ఫాలోయింగ్ ఉండడం, ఈ సినిమా పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతుండడంతో, ఆమె అడిగినంత రెమ్యునరేషన్‌కు మేకర్స్ ఓకే చెప్పినట్టు తెలుస్తోంది. కాగా, తమిళ స్టార్ శివకార్తికేయన్ సరసన 'మదరాసి' అనే చిత్రంలో నటించిన రుక్మిణీ, కాంతార 2 చిత్రంలో కూడా నటిస్తుంది. అలానే టాక్సిక్‌లోను ఈ ముద్దుగుమ్మ కథానాయికగా నటిస్తు ంది. చూస్తుంటే రానున్న రోజులలో ఈ ముద్దు అర్థమవుతుంది.

# కనెక్ట్ మోబ్‌సీన్ ఏజెన్సీతో చర్చలు

నాని కథానాయకుడిగా ఓదెల శ్రీకాంత్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ది పారడైజ్' చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. ప్రమోషన్ కార్యక్రమాలు కూడా ముమ్మరం చేశారు. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ ప్రేక్షకుల్ని ఆకట్టుకున్నాయి. ఇప్పుడీ సినిమా హాలీవుడ్‌పై గురి పెట్టింది. పాన్ ఇండియాను దాటి అంతర్జాతీయ స్థాయిలో ఈ సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకెళ్లడమే టార్గెట్‌గా ప్రణాళిక చేస్తుంది చిత్ర బృందం. అందులో భాగంగానే కనెక్ట్ మోబ్‌సీన్ అనే హాలీవుడ్ ఏజెన్సీతో చర్చలు చేస్తోంది. 'అవతార్' సహా ఎన్నో సినిమాలకి మార్కెటింగ్, ప్రచార వ్యూహాల్ని అందించిన సంస్థ ఇది. అల్లు అర్జున్, అట్లీ కాంబినేషన్లో వస్తున్నా సినిమా కోసం కూడా కనెక్ట్ మోబ్‌సీన్ ఏజెన్సీతో టైఅప్ అవుతోంది ప్రపంచవ్యాప్తంగా విడుదలను దృష్టిలో ఉంచుకుని ఈ సినిమా కోసం ప్రఖ్యాత హాలీవుడ్ నటులను సెలెక్ట్ చేయడంపై కూడా దృష్టిపెట్టినట్టు చిత్రబృందం తెలిపింది. గ్లోబల్ సినిమాకి తగ్గట్టుగానే సినిమా ప్రచార కార్యక్రమాల్ని చేపడుతున్నట్టు వెల్లడించారు. 'దసరా' వంటి విజయవంతమైన చిత్రం తర్వాత నాని, శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న చిత్రమిది. ఎస్.ఎల్.వి సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. ఇందులో బాలీవుడ్ నటుడు రాఘవ్ జుయల్ కీలక పాత్ర పోషిస్తున్నారు. తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ, బెంగాలీ, ఇంగ్లీష్, స్పానిష్ భాషల్లో ఏడాదిమార్చి26నఈ చిత్రం విడుదల కానుంది.





# అదిరేటి డ్రెస్‌లో అదిరిపోయిన రాములమ్మ చూపు తిప్పుకోవడం కష్టమే



అందాల ముద్దుగుమ్మ యాంకర్ శ్రీముఖి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. యాంకర్‌గా రాణివ్వడమే కాకుండా, పలు సినిమాల్లో కీలక పాత్రల్లో నటిస్తూ, తన అంద చందాలతో అందరి మనసు దోచేస్తుంది. పటాస్ కామెడీ షోతో తెలుగు అభిమానులకు పరిచయమైన ఈ చిన్నది, తన కామెడీ, పంచ్ డైలాగ్స్, అల్లరితో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ముఖ్యంగా ఏ షోలనైనా సరే ఈ చిన్నది చేసే సందడి మాములుగా ఉండదు. లేదు. తన దైన తీరులో కామెడీ పండిస్తూ అందరినీ ఆకట్టుకుంటుంది. పటాస్‌తో ఫేమ్ సంపాదించుకున్న ఈ ముద్దుగుమ్మ తెలుగు బిగ్గెస్ట్ రియాల్టీ షో బిగ్ బాస్‌కు వెళ్లి తన కంటూ ఓ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. తన ఆటతీరు, మాటతీరుతో ఎంతో మంది తన అంద చందాలతో అందరి మనసుఅభిమానులను కూడగట్టుకుంది. అంతే కాకుండా ఈ బ్యూటీ రన్నర్‌గా నిలిచిన విషయం తెలిసిందే. ఇక టాలీవుడ్ టాప్ మోస్ట్ యాంకర్లలో ఈ బ్యూటీ ఒకరు. ప్రస్తుతం వరసగా షోలు చేస్తూ బిజీ బిజీగా గడిపేస్తుంది. స్టార్ మా వరస షోలకు యాంకర్‌గా చేస్తూ తన సత్తా చాటుతుంది. అంతే కాకుండా, బిగ్ బాస్ అగ్నీ పరీక్ష కార్యక్రమానికి హోస్ట్ గా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది, స్టైలిష్ డ్రెస్‌లో తన అంద చందాలతో అందరినీ ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. మరి మీరు కూడా ఆఫొటోస్ పై ఓ లుక్ వేయండి.

# వెంకటేశ్ వి.వి.వినాయక్ వినోదానికి యాక్షన్ మేళవించి

వెంకటేశ్ -కలయికలో వచ్చిన 'లక్ష్మీ' చిత్రం సూపర్ హిట్టైన సంగతి తెలిసిందే. ఆ తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో మరో చిత్రం రాలేదు. తాజా సమాచారం ప్రకారం వినాయక్, వెంకటేశ్ కాంబినేషన్‌లో ఓ సినిమా రాబోతుందని, అందుకు సంబంధించిన కథా చర్చలు జరుగుతున్నాయని తెలిసింది. అన్నీ కుదిరితే త్వరలోనే ఈ సినిమాను అనౌన్స్ సినిమా చిత్రీకరణకు వెళ్లే అవకాశం ఉంది. వెంకీ, వినాయక్ కాంబోలో వచ్చిన లక్ష్మీకి ఆకుల శివ కథ అందించారు. వి.వి.వినాయక్ తన తరహా మాస్, కామెడీ జానర్‌ని గుర్తు చేసేలా కామెడీకి కాస్త యాక్షన్ జోడించి ఈ స్క్రిప్ట్ సిద్ధం చేస్తున్నారని తెలిసింది. 'లక్ష్మీ'ని నిర్మించిన నల్లమలుపు బుజ్జి నిర్మాణంలోనే ఈ సినిమా ఉండబోతోందని తెలిసింది. ప్రస్తుతం వెంకటేశ్ , త్రివిక్రమ్ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నారు. చిరంజీవి కథానాయకుడిగా తెరకెక్కుతున్న 'మన శంకరవరప్రసాద్‌గారు' సినిమాలోనూ కీలక పాత్ర పోషిస్తున్నారు. త్వరలోనే ఆయన చిరుతో కలిసి షూటింగ్‌లో పాల్గొనున్నారు. మరోసారి వెంకటేశ్ కోసం ఆయనే కథని సిద్ధం చేశారు. వి.వి.వినాయక్ తన తరహా మాస్, కామెడీ జానర్‌ని గుర్తు చేసేలా కామెడీకి కాస్త యాక్షన్ జోడించి ఈ స్క్రిప్ట్ సిద్ధం చేస్తున్నారని తెలిసింది. 'లక్ష్మీ'ని నిర్మించిన నల్లమలుపు బుజ్జి నిర్మాణంలోనే ఈ సినిమా ఉండబోతోందని తెలిసింది. ప్రస్తుతం వెంకటేశ్ , త్రివిక్రమ్ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నారు. చిరంజీవి



కథానాయకుడిగా తెరకెక్కుతున్న 'మన శంకరవరప్రసాద్‌గారు' సినిమాలోనూ కీలక వి.వి.వినాయక్ తన తరహా మాస్, కామెడీ జానర్‌ని గుర్తు చేసేలా కామెడీకి కాస్త యాక్షన్ జోడించి ఈ స్క్రిప్ట్ సిద్ధం చేస్తున్నారని తెలిసింది. 'లక్ష్మీ'ని నిర్మించిన నల్లమలుపు బుజ్జి నిర్మాణంలోనే ఈ సినిమా ఉండబోతోందని తెలిసింది. ప్రస్తుతం వెంకటేశ్ ,దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నారు. పాత్ర పోషిస్తున్నారు. త్వరలోనే ఆయన చిరుతో కలిసి షూటింగ్‌లో పాల్గొను న్నారు. తెలుగులో ఇంటెలిజెంట్, హిందీ ఛత్రపతి రీమేక్ తర్వాత వి.వి.వినాయక్ మరో సినిమా చేయలేదు. మళ్లీ ఇప్పుడాయన తనదైన శైలి రంగంలోకి దిగుతున్నారని తెలుస్తోంది.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com